
# దేమడు మన దేశంలో ఉన్నాడు



రచయిత

PUTLI Trust, Chennai, Tamil Nadu, India

# విషయ సూచిక


| విషయ సూచిక | Pg.no. |
| --- | --- |
| భాగము 1 | 5 |
| భాగము 2 | 38 |

# రచయిత ముందుమాట

నేనేమి రచయితను కాను. కానీ ఒక క్షణభంగుర రచయితగా, నేను అంతరాంతరాలను తాకగలిగాను, అంటే ఆత్మస్వరూపత్వాన్ని చూడగలిగాను. ఈ ఆత్మస్వరూపత్వ మహాసముద్రానికి పరిధులు లేవు. దీనిని లెక్కించలేము కూడా; దానిని కేవలం గ్రహించేటట్టుగా చేయగలము. ఇక మరిన్ని పాఠ్యాలక్కరలేదు - కాని సరియైన అవగాహనే కావాలి. ఈ సామాన్యుడు ఆత్మస్వరూపం గురించి తన అవగాహనను పెంచుకోవడానికి బహుశా ఈ అవకాశం ఇవ్వబడిందేమో. ఈ మధ్య కాలంలో అది (పంచుకోవడం) కూడా ఈ కర్తవ్యంలో భాగంగా అందరితో పంచుకోబడాలని నాకు వీలుకల్పించింది!

ఒక జ్ఞానికి మరియు సామాన్యునికి మధ్య గల తేడాలు నాకు తెలుసు. భావప్రసార శక్తి అనేది ఆత్మజ్ఞానానికి ఒక ఋజువుకాదు. భగవంతుని, తనలోనూ మరియు ప్రతిఒక్కచోట చూడగలిగేవాడే జ్ఞాని. మిగిలిన వారందరూ సామాన్యులే. నేను కూడా ఒక సామాన్యుణ్ణే.

జ్ఞాని తను చేయు ప్రతి ఒక్కదానికి కేవలం ఒక సాక్షిగా ఉంటాడు; సామాన్యుడు అతని/ఆమె చర్యలు మరియు ప్రతిచర్యలనే వలయంలో చిక్కుకొని ఉంటాడు. జ్ఞాని ఎప్పుడూ తన మూలాన్ని మరచిపోడు కానీ సామాన్యుడు తన చంచలమైన మనసుతో ఊగిసలాడుతూ ఉంటాడు. సామాన్యుడు మూడు వర్గాలగా విభజించబడ్డాడు. తన ఆత్మ లేదా పరమాత్మను తెలుసుకోవడానికి తన సంపూర్ణ ప్రయత్నాలను చేయువారు ఒకరైతే, మరొకరు భగవంతుని పట్ల మరియు ఐహిక విషయాలపై చింతలను కలిగి ఉండడం. మరొకరు ఆత్మ జ్ఞానం లేదా భగవంతుని పట్ల ఎలాంటి చింతా లేనివారు. నేను సామాన్యుని రకాలలో రెండవకోవకు చెందినవాడినని అనుకుంటున్నాను. కేవలం మొదటి వర్గమే సత్యాన్ని రుచిచూడగలదనేదే సత్యం. సామాన్యులందరి లాగానే, నేను కూడా సామాన్యుల మొదటి విభాగాన్ని అధిరోహించడానికి నా వంతు ప్రయత్నాన్ని కొనసాగిస్తాను. నేనెందుకిలా చెబుతున్నానంటే, ఈ రచయిత ఒక గురువు అని పాఠకులు అనుకోకూడదని. కాదు, నేను ఒక విద్యార్థిని.

ఈ ప్రశ్న కలుగవచ్చు: 'మీరు కేవలం ఒక సామాన్యుడైతే, భగవంతుని గురించి మాట్లాడడానికి మీకెంత ధైర్యం?' ఈ సామాన్యుడు కొత్తవిషయమేదీ చెప్పడంలేదు. నేను అదే సత్యాన్ని సామాన్యుడి మాటల్లో చెప్పాను. మరొక ప్రశ్న: 'అలా చేయడానికి అవసరం ఏమిటి?' అది భగవంతుని సంకల్పం. మీరు, నన్ను 'మీరు భగవంతుని సంకల్పం చదివేంత సమీపంలో ఉన్నారా?' అని అడిగితే, ప్రతి ఒక్కరూ ఉంటారని నేను చెబుతాను. మనం భగవంతునితో అనుసంధామవగలిగితే, భగవంతుని సన్నిధానంలో కొంత సమయం గడపగలిగితే, ఆయన తప్పకుండా పలుకుతారు. భగవంతుని అందరు చేరుకోవచ్చు.

భగవంతుడు అందరికీ అనివార్యమైన వారు. భగవంతుని/ఆత్మను ఎంతవరకు కనుగొంటామో అది కేవలం మారుతూ ఉండే అంశము. ఎవరైతే వారి అంతరాత్మను వింటారో వారందరూ దేవునితో అనుసంధానము కలిగినట్లే.

చాలామంది అంతరాత్మను, ఇంగితజ్ఞానం అనుకుని తికమక పడుతూ ఉంటారు. ఇంగిత జ్ఞానం యొక్క అత్యంత సాధారణ అంశము ఏమిటంటే అసాధారణం. అది మనసుకు సంబంధించినది. ఒకరి ఇంగితజ్ఞానములో మంచిది అనిపించినది వేరొకరి దృష్టిలో చెడుగా అనిపించవచ్చు; ఒక సమయంలో సరియైనదని అనిపించినది వేరొక సమయంలో వేరొక ప్రదేశంలో తప్పు అని అనిపించవచ్చు. కానీ, అంతరాత్మ అనేది అలా కాదు. అంతరాత్మ అనేది మూర్ఖునికి మరియు మేధావికి ఒకే లాగ ఉంటుంది. అది ధనవంతులకు మరియు పేదవారికి కూడా ఒకే లాగ ఉంటుంది; అది అన్ని కాలాలలో అన్ని భూభాగాలలోని అన్ని వర్గాల ప్రజలందరికీ కూడా ఒకే లాగ ఉంటుంది. చెడ్డవారు అని పిలువబడే వారికి కూడా అంతరాత్మ ఉంటుంది. కానీ వారు అదిచెప్పేది వినరు. చెడు ఇంగితజ్ఞానం ఉండవచ్చు; కానీ చెడు అంతరాత్మ అనేది ఎక్కడా ఉండదు. అంతరాత్మ అనేది తన ఆత్మ యొక్క స్వరం. కాబట్టి, అది ఎల్లప్పుడు సరియైనదే. దానికి ఎలాంటి అధీకృతం లేదా ఆమోదం అవసరం లేదు. అదే అంతిమమైనది. నేను కేవలం నా అంతరాత్మ ఆదేశాన్ని అమలుచేయ ప్రయత్నించాను; ఒక సామాన్యుడైనా ఇలా నేను భగవంతుని లేదా ఆత్మ గురించి మాట్లాడడానికి ధైర్యం చేస్తున్నాను.

ఈ పుస్తకంలో రెండు భాగాలున్నాయి. మొదటి భాగం 'భగవంతుడు మన భూగోళంలో ఉన్నాడు' అనే ఆధ్యాత్మిక దృష్టితో గల సందేశంతో నడుస్తుంది. ఇదే ప్రధానమైన అంశము 2 వ భాగంలో ఈ సందేశానికి భారతదేశానికి ఎలాంటి సంబంధం ఉంది, భారతదేశపు ప్రస్తుత స్థితి (20వ మరియు 21వ శతాబ్దాలలో) మరియు మెరుగుదల అవసరమైన అండాల గురించి ఉంటుంది. అవన్నీ నా ఇతర పుస్తకాల నుండి (putli.org నుండి) గ్రహించబడ్డాయి.

ఈ పుస్తకం నెమ్మదిగా చదవాలి - రోజుకు ఒక ఛాప్టర్. ఇదివరకు చెప్పినది ఆకళింపు చేసుకోవడానికి సమయం పడుతుంది.

నేను మా తల్లిగారి చిన్న తమ్ముడు, స్వయానా నా మేనమామ శ్రీ శంకర మూర్తి గారికి ధన్యవాదములు  చెబుతున్నాను, ఆయన సత్యశోధన కొరకు తను బ్రహ్మచారిగానే ఉండాలని ఎంచుకున్నారు. ఆయన సానుకూల వ్యాఖ్యలు ఈ పనిని మెరుగుపరచాయి.

ఈ వెబ్ సైట్ యొక్క డొమైన్ పేరును చూస్తే... నా తల్లిగారు, శ్రీమతి సరస్వతి, ఈ వెబ్ సైట్ కు పేరును సూచించారు. ఆరంభం నుండే, నన్ను మా తల్లిగారు ఎన్నోరకాలుగా ప్రోత్సహించేవారు. నాకు మరియు నా తల్లిగారికి మధ్య జరిగిన కొన్ని ఆసక్తి కరమైన వాదనలు ఈ వెబ్ సైట్లో పోస్ట్ చేయబడ్డాయి. మా గ్రామదేవత శ్రీ సెన్ని అమ్మన్ కు అత్యంత భక్తురాలైన నా తల్లిగారు తల్లి పాత్రను పోషించడమే కాకుండా,  నాకు ఆధ్యాత్మిక

మార్గదర్శిగా కూడా ఉన్నారు. నాపై నా తల్లి సూక్ష్మ ప్రభావాలున్నాయి, నేను వాటి గురించి ఎక్కువ చెప్పదలచుకోలేదు. ఆమె ఎల్లప్పుడూ నానుండి అత్యంత గౌరవం మరియు ప్రేమను పొందడానికి అర్హురాలు. నేను వాటిని ఇవ్వడంలో విఫలమైనప్పుడు కూడా, ఆమె తన నిర్నిబంధ ప్రేమను పంచడం ఆపలేదు. నాపట్ల నా తల్లి తీసుకునే శ్రద్ధ మరియు కష్టం కొరకు కేవలం ధన్యవాదములు సరిపోవు! నావద్ద ఆమె పాదపద్మములకు సమర్పించడానికి నా ప్రేమ మరియు భక్తి తప్ప మరేమీ లేవు. డొమైన్ పేరు అనే విషయానికొస్తే, ఈ డొమైన్ కు నా తల్లి సూచించిన పేరు **PUTLI**. పుత్లిబాయి అనేది మహాత్మాగాంధి గారి తల్లిపేరు. నేను ఆమె సలహాను పాటించానంతే. అలాగ ఆ డొమైన్ కు పేరుపెట్టబడింది.

నేను **PUTLI** లో ఐదు అంశాలను గమనించాను.

**'P'** అనేది ప్యూరిటీ (స్వచ్ఛత) కు

**'U'** అనేది యూనిటీ (ఏకత) కు

**'T'** అనేది ట్రూత్ ఫుల్ నెస్ (సత్యసంధత) కు

**'L'** అనేది లవ్ (ప్రేమ) కు

**'I'** అనేది నేను అనే సత్యం పై ఇంట్రాస్పెక్షన్ (ఆత్మశోధనం) చేయడానికి.

స్వచ్ఛత అనేది మనసులో ఏర్పరచితే, అది ఆలోచనలు, మాటలు మరియు చర్యలలో ప్రతిబింబింపజేస్తుంది. ఈ సామరస్యం అనేది సత్యసంధతగా తెలుపబడింది. ఇది అందరి బాగోగులకు అనువర్తించినప్పుడు, దానిని మనం ప్రేమ అని పిలుస్తాము. ఈ ప్రేమ (స్వచ్ఛత, ఏకత మరియు సత్యసంధత పై ఆధారపడినది) అనేది ఒక వ్యక్తి యొక్క సచేతనత్వం నుండి పరిమిత శరీర బంధిత అహాన్ని సర్వవ్యాపక 'నేను' కు పరిణితి చెందునట్లు చేస్తుంది.

ఈ ఆత్మశోధన యొక్క రహస్య జ్ఞానాన్ని, దాని సంక్లిష్టతలు మరియు పరిష్కారాలు క్షుణ్ణంగా తెలిసిన ఒక గురువుగారి మార్గనిర్దేశనలలో జాగ్రత్తగా తెలుసుకోవడానికి ప్రయత్నిద్దాం.

కేవలం ఒక గురువు దయతోనే ఈ కార్యం ఒక రూపాన్ని సంతరించుకోగలిగింది. రూపొందించు భాగం పూర్తయింది. నేను ఈ కార్యం ప్రకాశవంతంగా వెలుగొందడానికి చేయగలిగిందంతా చేస్తాను - అది కాంతిపురుగు అంత చిన్నది కావచ్చు లేదా సూర్యుని వలె పెద్దదిగా ఉండవచ్చు. ఎప్పటిలాగానే, మార్గము మరియు ఫలితం రెండూ గురువు చేతిలోనే ఉంటాయి.

మనలో అంతర్యామిగా ఉన్న గురువు బోధించిన మరియు సూచించిన విధంగా అంకితభావంతో చేయడమే నావద్ద మిగిలిఉంది. ఆయనను మన ఆత్మలన్నింటిలోనూ

కనుగొనుటకు, నాలోనే మరింత మెరుగ్గా, స్పష్టంగా గుర్తించుటకు చేయు ప్రయత్నమే - ఈ కార్యాన్ని అంకితమివ్వడానికి సరియైన మార్గం.

ఒక అంకితభావం ఉండాలనుకుంటే, అది మనందరిలో నివసించే విశ్వగురువుకే చెందాలి. కానీ, ఆయనకు ఈ సమర్పణల అవసరం లేదు. ఆయన పొగడ్తలు, సమర్పణలు మరియు దుర్భాషలు కూడా పట్టించుకోరు. ఆయన జనులు తమ ఆత్మల అంతరాళలో ఆయనను కనుగొనడానికి ఎంత ప్రయత్నం చేస్తారనే దానినే గమనిస్తారు. మనం ఆయనకివ్వగలిగినది కేవలం ఇలాంటి సమర్పణ మాత్రమే.

*తిరుచిత్రంబలమ్*

(అంతర్యామియైన పరమాత్మ పాదపద్మములకు నమస్సుమాంజలులు)

# భాగము 1

## తిరువణ్ణామలై

## జనవరి 12, 2001 - జనవరి 15, 2001

ఈ సంవత్సరం నేను తిరువణ్ణామలైను సందర్శించాలని నాకు ప్రగాఢమైన కోరిక కలిగింది. నేను ఇప్పుడే తీక్షణమైన వైరల్ జ్వరం మరియు కొన్ని మానసిక బాధలనుండి కోలుకున్నాను.

నాకు 12 వతేది మలి ఝామములో దర్శనం (దేవాలయంలో దేవుడిని చూడడం) కలిగింది. తరువాతి రోజు ఉదయం, నేను భగవాన్ రమణాశ్రమం కు వెళ్ళాను. భగవాన్ రమణ, తన ఆత్మకు తర్కమీమాంసాలతో కూడిన ధ్యానసంబంధ ప్రశ్నలను నిరంతరం సంధించుకొని, పరమాత్మలో ఐక్యం అయిన ఒక గొప్ప ఆత్మస్వరూపం. ఇక్కడ మన ం ఎంతో మంది విదేశీయులను, ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన సత్య సంశోధకులను చూడవచ్చు. తరువాత నేను పర్వతం చుట్టూ ప్రదక్షిణ చేయసాగాను. దానిని గిరి వాలం అంటారు. అది సుమారు 14 కిమీ ఉంటుంది మరియు ఒక ప్రదక్షిణకు సుమారు 5 గంటలు పడుతుంది. తరువాతి రోజు పొంగల్ (భోగి) - సూర్యభగవానునికి ధన్యవాదములు తెలుపు పండుగ. పొంగల్ రోజు, నాకు పర్వతారోహణ అనుభవం కలిగింది. శిఖరానికి వెళ్ళు మార్గంలో, పర్వతంపై పొంగల్ ను జరుపుకున్న ఒక యువ యతి మరియు కొంతమంది సమూహం వద్ద నుండి చక్కెర పొంగలి (చక్కెర నెయ్యి అన్నం - ఆరోజు ప్రసాదం)ని పొందాను. ఆ యతి నన్ను తరువాతి రోజుకూడా అక్కడే ఉండాలని సూచించారు. ఆ తరువాతి రోజు ఒక ముఖ్యమైన పండుగ ఉందని ఆయన చెప్పారు. దాని విశిష్టత ఏమిటంటే ఈ పండుగ జరుపుకున్నవారికి జనన మరణ చక్రం నుండి విముక్తి లభిస్తుంది.

చాలామటుకు యాత్రీకులు తమ అంతర్బుద్ధి ద్వారా లేదా ఆదేశం ద్వారా ఈ ప్రదేశానికి కొనితేబడతారు. వారిలో కొంతమంది దీనిని వారి శాశ్వత నివాసంగా మార్చుకుంటారు. ఇటీవలికాలంలో అలా చేసుకున్నవారిలో కొందరు - భగవాన్ రమణ, శేషాద్రి స్వామిగళ్ మరియు యోగి రాంసూరనాథ్ కుమార్ గార్లు. శాశ్వత పరబ్రహ్మ స్వరూప ఉనికిని జ్ఞప్తికితెచ్చు ఎన్నో అద్భుతాలు ఇక్కడ జరిగాయి.

ఈ ప్రత్యేక పర్వతంని గూఢమైనదని చెబుతారు. ఈ పర్వతం, హిమాలయా పర్వతాలకంటే చాలా పూర్వమే వెలసినవి (200 కోట్ల సంవత్సరాలు) మరియు దీనిలో బహిరంగపరచని మర్మాలెన్నో ఉన్నాయి. వాస్తవంగా తిరువణ్ణామలై అనేది ప్రపంచంలోనే అతిపురాతన పర్వతమనే ఈ విషయాన్ని ఢిల్లీలో జనవరి, 1949 లో జరిగిన భారతీయ శాస్త్రీయ సమావేశంలో లేవనెత్తబడింది. ఒకానొక కాలంలో ఈ పర్వతం ఒక మండే అగ్నిగా చెప్పబడింది.

మరియు ఇక్కడి దేవాలయం, విశ్వంలోని పంచభూతములలో ఒకటైన అగ్నిగా చెప్పబడింది. అలాగే, విశ్వంలోని మిగిలిన నాలుగు భూతములయిన ఆకాశం, వాయువు, నీరు మరియు భూమి, వీటి కొరకు ప్రకృతిస్వరూపమైన దేవాలయాలు వెలిసిఉన్నాయి. ఇది హిందువుల నమ్మకమే కాకుండా ప్రపంచ యొక్క నమ్మకమే అని చెప్పాలి, ఎందుకంటే ప్రపంచం

నలుమూల నుండి ప్రజలందరూ ఇక్కడికి వచ్చి ఈ పర్వతాన్ని, దేవాలాయన్నీ పూజిస్తారు. కార్తీక మాసంలో ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, పర్వతశిఖరాగ్రమున ఒక అతిపెద్ద అగ్నిగుండాన్ని వెలిగిస్తారు. దేశం నలుమూలల నుండి లక్షలకొద్దీ ప్రజలను ఇక్కడి రప్పించే అతి ప్రముఖ పండుగలలో ఇది ఒకటి.

ఆ యతి సూచన మేరకు నేను మరొకరోజు అక్కడే ఉండి, దేవాలయంలోపలే గడపాలని నిశ్చయించుకున్నాను. క్రితంసారికంటే ఈ సారి ఎక్కువమంది వచ్చారు. నేను తెల్లవారు ఝామున 3 గంటల వరకు ఆరుబయట పడుకున్నాను. భక్తిపూర్వక నివేదనలు తెల్లవారు ఝామున 3 గంటలకే ప్రారంభమయి 8 గంటల వరకు జరిగాయి. ఆ సమయంలో అక్కడ ఉన్నవారే దానిని అనుభూతి చెందగలరు. అది మాటలకందనిది. ఎక్కువమంది ఉన్నప్పటికీ, ప్రతిఒక్కరూ మరొకరి సహవాసాన్ని ఇష్టపడ్డారు. స్వామి గారు అంబల్ మరియు తన భక్తుడు సుందర తో కలిసి తిరువణ్ణామలై వీధులలో నడచిన రోజిది. నర్తిస్తున్న మూర్తుల ముఖంపైని పరమానందం (దేవతామూర్తులే దిగివచ్చి నాట్యం చేస్తున్నారా అనిపించే విధంగా మరియు ఇది ఒక తన్మయత్వ నృత్యం), అసమానమైన వస్త్రధారణ, తప్పెట్లు, సన్నాయిమేళాలు, బ్రహ్మతాళం (చేతాళాలు - పెద్ద లోహపు పళ్ళాలు – 'చింగ్.. చింగ్' శబ్దం), ఇవన్నీ ప్రతిఒక్కరినీ పరమానందంలో ముంచెత్తాయి. తరువాత, ఉదయం 9 గంటలకు, నేను బయటకు వచ్చి, నా తిరుగుప్రయాణాన్ని ప్రారంభించాను. నాకు ఒక మంచి విరామం లభించింది. నేను ఒక అతి చిన్న టీకొట్టు - వాస్తవంగా అది ఒక గుడిసెలో ఉపాహారం తీసుకున్నాను. అక్కడ గోడకు వేలాడుతున్న ఒక అద్భుతమైన జలపాతం యొక్క చిత్రాన్ని చూసాను, దానిపై ఈ పదాలు వ్రాయబడిఉన్నాయి:

"భగవంతుడు మన భూగోళంలోనే ఉన్నాడనే వార్తను వ్యాపింపజేయండి".

భగవంతుడు మన భూగోళంలోనే ఉన్నాడు

- ఆధారణ సేకరణ

నేను నా ఇంటిని చేరుకున్నప్పుడు మరియు ఆ తరువాత కూడా, "భగవంతుడు మన భూగోళంలోనే ఉన్నడనే వార్తను వ్యాపింపజేయండి" అనేది నా ఆలోచనలలో తిరుగుతూ ఉన్నది. అది నాకోసమే కనబడిందని నాకనిపించింది - జలపాతాలను అనుసరించి ఉత్సాహ భరిత ప్రత్యేక సందర్భం, ఆ పదాలకు మరింత అర్థం చేకూర్చే దిశలో నన్ను కదిలించింది. అది నాకు చాలా ముఖ్యమనిపించింది. కానీ నాలో సంపూర్ణ స్థబ్దత చేరుకుంది. నేనొక జ్ఞానవంతుడిని కాదు. నేనొక సామాన్య మానవుణ్ణి. దీనిని నేనెలా చేయగలను? నేనెందుకు చేయాలి? నేనెలా ముందుకు సాగాలో నాకు తెలియలేదు. నా ఆరోగ్య పరిస్థితి మరియు తికమక స్థితి నేనిక ఎలాంటి ముందడుగు వేయకుండా నన్ను నిరోధించింది. అది చెక్ మేట్ గా ఉండి, నేనెక్కడా కదలకుండా బంధించివేసింది! నేను బలవంతంగా ఇంట్లోనే కూర్చోవాల్సి వచ్చింది. అప్పుడు, ఈ స్వరానికి సమాధానం చెప్పకుండా నేనెలాంటి పనీ చేయలేనని గ్రహించాను. అది మరలా నా మనసులో మెదిలింది. నాకెలాంటి సౌకర్యాలు లేకపోయినప్పటికీ, నేను దానిని ముందుకు తీసుకెళ్ళాలని అనుకున్నాను.

నాకు భగవంతుని గురించి ఏమీ తెలియదు అంటే అది ఎంతమాత్రం సరికాదు. ప్రతి ఒక్కరూ, 'భగవంతుడు లేడు' అని చెప్పేవారితో సహా, భగవంతుని గురించి ఎంతో కొంత తెలుసుకొని ఉంటారు లేదా అనుభవం సానుకూలంగా లేక ఇతరత్రా, పొంది ఉంటారు. కాబట్టి, నేను నా మన:పూర్వక సంపూర్ణ ప్రయత్నం చేయాలని నిశ్చయించుకున్నాను. ఇక్కడ, నేను వాటిగురించి మాట్లాడుతున్నప్పుడు, వేదాలు, ఆధ్యాత్మిక గురువులు మరియు తిరువణ్ణామలై లో పొందిన ఆత్మవిశ్వాసాల సహాయం తీసుకున్నాను.

భగవంతుడు సర్వవ్యాప్తుడు అని వేదాలు చెబుతున్నాయి. భగవంతుడు ఏదైనా ఒక భౌగోళిక ప్రాంతానికే పరిమితం కాదు. భగవంతుడు ఒక నిర్దిష్ట ప్రాంతంలోనే ఉంటాడని ఎవరైనా చెబితే, అది సత్యం కానేరదు. ఇక్కడ ఈశోపనిషత్తు నుండి ఒక వాక్యం చెప్పడం సరియైనది. "ఈ మొత్తం ప్రపంచం భగవంతునికి సంబంధించినది: ఆయన ప్రతి రేణువులోనూ కొలువుంటాడు." కాబట్టి, 'మన భూమి' అనే పదం ఏదైనా ఒకే ఒక దేశాన్ని సూచించేది కాదు. అది సంపూర్ణ సృష్టిని సూచిస్తుంది.

ఇంకా, చరిత్ర ప్రకారం, ఆధ్యాత్మిక సామ్రాజ్యంలో భారతదేశం ఒక ముఖ్యమైన స్థానాన్ని కలిగి ఉంది. ఇక్కడ అంత ప్రత్యేకత ఏమిటి?

భగవంతుడు మరియు మోక్షం అనే పదాలు మరీ వ్యక్తిగతమైనవి. "ఎవరైతే నమ్ముతారో, వారికి చెప్పనవసరం లేదు. ఎవరైతే నమ్మరో వారికి చెప్పడం అనవసరం".

నేను భారతదేశంలోని కొన్ని ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించాలనుకున్నాను. నేను పర్యాటక పరిశ్రమలోని యాత్రా ప్యాకేజీల ద్వారా దీనిని చేద్దామని అనుకున్నాను.

నేను నాకు తెలిసిన వారితో పాటుగా ఫిబ్రవరి 20వ తేదీ, తిరిగి తిరువణ్ణామలైకు వెళ్ళాను. మేము ఎన్నో ప్రదేశాలు సందర్శించాము మరియు శివరాత్రి పండుగ రాత్రి దేవాలయం ఆవరణలో పడుకున్నాము. ఈసారి, దేవాలయం ఆవరణలోపల పెయింట్ చేయబడిన ఒక తమిళ పద్యం నుండి ఒక పాఠాన్ని పొందాను. అది ఇలా చెప్పింది: "మీ హృదయమే ఒక దేవాలయము. మీరు అపరాధ భావాలన్నింటినీ వీడినప్పుడు, మీరు భగవంతుని చూడగలరు." దీనర్థం, భగవంతుడు ప్రతిఒక్కరిలోనూ నివాసముంటాడు. ప్రతిఒక్కరూ భగవంతుని సన్నిధే!

నేను ఆరంభించడానికి నాకొక ఆధారం దొరికినందున నాకు ఆత్మవిశ్వాసం కలిగింది!

కొన్ని రోజుల తరువాత, నా ఇంటిలో, నేను పై అంతస్తుకు వెళ్ళాను మరియు డాబాపై పడుకుని, ఆకాశంవైపుకు చూడసాగాను.

సాయంత్రవేళలలో నేను ఖాళీగా ఉన్నప్పుడు ఇలా చేస్తుంటాను. నేను నీలాకాశాన్ని చీకటి పడేంతవరకు చూస్తాను. పశ్చిమ దిక్కునుండి ఒక నక్షత్రం తన తలను పైకెత్తుతుంది. సరిగ్గా దానిపైన మరొక నక్షత్రం కనబడుతుంది. ఆ తరువాత నేను నాతలను వెనక్కి వాల్చి మూడవదాని కొరకు చూస్తాను. అది ఒక స్థబ్దంగా ఉన్న మహాసముద్రంలో దూరంగా ఓడలు ప్రయాణిస్తున్నట్టుగా కనబడుతుంది మరియు రాత్రి కొరకు తమ కాంతిని ప్రసరింపజేస్తాయి. పిల్లతెమ్మెర, మన ఆనందాన్ని ఇనుమడింపజేస్తుంది. భగవంతుడంటే ఏమిటి? మన భూమి ఏది? నేను మూలాలనుండి నిర్వచనాలు వెతకడం ఆపేసాను.

స్థిరత్వం. ఎగుడు దిగుడులు లేవు. ఊగిసలాట లేదు. శాశ్వతత్వం. శాశ్వతమైనదంతా లేదా భగవంతుని లక్షణాలను కలిగినదంతా కూడా భగవంతుడనే పిలువబడుతోంది. ఇది భగవంతునికి సామాన్యుడిచ్చే నిర్వచనం. భగవంతుడంటే మరణంలేనిది, అంతంలేనిది అని అర్థం. నేనిక్కడ పదార్థాలను సూచించడం లేదు. ఎందుకంటే సూర్యుడు మరియు నక్షత్రాలతో సహా ఏపదార్థమూ శాశ్వతం కాదు. శాస్త్రీయ గణాంకాల ప్రకారం, అవన్నీ ఒకరోజు మాయమైపోతాయి లేదా ఇదివరకే మాయమయ్యాయి. శాశ్వతతత్వం అనేది భౌగోళిక మరియు కాల పరిమితులకు ఆవల ఉంటుంది. కాబట్టి, 'మన భూమి' అనేది ప్రతి ఒక్కటీ కలిగిన సహజ జ్ఞాన అంశము. అది మా సందేశంలో ఏమైనా ఒక ప్రత్యేకమైన భౌగోళిక ప్రాంతాన్ని సూచించదు. అలా సూచిస్తే ఈ సందేశం పక్షపాతంతో కూడినదవుతుంది. ఇప్పుడు, మనకు 'భగవంతుడు' మరియు 'మన భూమి' అంటే తెలిసాయి. శాశ్వత తత్వం మనలోపలే దాగి ఉంది. ఈ శాశ్వత తత్వాన్ని సత్యము అంటారు.

మనం శాశ్వత తత్వం గురించి మాట్లాడుతున్నప్పుడు, అది అపరిపక్వ మానవుని యొక్క ఏదైనా ఇతర గుణము లేదా భావనతో కలిసి ఉండదు - ఎందుకంటే అవి మారుతూ ఉంటాయి, అందుకే అన్నింటితో పాటుగా దానిని చూడలేము, కానీ అది ఇంకా తాకబడని ఒక శాశ్వత తత్వం. శాశ్వతత్వం అనేది ఒక గుణము - ఇది ఎప్పటినుండో అలాగే ఉంది, అలాగే ఉంటుంది మరియు ఇక ముందుకూడా ఏది ఏమైనా అలాగే కొనసాగుతుంది. నేను భగవంతుని యొక్క ఈ గుణాన్ని వేదాల నుండి ధృవీకరిస్తున్నాను. భగవంతుని ఇతర గుణాలలో, వేదాలలో ఇవ్వబడినట్లుగా: పరమానంద, ప్రేమావతార మరియు జ్ఞాన మూర్తి, ఏకతత్వం, స్వచ్ఛమైనది, ద్వైతమునకు ఆవల, మూడు గుణాల ఆవల (త్రిగుణాలు, మానసిక లక్షణాలు: సత్త్వము - స్వచ్ఛగుణము, రజస్సు - సాహసోపేతం మరియు తమస్సు - భౌతికమైనది).

భగవంతుడు నిత్యనూతనుడని వేదాలు కూడా చెబుతున్నాయి. ఆయన శాశ్వతమైన వాడు, మార్పురహితుడు అయినా కూడా - ఆయన నిత్యనూతనుడే. ఆయన నిత్యనూతనుడు ఎలా అంటే, ఆయన సమయ పరాకాష్టలకు అతీతుడు. ఆయన కాలం మరియు ఆకాశం ఆవల ఉన్నాడు - అన్నింటితో పాటుగా మరియు ఇంకా నూతనుడే. భగవంతుని ఏ ఇద్దరు భక్తులూ కూడా ఒకే విధంగా చూడలేరు లేక తెలుసుకోలేరు. అయినా, ఆయన అందరికీ ఒక్కడే. మీకిష్టమైన పేరుతో పిలవండి - ఆయన ఒక్కడే, శాశ్వతుడు.

ఈ నిర్వచనం, నా యాత్రలను రద్దుచేసుకునేటట్లు చేసింది మరియు మిగిలినది మనం చూడబోతున్నాము! కానీ ఒక విషయం మీకు చెప్పితీరాలి. నేను పవిత్రస్థలాన్ని సందర్శించిన తరువాతే, నేను లోతుగా ఆలోచించాలనే సందేశం అందింది. ఈ భరత భూమి ఎంతో విశిష్టమైనది - ఎందుకంటే, ఇక్కడ, శాశ్వతత్వము లేక భగవంతుడు తెలిసినవారుగా, సరళంగా అనిపిస్తాడు అంతేకాని, తెలియని వారిగా, సంక్లిష్టుడుగా కాదు, ఆకాశానికి ఆవల ఎంతో దూరంలో. అనేకమందికి భగవంతుడు అనేవారు, వారి జీవితంలో ఒక భాగం. భగవంతుని కోరుకోవడమనేది భారతదేశంలో ఒక పారంపరిక గుణము. భారతదేశంలో ఏ సమయంలోనైనా కనీసం ఒక సత్యస్వరూప పరమాత్మ గ్రహించబడతారు. ఇది తెలియని వారు కూడా, ఈ దేశపు ఈ విశిష్టలక్షణ ప్రభావాన్ని కలిగి ఉంటారు. ఇది భారతదేశం గురించిన ఒక ప్రత్యేక అంశము. అందుచేతే, యోగానంద గారు, అమెరికాలో, తన భౌతిక నయనాలను మూసుకుని ఈ మాటలను పలికారు: “ఎక్కడ గంగ... హిమాలయాలు వెలిసాయో మరియు ప్రజలు భగవంతున్నే స్మరిస్తూ ఉంటారో, నేను వెళుతున్నాను, నా శరీరం నేలపై ఒరుగుతోంది.”

## వేదాలలో భగవంతుడు

దేవాలయం లోపల మనం చూసిన పద్యం తిరుమూలార్ గారిచే రచించబడింది, ఈయన సిద్ధులను పొందిన 18 మంది సాధువులలో ఒకరు. ఎవరైతే తన శరీరపు బంధనాలను జయించాడో అతను సిద్ధి పొందినాడని చెప్పబడుతుంది. అలాంటి వ్యక్తులకు నీటిపై నడచుట, గాలిలో తేలుట, ఎంతపెద్ద పరిమాణంలోనికైనా మారుట, మాయమగుట వంటి శక్తులను కలిగి ఉంటారు. కాని వారు ప్రజలను భక్తిలో మేల్కొలుపుటకు వారి శక్తులను ఉపయోగిస్తారు. వారు చాలా మామూలుగా ఉంటారు, వారి ఆహారం, ఇల్లు, దుస్తులు మరియు పేర్ల విషయంలో కూడా ఎలాంటి శ్రద్ధ వహించరు! సాధువులు ఎక్కడైనా ఏ రూపములోనికైనా మారగల శక్తిని కలిగి ఉంటారని చెబుతారు. కేవలం కొంతమందికే అర్థం కాగల నిగూడార్థం గలిగిన పద్యాలను వారు బోధించారు. ఈ పద్యాలన్నీ, భగవంతుడు ప్రతి ఒక్కరిలోనూ నివసిస్తూ ఉంటాడని ధృవీకరిస్తాయి.

ఆయనను అంతరాంతరాళములలో అనుభూతి చెందుటకు, కనుగొనుటకు వారు ప్రోత్సహిస్తారు.

ఒక కథ చెబుతాను. ఆత్మ సంశోధన కొరకు వారి విద్యార్థులలో కొంతమందికి మరింత శిక్షణ అందించడానికి ఎంపిక చేసారు. ఆరోజుల్లో, విద్యార్థులను గురువులు తమదైన శైలిలో ఎంపికచేస్తారు మరియు సఫలీకృత విద్యార్థులు తదుపరి స్థాయికి పంపబడతారు. ఆయన ఇద్దరు విద్యార్థులను పిలిచారు. ఒక్కొక్కరికి ఒక మామిడిపండును ఇచ్చి, వాటిని ఎవరూ చూడని ప్రదేశానికి వెళ్ళి భుజించమని చెప్పారు. మొదటివారు ఆశ్రమం వెలుపలికి వచ్చి, ఒక మూలలో ఒక గుంతను చూసాడు. అతను దానిలోనికి దూకి చుట్టూ చూసాడు. ఎవరూ తనను చూడలేదని నిర్ధారించుకున్న తరువాత, ఆ మామిడిపండును ఒక్కనిమిషంలో తినేసాడు. పిమ్మట అతను విజయగర్వంతో, గురువు వద్దకు వెళ్ళి, ఇలా చెప్పాడు, “గురుదేవా, ఎవరూ చూడని ప్రదేశంలో నేను మామిడిపండును తిన్నాను.” గురువుగారు అతని వంక చూసి చిరునవ్వు నవ్వి ఏమి మాట్లాడలేదు. మరొక శిష్యుడు, ఆశ్రమం నుండి బయటకు వచ్చి, ఒక నిర్జన ప్రదేశం కొరకు చూసాడు. అతనికి కనబడలేదు. అతను అడవిలోపలికి వెళ్ళాడు. ఒక చెట్టు క్రింద కూర్చొని ఎవరూ లేరని అనుకోసాగాడు. కానీ అతనికి అలా అనిపించలేదు. చెట్టు మరియు ఇతర ప్రాణులు అతనిని చూస్తూ ఉన్నాయి. అతను మరింత లోపలికి వెళ్ళాడు. కొంత సమయం తరువాత చెట్లు లేని ప్రదేశాన్ని చేరుకున్నాడు. అతను అక్కడ ఒక్క ప్రాణి ఆనవాలు కూడా చూడలేదు. అతను మామిడిపండు తన నోటివద్దకు తీసుకెళ్ళాడు. “ఆగు! ఎవరో నిన్ను గమనిస్తున్నారు!”, అని అతని అంతరాత్మ చెప్పింది. అతను పైకి చూసాడు. ఆకాశం మరియు సూర్యుడు అతనివైపు చూసి చిరునవ్వుతో చూస్తున్నారు. అతను మామిడిపండి దాచుకొని ఆ అడవిలో మరింత లోపలికి వెళ్ళాడు. అక్కడ ఒక గుహలోనికి వెళ్ళాడు. అతను తనను తాను చూసుకోలేకపోయాడు. ఆ మామిడి పండును తీసుకుని కొరకడానికి సిద్ధమయ్యాడు. ‘హే, నేను ఇక్కడున్నాను. వినబడడంలేదా?’ ఎవరూలేని ప్రదేశాన్ని ఇక అతను కనుగొనలేకపోయాడు. అతను తన గురువు దగ్గరకు పరుగెత్తుకెళ్ళి,

ఆయన కాళ్ళపై పడి, 'గురుదేవా, నన్ను గమనించలేని ప్రదేశాన్ని కనుగొనడానికి ప్రయత్నించాను. కానీ కనుగొనలేకపోయాను.' నేనెక్కడికి వెళ్ళినా కూడా నేను నాకు అతి సమీపంలో ఎవరో అనుసరిస్తున్న భావనను నిరంతరము కలిగి ఉన్నాను. గురువుగారు ఈ విద్యార్థిని చూసి మందహాసంతో, "నువ్వు ఎంపిక చేయబడ్డావు" అన్నాడు. ఎవరైతే భగవంతుని విశ్వసిస్తారో వారికి ఆ పరమాత్మ నిరంతరమూ తన వెన్నంటే ఉంటాడనే భావన కలుగుతుంది. ఇతనికి, ఆయన ప్రతిచోట ఉన్నాడు.

వేదాలు ఇలా చెబుతాయి:

ఈ విశ్వం ఐదు మూల అంశాలతో చేయబడి ఉంటుంది. ఆకాశం, అగ్ని, వాయువు, నీరు మరియు భూమి.  మానవ శరీరం కూడా ఐదు అంశాలతో చేయబడి ఉంటుంది. మానవ భౌతిక శరీరం కూడా అవే ఐదు అంశాలతో చేయబడి ఉంటాయి: ఆకాశం (శూన్యం), అగ్ని (శరీరం యొక్క వేడిమి), గాలి (శరీరంలోని గాలి), నీరు (రక్తము మరియు ఇతర గ్రంథులు) మరియు భూమి (మాంసము మరియు ఎముకలు). ఈ అంశాలు మరియు ఇతర భాగములన్నీ ఒక ఆలోచనా శక్తిచే నడపబడి ఉంటాయి. ఇవన్నీ కూడా ఆత్మద్వారా ఉత్తేజ పరచబడతాయి. ఈ అంశాలను బహ్యాంతరాళాల్లో ఆత్మ నిర్వహిస్తుంది. కేవలం ఈ ఆత్మ ఉనికితోనే మనం మన శరీరాన్ని మరియు ప్రపంచాన్ని అనుభూతి చెందుతాము. ఒకవేళ అది లేకపోతే, ఎవరూ లేనట్లే, ప్రపంచంకూడా లేనట్లే. ఆత్మ అనేది సర్వవ్యాపి, శాశ్వతం మరియు స్థిరమైనది, అనామకమైనది మరియు రూపంలేనిది అని చెప్పబడుతుంది. ఈ ఆత్మ అనేది భగవంతుడు అని వేదాలు చెబుతున్నాయి. ఈ ఆత్మ ఎల్లప్పుడు తన పరమానంద మరియు శాంతియుత స్థితిలో చేతనత్వంతో నిండి ఉంటుంది. మన అంతిమ లక్ష్యం ఏమిటంటే ఈ ఆత్మను అనుభూతి చెందడం. దీనిని కనుగొనేంతవరకు, మన గత నడతను అనుసరించి జనన మరణములను అనుభవించుచూ, విపత్కర జనన మరణ చక్రంలో చిక్కుకున్నట్లు అర్థం. ఇదే ఆత్మ మిమ్మల్ని , నన్ను కూడా పాలిస్తుంది కాబట్టి, మీలో ఉన్న బాధను నేను అనుభూతి చెందగలను మరియు మీరు ఆనందంగా ఉన్నప్పుడు నేను చిరునవ్వు నవ్వగలను. మరొకపద్ధతిలో చెప్పాలంటే, నేను నాచుట్టూ గోడలను నిర్మించుకుంటున్నాను, అంటే, నేను భగవంతునికి దూరంగా ఉండబోతున్నాను. ఈ పద్ధతిలో, బాహ్య ప్రపంచం మరియు అంత: ప్రపంచం అనుసంధానించబడుతుంది. అందుచేత, ఉపనిషత్తులు ఇలా చెప్పాయి, 'హిందువు బాధపడితే, అతని చుట్టూ నివసించువారు బాధపడతారు. (*హింసాయం తూయతే యశ: స: హిందూరి థ్యాబితీయతే*)'

అద్వైతుల ప్రకారం, ఆత్మ (జీవుడు) మరియు పరమాత్మ (భగవంతుడు) ఇరువురూ ఒకటే. పరమాత్మ కలిగి ఉన్న అన్ని "అంశాలను" కూడా ఆత్మ కలిగి ఉంటుంది. దీనిని వాస్తవంగా నెరవేర్చడమే మానవ జీవితం యొక్క ఉద్దేశం. " ఆత్మ అనేది, తన మూలస్వభావ రీత్యా సూర్యుని వలె దేదీప్యమానమైనది. జనులు తాము ఆత్మ లేదా దాని ప్రకాశాన్ని 'చూసాము' అని చెబుతారు. కానీ దానిని చూడడం అంటూ ఉండదు. ఎందుకంటే దానికి ద్వితీయం ఉండదు, వెలుపల ఏమీ ఉండదు. దానిని చూడలేము లేదా అది చూడలేము. దానికి

చూడడానికి, వాసన చూడడానికి ఎలాంటి అవయవాలు లేవు; అంతేకాక, ఏదైనా విధిని నిర్వర్తించగల ఎలాంటి భాగము లేదు." ఈ పాఠం, బృహదారణ్యకోపనిషత్ లో ఇవ్వబడింది.

వేదిక్ మరియు ఇతర ఆధ్యాత్మిక పదాలు అంటే ఏమిటో తెలియని ఎంతోమంది వ్యక్తులు కూడా తమ స్వచ్ఛమైన హృదయంతో ప్రతి ఒక్కరినీ ప్రేమించగలగడం మనం చూడగలము. వేదాల ప్రకారం, వారందరూ కూడా, వేదాలు బాగా చదివినా కూడా, నమ్రత మరియు స్వచ్ఛత లేనివారి కంటే శాశ్వత శాంతికి చేరువౌతారు. నమ్రత లేని జ్ఞానము అహంభావం అనే ఒక అడ్డుగోడను నిర్మిస్తుంది - ఇది భగవంతుని చేరుకొను మార్గంలో ఒక ప్రతికూల శత్రువు.

మన అంతరాళలలో నిశ్చలమైన శాంతి ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా నిక్షిప్తమై ఉంది. యుద్ధాలు, కాలుష్యము మరియు హింస మొదలైనవి విశ్వశాంతిని భంగపడినట్లుగా, మన అహంభావం, వ్యామోహం మరియు అసూయ అనేవి మన అంతరాత్మ శాంతిని నాశనం చేస్తాయి. మతపరమైన సంఘాలు బాహ్య శాంతి మరియు అంతర్గత శా ంతి, రెండింటికొరకు పాటుపడుతున్నాయి. దానిపై దృష్టి సారించని ఏదైనా సాంఘిక సంస్కరణ, ఏదైనా అభివృద్ధి, వాటి సంపూర్ణ ఉద్దేశాన్ని నెరవేర్చుటలో విఫలమవుతాయి. మానవుని జీవితం అస్థిరమైనది. ఎల్లప్పుడూ ఆనందంగా లేక దు:ఖంతోనే ఉండుట సాధ్యంకాదు. అన్ని ద్వంద్వ లక్షణాల నుండి తప్పించుకుని, శాశ్వత శాంతి/ఆనందావస్థను చేరుకోవడమే మానవుని పరమావిధి. మన అంతరాళములలో శాంతి దేవాలాయాన్ని కనుగొనేంతవరకు - మన భూమిలోపల, మనం మన ప్రయాణం కొనసాగిస్తూనే ఉండాలి - జన్మ తరువాత పునర్జన్మ.

## భగవంతుడు మన భూమిలోనే ఉన్నాడు

కొన్ని సంవత్సరాల తరువాత, నేను ఈ వాక్యం యొక్క రచయిత పేరుతో పాటు మరోసారి ఈ సందేశాన్ని నేను చూసాను. తరువాత ఆ పద్యాన్ని పూర్తిగా అంతర్జాలంలో ఇలా చూసాను.

"వారు తెలుసుకుంటారు, మనం క్రైస్తవులని, మన ప్రేమ ద్వారా, మన ప్రేమ ద్వారా,

అవును, మనం క్రైస్తవులని వారు తెలుసుకుంటారు, మన ప్రేమ ద్వారా.

మనం ఒకరితో ఒకరు కలిసి నడుద్దాం, చేతులను పట్టుకొని నడుద్దాం, మనం ఒకరితో ఒకరు కలిసి నడుద్దాం, చేతులను పట్టుకొని నడుద్దాం,

మరియు మనమంతా కలిసికట్టుగా, భాగవంతుడు మన భూమిలోనే ఉన్నాడనే సమాచారాన్ని వ్యాపింపజేద్దాం."

- పీటర్ స్కోల్టెస్

పీటర్ స్కోల్టెస్ తన సంఘాన్ని, 'భగవంతుడు మన భూమిలోనే ఉన్నాడు' అనే సమాచారాన్ని వ్యాపింపజేయాలని ఆహ్వానించినప్పుడు, ఆయన వాస్తవంగా ప్రేమ మరియు భక్తి అనే వాటిని తన ప్రజల హృదయాలలో నాటాలనుకున్నాడు. ఆయన భగవంతుని వంటి ఎవరైనా నిర్దిష్ట వ్యక్తి యొక్క ఉనికి గుర్తించాలని ఆయన ప్రయత్నించలేదు. ఆయన ఒక ఆదర్శవంతమైన క్రైస్తవుని నిర్వచించడానికి కూడా ప్రయత్నించాడు. క్రైస్తవుడు అంటే ప్రేమతో నిండిన హృదయం కలవాడు అని అర్థం.

ఈ పద్య పాదాలను చూసిన తరువాత, తరువాతి రోజు, నా తల్లిగారి ఆదేశానుసారం, చెన్నై లోని శ్రీకబాళీశ్వరర్ దేవాలయానికి వెళ్ళాను మరియు అక్కడ ఈ జపాన్ని (తమిళంలో) బిగ్గరగా విన్నాను. "దక్షిణ భూమి భగవంతునికి నమస్కారములు - అన్ని భూముల భగవంతునికి నమస్కారములు"

పీటర్ స్కోల్టెస్ గారు దీనిని 20వ శతాబ్దంలో చెప్పారు. ఇక్కడ భారత ద్వీపకల్పంలో, తమిళ శైవ యోగి మాణిక్క వాసగర్, మూడవ శతాబ్దంలో ఇలాంటిదే చెప్పారు. భగవంతుడు దక్షిణ భూమిలో ఉన్నాడని ఆయన నిశ్చయముగా చెప్పారు.

మాణిక్క వాసగర్ గారి (285 AD - 317 AD) గురించి తెలిసిన స్వల్ప సమాచారం: తిరువాసగం అని సమిష్టిగా తెలుపబడిన, ఆయన భక్తిపూర్వక మంత్రాలు, అంతిమ సమర్పణను ప్రతిబింబిస్తాయి. ఆయన ఈ ప్రపంచాన్ని వదిలి వెళ్ళిన మార్గం ఇంకా ఒక రహస్యంగానే మిగిలిపోయింది. ఆయన చిదంబరం దేవాలయంలో మాయమైపోయారు. భారతదేశంలో ఈ రకంగా - దురవగాహమైన మార్గంలో - తమ భౌతిక శరీరాలను ఐక్యం చేసినవారు మరికొంత మంది భక్తులు ఉన్నారు.

తిరిగి ఆ వాక్యం విషయానికొద్దాం. ఇది ఒక లోతైన అర్థాన్ని కలిగి ఉంది. సాధారణ అర్థమేమిటంటే: భగవంతుడైన శివుడు దక్షిణ భూమిలో నివసిస్తాడు. భగవంతుడైన శివుడు దక్షిణ భూమిలో భక్తికి కేంద్రంగా నివసిస్తాడు. దక్షిణ భూమిలోని ఆయన అద్భుతాలు,

తిరువిలాయదల్ పురాణంలో వివరించబడ్డాయి. అక్కడ నేటికీ, లెక్కలేనన్ని శివాలయాలు ఉన్నాయి మరియు భగవంతుని యొక్క దయ, శ్రేష్ఠత్వము మరియు మహత్యాలను వర్ణించు ఉదాత్త శిల్పాలు మరియు ఆచారాలతో ప్రాచీనకాలం నుండీ ఇప్పటికీ ఉన్నాయి. ఇక్కడికి వచ్చు వారు భగవంతుని ఉనికిని అనుభూతి చెందగలరు. అనుభూతి చెందినవారు ఇలా చెప్పారు, “దక్షిణ భూమి యొక్క భగవంతుడైన శివునకు నమస్కారములు”. భగవంతుడు ఒక నిర్ధిష్ట ప్రాంతం లేదా లక్షణానికి పరిమితం కారని వారికి కూడా తెలుసు. వారు తరువాత ఇలా చెప్పారు, “అన్ని భూముల భగవంతునికి నమస్కారములు”. భగవంతునిపై భక్తితో పావనమైన వారు ఆయనను ప్రతిచోటా చూడగలరు - దక్షిణం, ఉత్తరం, తూర్పు, పడమర మరియు అంతటా. ఇది, ఈ పద్యపాదం నుండి ప్రతిఒక్కరూ గ్రహించగల భావము.

మరొక నిగూఢమైన భావం కూడా ఉంది. మానవ శరీరంయొక్క అనుత్రిక కేంద్రంలోని మూలాధార చక్రం, దక్షిణ ధృవంలో ఉంటుందని చెప్పబడింది. ఉత్తర ధృవంలో ఆజ్ఞా చక్రం, నుదురులో ఉంటుంది. మూలాధార చక్రం అనేది ప్రతి ఒక్కరి దివ్యశక్తి నివాస స్థానంగా చెప్పబడింది. ఆధ్యాత్మిక ఆకాంక్షల ద్వారా సుషుమ్న నాడి గుండా (యెద మరియు పింగళ నాడులు పక్కపక్కనే ఉండు వెన్నుపూసలోని కేంద్ర నాడి) అది నుదురు చక్రం వరకు వెళుతుంది (“త్రినేత్రం” అని తెలుపబడుతుంది) మరియు కుండలినిగా గుర్తించబడింది. జ్యోతిష్య కేంద్రాలలో పేర్లు వేరువేరుగా ఉండవచ్చు (ప్రాంతాలలో కూడా పేర్లు వేరుగా ఉండవచ్చు). కాని దైవశక్తి ఒకేరకంగా ఉంటుంది. ప్రతి ఒక్కరి దైవత్వం యొక్క ఆరంభ స్థానం మూలాధారమే - “దక్షిణ భూమి”. ఇప్పటికీ, దైవత్వం అనేది ప్రతిఒక్క చోట వ్యాపించబడింది. ఇక్కడ ఒక ముఖ్యమైన స్పష్టీకరణ ఏమిటంటే: మనం ఈ దైవత్వాన్ని “నిలువరించలేము”. మనం ఈ సర్వవ్యాపి దైవత్వానికి ‘అనుసంధానం’ మాత్రమే కలిగియున్నాము - ఈ రకంగా. కాబట్టి, “దక్షిణ భూమి భగవంతునికి నమస్కారములు - అన్ని భూముల భగవంతునికి నమస్కారములు” అని చెప్పబడింది. ప్రతి ఒక్కరి దక్షిణ భాగంలో సమానంగా దైవిక శక్తి నిక్షిప్తమై ఉంటుంది - ఇది ఆస్తికులు మ్రియు నాస్తికులు మరియు అన్ని రకాల ప్రజలకు ఒక్కలాగే ఉంటుంది. చాలమందిలో ఇది నిద్రాణమై ఉంటుంది, కొంతమందిలో ఇది మేల్కొల్పబడి ఉంటుంది, చాలా కొంతమందిలో ఇది ‘ఉత్తరం’ వైపుకు వెళుతూ ఉంటుంది. ప్రతి ఒక్కరికీ, అన్నితేడాలున్నా కూడా, దైవిక శక్తి అనేది ‘దక్షిణం’ అంటే మూలాధారంలో ఉంటుంది. అందుకే “దక్షిణ భూమి భగవంతునికి నమస్కారములు” అని నొక్కి వక్కాణించబడింది.

మూలాధారంలో, భగవంతుడు పశుపతిగా, అంటే జంతువుల భగవంతుడుగా, పిలువబడతాడు. ఆజ్ఞా లో (కనుబొమ్మల మధ్య), శివలింగం (కాంతిపుంజం) లాగా మరియు సహస్రార లో (తల పైభాగంలో) ఆదిఅనాదిగానూ - అనంతంగా ఉంటుంది. తమ తమ జ్ఞాన స్థాయిల ప్రకారం ఈ శక్తి వివిధ పేర్లను మరియు ఆకారాలను సంతరించుకుంటుంది, ఎందుకంటే అందరూ ఒకేరకమైన అనుభవ స్థాయిలను కలిగి ఉండరు కదా. గాలి, దాని రూపము మరియు వేగం ఆధారంగా, సుడిగాలి, తుఫాను మరియు పిల్లతెమ్మెర లాంటి వివిధ రకాల పేర్లతో పిలువబడుతుంది.

“మన భూమిలో భగవంతుడున్నాడు” అనే సందేశం, మనలో ప్రతి ఒక్కరిలో నివసించు దైవత్వాన్ని సూచిస్తుంది. మాహామంత్రమైన ‘అహం బ్రహ్మాస్మి’ (బృహదారణ్యక ఉపనిషత్తు) ఈ సందేశాన్ని ధృవీకరిస్తుంది. భగవంతుని తమలో అనుభూతి చెందు వారు, భగవంతునియొక్క ప్రతిరూపములే. అలాంటి వారు అన్ని కాలాలలోనూ ఈ దేశంలో ఏదో ఒక భాగంలో ఎల్లప్పుడూ నివసిస్తూనే ఉన్నారు.

## దేవాలయాలు

ఇక్కడ, నేను దేవాలయాల గురించి మరింత చెప్పాలి. దేవాలయ వాతావరణంలోనే నేను సందేశాన్ని, సందేశానికి ఆధారాలను మరియు సందేశం యొక్క తాత్పర్యాన్ని పొందగలిగాను. దానివల్లనే దేవాలయాలపై మరింత అధ్యయనం చేయగలిగాను.

సాధారణంగా, పుణ్యక్షేత్రాలు భగవంతుని పట్ల విశ్వాసాన్ని మరియు భక్తిని పెంపొందిస్తాయి. దీనికి అదనంగా, దేవాలయాలు వ్యక్తుల వాస్తవ గుర్తింపును తెలుపుతాయి - స్వయం లేదా ఆత్మ. దేవాలయాలనేవి భగవంతునికి మరియు మానవునికి ప్రత్యక్ష అనుసంధానములు. దేవాలయాలు ఆగమశాస్త్రానుసారం నిర్మించబడి ఉంటాయి, ఇవి భగవంతుడు అన్నింటా కొలువై ఉంటాడనే సత్యాన్ని బోధిస్తాయి. దేవాలయాలు, మానవ శరీర జీవక్రియను పోలి ఉంటాయి. ప్రహారాలు లేదా దేవాలయలా వెలుపలి గోడలు, మన కోశములా ఉంటాయి.. ఆగమశాస్త్రం (దేవాలయాల నిర్మాణ శాస్త్రం) ప్రకారం, గరిష్ఠంగా ఏడు ప్రహారాలు (ఉల్లేఖనం: వైష్ణవ ఆగమ యొక్క వైఖాంశము) గా ఉండవచ్చు. ఇది ప్రతిఒక్కరూ కలిగి ఉన్న ఏడు శరీరాలను సూచిస్తుంది - భౌతిక, ప్రాణమయ, మానసిక, శాస్త్రీయ లేదా తార్కిక, ఖగోళ, స్వార్థపూరిత మరియు ఆనందమయ శరీరాలు. ఈ శరీరాలు ప్రతి మానవుడు కలిగి ఉన్న ఏడు ఖగోళ కేంద్రాలతో సంబంధం కలిగి ఉంటాయి. ఉదాహరణకు, మూలాధార చక్రం అనేది భౌతిక శరీరానికి సంబంధించినది. ఏడు చక్రాల మరియు శరీరాల అధ్యయనం అనేది చాలా విభిన్నమైనది మరియు అనంతమైనది.

రాజగోపురం లేదా ముఖ ద్వారం వద్ద గోపురం అనేది శరీరం యొక్క పాదమని చెప్పబడుతుంది - కిరీటమనేది ఆత్మ లేక భగవంతుడు ఉండు దేవాలయంలోని ప్రధాన భాగం లేక మూలగ్రహంగా చెప్పబడుతుంది. గోపురం యొక్క పైభాగాలు, భగవంతుని పురాణాలను ప్రదర్శిస్తాయి.అవి కళాత్మకంగా మరియు అందంగా ఉంటాయి. ఆ శిల్పాలు, భగవంతుని సృష్టి, స్థితి మరియు లయల వంటివి మరియు దయను పంచడాలను ప్రదర్శిస్తాయి. మూలగ్రహ ముందు నిలిచిన కొడిమారం లేదా చెక్క స్తంభము, మన శరీరం యొక్క ఆధ్యాత్మిక వెన్నుపూసను సూచిస్తుంది. ముఖ్యమైన సందర్భాలలో ఈ స్తంభంపై జండా ఎగురవేయబడుతుంది. అది మన వెన్నుపూస గుండా మన కుండలిని దైవిక శక్తిని పైకి తీసుకెళ్ళడాన్ని పోలి ఉంటుంది. బలిపీఠం అనేది కొడిమారం ముందు ఉంటుంది. ఇది మంచి మరియు చెడు చర్యల ఫలితాలన్నింటినీ త్యజించాల్సిన స్థలము. అలాంటి త్యాగం, ఒక వ్యక్తి యొక్క దైవిక శక్తిని తన వెన్నుపూస పైభాగానికి చేర్చి, అక్కడి ను ండి మనస్సు నియంత్రణ ద్వారా నుదురు మధ్యభాగాన్ని చేరుటను సంకేతిస్తుంది. మూలగ్రహ లోని ఆత్మ లేదా భగవంతుడు మాత్రమే దీనికి సాక్షీభూతుడు. అంత:భగవంతుని ఆకారం, లోతైన ఆధ్యాత్మిక అర్థాలను వెల్లడిస్తుంది. ఇది దేవాలయం ఉద్దేశమైనా కూడా, భగవంతుని స్వరూపం నిశ్చలంగా ఉంటుంది. దీనివలన ఆత్మ లేక పరమాత్మ, సృష్టికి మూలమైనా కూడా ఎల్లవేళలా తటస్థంగానే ఉంటుందనే సత్యం గోచరిస్తుంది. ఈ సామాన్య సరళికి

మినహాయింపుగా, కొన్నిసార్లు తన అద్భుతాలతో భగవంతుడు తన ఉనికిని చాటుతాడు. అది మరేమీకాదు, భగవంతుని శక్తే.

చాలా దేవాలయాలలో బాహ్య గోడలు తక్కువ సంఖ్యలో ఉంటాయి. ఇక్కడ, కేవలం సూక్ష్మ శరీరాలు పరిగణించబడతాయి. ఆగమాలను అనుసరించిన అన్ని దేవాలాయాలు, భగవంతుడు ఆత్మ రూపంలో మానవులలో నివసిస్తాడని తెలుపుతాయి. ఇది సంక్లిష్టంగా కనబడవచ్చు. కానీ ఆగమాల యొక్క ఉద్దేశం అనేది ప్రతి ఒక్కరికీ తమలో దైవత్వం ఉందని, దేవాలయాల నిర్మాణాలు మరియు క్రతువుల ద్వారా జ్ఞప్తికి తెస్తాయి. దేవాలయాల ఆకృతి మరియు వ్యక్తిగతంగా మరియు అవ్యక్తిగతంగా నిర్వహించబడు దైవ సంబంధ కార్యక్రమాలు, వారివారి జ్ఞానము మరియు భక్తి ద్వారా వారి శరీరాలను స్వచ్ఛంగా ఉంచుటకు చేయబడతాయి. దేవాలయ నిర్మాణం అనేది ఒక విస్తృతమైన విషయము; మనకు 200 ఆగమాలు, శివం, వైష్ణవం మరియు శాక్తేయం లకు సంబంధించిన వివిధ రకాల దేవాలయ నిర్మాణాలు ఉన్నాయి.

కొన్ని వివాదాస్పదమైన జంతుబలుల వంటి క్రతువులు కొన్ని దేవాలయాలలో జరుపబడతాయి. వాస్తవంగా, ప్రతి మతంలోనూ వివిధ రకాలుగా ఈ జంతుబలులు నిర్వహించడం ఉన్నాయి. మతాగ్ అనే జంతుబలి, ఆర్మేనియన్ చర్చ్ లో సర్వసాధారణం. ఈ సాంప్రదాయం, పూర్వ-క్రైస్తవ క్రైస్తవమతేతర క్రతువులకు ఆధారమని విశ్వసించబడింది. ధనవంతులైన మహమ్మదీయులు ఈద్ ఉల్-అధా (త్యాగం యొక్క పండుగ) సమయంలో అతిపెద్ద పాలిచ్చు జంతువులను బలిచేస్తారు, ఇది హజ్ యాత్ర (మక్కా యాత్ర) సమయంలో జరుపుతారు. హిందూమతంలో, ఇలాంటి అభ్యాసాలు శాక్తేయం లేదా స్థానిక ఆదివాసి సాంప్రదాయాలలో ఉన్నాయి. మధ్యయుగంలో ఉద్భవించిన శ్రేష్ఠమైన హిందూమతం జంతుబలులను నిషేధించింది, మరియు అహింస (హింస కానిది) అనే సిద్ధాంతంపై ఆధారంగా మాంసనివేదనను నిషేధించింది. ఆధునిక హిందువులలో జంతుబలులు చాలా అరుదుగా ఉంటాయి మరియు చాలమందికి ఈ పద్ధతి రుచించదు. నేను కూడా వారికే మద్దతునిస్తాను. భారతదేశంలో తమ మూలాలను కలిగిన ఇతర మతాలయిన బౌద్ధమతం, జైనమతం మరియు సిక్కుమతాలు జంతుబలులకు పూర్తిగా వ్యతిరేకం.

దేవాలయాలు తమ ఆధ్యాత్మిక అంశాలకు అదనంగా బహుముఖ పాత్రలను పోషిస్తాయి. దేవాలయాలు సమాజిక-ఆర్థిక-సాంస్కృతిక కేంద్రాలు. నేను వాటి ప్రధాన పాత్ర గురించి ఇక్కడ మాట్లాడుచున్నాను. ఈ ప్రధాన పాత్ర గురించి ప్రజలకు ఎంతవరకు తెలుసనేది ఒక ప్రశ్న.

ఇది స్వామి శివానంద సరస్వతి యొక్క బోధనలనుండి చెప్పబడింది: “ఆగమాలు అనేవి వేదాంత గ్రంథములు మరియు దైవ ప్రార్థన యొక్క ఆచరణాత్మక పుస్తకాలు ఉన్నాయి. వాటిలో తంత్రాలు, మంత్రాలు మరియు యంత్రాలు ఉన్నాయి. ఈ పురాణ గ్రంథాలు భగవంతుని యొక్క బాహ్య ప్రార్థనలను వివరిస్తాయి. డెబ్బై-ఏడు ఆగమాలన్నీ (స్వామీజీ అత్యంత అధీకృత ఆగమాలను సూచిస్తూండవచ్చు) **(i)** జ్ఞానం, (ii) యోగా లేక ఏకాగ్రత, **(iii)**

క్రియ లేదా పని, **(iv)** చర్య లేదా చేయడం లపై బోధనలు ఉన్నాయి. అవి అస్తిత్వం విశ్వోద్భవం, మోక్షం, భక్తి, ధ్యానం, మంత్రాలు, మార్మిక రేఖాచిత్రాలు, రక్షలు మరియు జపాలు, ఆలయ భవన్ నిర్మాణం, చిత్రం-తయారీ, దేశీయ ఆచారాలు, సామాజిక నియమాలు మరియు ప్రజా ఉత్సవాలు యొక్క వేదాంతం గురించిన సమగ్ర వివరాలు అందిస్తాయి."

ఆగమాలు, భక్తి మరియు జ్ఞానం యొక్క ఖచ్చితమైన కలయికతో ఆలయ ఆరాధన తీసుకువచ్చాయి. అవి కళాత్మకంగానూ మరియు అంతే సమానంగా శాస్త్రీయంగానూ ఉన్నాయి. దేవాలయ ఆరాధన ద్వంద్వ ప్రవృత్తికి సహకారం అందిస్తున్నట్లుగా కనబడినాకూడా, అది ఒక నిరాకార రూపానికి దారితీస్తుంది. శ్రీ ఆది శంకరాచార్య వంటి అద్వైత యోగులు కూడా దేవాలయ ఆరాధనకు మద్దతునిచ్చారు. భక్తి యొక్క చరమాంకము అనేది భగవంతునిలో ఐక్యం కావడమే. ఇది అద్వైతానికి దారితీస్తుంది. ఆండాల్ నచియార్, తిరు జ్ఞాన సంబంధార్ మరియు మాణిక వాసగార్ లు వారి చరిత్ర ద్వారా ఈ సత్యాన్ని చెప్పారు. వారందరూ వారు ఆరాధించిన దేవాలయాలలో వారి సశరీరాలను ఐక్యం చేసారు. సశరీరాలు, అశరీరాలుగా మారాయి. ఇది కేవలం నిర్మాణాలు మరియు చిహ్నాలు తీసుకొచ్చిన ఈ అనుభవైక్యం కాదు. **It is the devotio. , fervor a. d wisdom of the devotees that bri. g the realizatio. .** ఈ భక్తి మరియు జ్ఞానాలను జొప్పించే ప్రధాన మూలాలలో దేవాలయాలు ఒకభాగంగా ఉన్నాయి. దేవాలయారాధన అనేది ఆధ్యాత్మికతలో ప్రాథమిక ఉపాధ్యాయునిగా చెప్పబడినా; అది మోక్షసాధన వరకు మరియు ఆపైకూడా మనతోనే వస్తుంది. అందువలన శ్రీ శంకరాచార్య, శ్రీ రామానుజాచర్య,శ్రీ రామకృష్ణ పరమహంస మరియు ఎందరో నయన్మార్ల వంటి సత్యశోధక యోగులు వారి భౌతిక శరీరాలున్నంతవరకు దేవాలయాలను ఆరాధించారు. దేవాలయాలు జ్ఞానాన్ని మరియు భక్తిని మనలోనికి జొప్పించడానికి రూపొందించబడినా కూడా, దేవాలయాలలోని భక్తి అంశము అనేది సామాన్యులలో అతి ప్రధానమైన పాత్రను పోషిస్తుంది. భక్తి అంటే నేనేమి చెప్పదలచుకున్నానంటే అది భగవంతునిపై మరియు భగవంతునికొరకు భక్తి. అది సత్యం కొరకు తీవ్రమైన అన్వేషణ. ఎవరైనా దేనికోసమైనా భగవంతుని అల్పంగా ప్రార్థన చేస్తే అది పలుచబడిన భక్తి అవుతుంది. సామాన్యులు ఏడు పలుచబడిన శరీరాలతో ఉంటారు కాబట్టి, వారికి కేవలం పలుచబడిన భక్తి ఉంటుంది. వారు దేవాలయాలను లేక ఇతర మతపరమైన స్థలాలను నిజయతీతో ఆరాధిస్తే, వారు కూడా వారి శరీరాలను స్వచ్ఛతతో నింపి, తిరిగి స్వస్థానానికి చేరుకోవచ్చు. దేవాలయాలను నిర్వహించుటకు ఇదియే కారణము. కానీ ఆచరణాత్మకంగా మాట్లాడినప్పుడు, ప్రజలు తమకు అవసరమైన క్రతువులను గుడ్డిగా చేస్తారు, అది కూడా ఇహపరమైన కారణాల కొరకు - వారికి ప్రధాన అంశం పట్ల అవగాహనే ఉండదు. 1% కంటే తక్కువమంది, కేవలం భగవంతుని పొందడానికే చూస్తారు మరియు దేవాలయాలను సరియైన పద్ధతిలో ఆరాధించుటకు ప్రయత్నం చేస్తారు.

భగవంతుని పొందుట అనే పద్ధతి అన్ని మతాలలోనూ తప్పనిసరిగా ఉంది. భగవంతునిపై కేంద్రీకరించుటకు ఒక స్థలం అంటూ ఉండాలి. లోపలివైపున ఒక రాతి విగ్రహం ఉండవచ్చు

లేక ఉండకపోవచ్చు; బదులుగా కొన్నిచోట్ల చెక్కతోటి శిలువ ఉండవచ్చు; కొన్ని చోట్ల మోక్షంపొందిన ఆత్మల చిత్రాలు లేక మోక్ష ంపొందిన వారి పుస్తకాలు ఉండవచ్చు. కొంతమందికి వారి 'దేవాలయం' ఖాళీగా ఉండవచ్చు. ఇతర మతాల చిహ్నాలను తప్పుపట్టువారు కూడా, ఒక ప్రత్యేక స్థలంలో, ఒక ప్రత్యేక దిశలో, ఒక ప్రత్యేక సమయంలో లేదా రోజులో, కొన్ని ప్రత్యేక చర్యల ద్వారా (ఆధ్యాత్మిక ఆరాధనలు) మరింత భక్తిని అనుభూతి చెందగలరని విశ్వసిస్తారు. అది వేరేది కాదు, చిహ్నాల ఆరాధన.

అంటే దేవాలయాల వంటి మతపరమైన స్థలాలో మాత్రమే భగవంతుని కనుగొనగలమని అర్థం కాదు. భగవంతు సర్వవ్యాపి. బాహ్యా సహాయం అక్కరలేని వారు కూడా భగవంతుని ఆరాధించవచ్చు. కానీ, భగవంతుని అంతర్గతంగా చూడగలుగు వారు, భగవంతుని బాహ్యాపద్ధతులలో చూడగోరువారిపై అనుచిత వ్యాఖ్యలు చేయరాదు. వాస్తవమేమిటంటే, దాదాపు ప్రజలందరూ వారివారి జీవితాలలో ఇప్పుడో అప్పుడో ఆరాధన యొక్క బాహ్యా పద్ధతులపై ఆధారపడి ఉంటారు. దైవాంశాల యొక్క ఆధ్యాత్మిక శక్తితో పూరకాలయిన ఈ మతపర స్థలాలు, అంతరాంతరాళను తాకగలిగే భక్తిపూర్వక ప్రకంపలను ఉద్భవింపజేస్తాయి.

"భగవంతుడు మన భూమిపైనే ఉన్నాడు" అనే వార్త రెండురకాల అర్థం ఇస్తుంది. అది ఒక వ్యక్తి భగవంతుని అంతర్గతంగా చూడుట. ఇది శాంతి, ప్రేమ మరియు ఆనందం ఉండు స్థలంగా కూడా చెప్పవచ్చు. భగవంతుని కనుగొన్నవారిని ఆ భూమి కలిగి ఉంటే మాత్రమే ఇవి ఉంటాయి. .

భారతదేశంలో మూలాలను కలిగిన యోగులు, ప్రపంచానికి ఇలా చెప్పారు: 'మీరే భగవంతుడు. మీలోనే అన్నీ ఉన్నాయి. గురువు దయ నుండి మరియు మీ సాధన (స్వీయ ప్రయత్నం) నుండి మిమ్మల్ని మీరు తెలుసుకోండి. మానవులందరూ పరమానందమంతా మీలోపలే ఉంచుకొని, వెలుపలి తాత్కాలిక విషయాలలో ఆనందాన్ని చూసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఏ ప్రపంచంలోనైనా ఆత్మను గురించి తెలుసుకోవడం తప్ప మిగిలినదేమీ లేనేలేదు.'

భగవంతుడు మన భూమిలోనే ఉన్నా, అంటే మనలోపలే ఉన్నా, మనకు ఆయన ఎలా ఉంటాడో అంత సులభంగా తెలియదు. కారణమేమిటంటే మన చైతన్యమంతా బాహ్యాకోరికల పట్ల నిరంతరమూ లాగబడుతూ ఉంటుంది. అందుకే దేవాలయంలోని పద్యం మనకు 'పాపపు ఇంద్రియాలను' తెలుసుకోమని చెప్పింది. మనం ఇది చేయగలిగితే, మనం కూడా భగవంతుని మనలోనే అనుభూతి చెందవచ్చు. భగవంతుడు మన భూమిలోనే ఉన్నాడు, అంటే మనలోపలే ఉన్నాడు, అనే విషయాన్ని వ్యాపింపజేయడమే నా విధి. ఇక్కడ యోగానంద గారి వాక్యాలను చెప్పడం సరియైనది:

'ఆత్మ శోధన అంటే భగవంతుని సర్వవ్యాపకాన్ని మన శరీరం, మనసు మరియు ఆత్మలతో తెలుసుకోవడం; అది మనవద్దకు రావాలని మనం ప్రార్థన చేయము, మనం అన్ని వేళలా దానికి దగ్గరగా ఉండమని కాదు, కానీ భగవంతుని సర్వవ్యాపకం అంటే మన ఉనికే; మనం

కేవలం ప్రస్తుతం మరియు శాశ్వతంగా ఆయన లో భాగంగానే ఉంటాము. మనం చేయవలసినదంతా, మనగురించి తెలుసుకోవడాన్ని మెరుగుపరచుకోవడమే.'

## మతముల ఉద్దేశం

రామకృష్ణ పరమహంస గారు భగవంతునికి నిర్వచనం ఇవ్వుటకు ప్రయత్నించువారి కొరకు ఒక కథను చెబుతారు. నాలుగు పక్షులు ఒక ఏనుగు ఆకారాన్ని నిర్వచించుటకు ప్రయత్నించాయి. మొదటిది ఏనుగు కాలును తాకి, ఏనుగు ఒక స్తంభములాగా ఉందని చెప్పింది. రెండవది దాని తోకను తాకి, ఏనుగు ఒక తాడువంటిదని చెప్పింది. మూడవది దాని తొండాన్ని తాకి అది ఒక సాగే తాడు అనింది. నాలుగవది దాని పెద్ద పొట్టను తాకి, మిత్రులందరి వ్యాఖ్యలను తిరస్కరించింది. అది ఇలా చెప్పింది: "మూర్ఖులారా, ఏనుగు అనేది ఒక పెద్ద కుండ".

భగవంతుని నిర్వచించువారిది కూడా ఇదే పరిస్థితే. ఎందుకంటే భగవంతుడు అనిర్వచనీయుడు, భగవంతుడు అనుభూతిని చెందాల్సినవాడు. అంధులు సత్యములైనా కూడా, వారు వాస్తవంగా అనంతం యొక్క ఒక భాగాన్ని మాత్రమే చూడగలరు. కాబట్టి, అనంతానికి ఒక పరిమితమైన నిర్వచనాన్ని ఇవ్వబోవడం తెలివితక్కువ తనం. అది ఒక అంధుడు ఒక వస్తువును వివరించడమే అవుతుంది. మనం భగవంతుని చూడడానికి అంత:చక్షువులు కావాలి. ఆయనను కనుగొనిన వారు, తాము ఎవరోకాదు, తాము నిర్వచిస్తున్న మరియు శోధిస్తున్న ఆ ఏనుగేనని తెలుసుకుంటారు. భగవంతుడు మన భూమిలోనే ఉన్నాడంటే ఆయన ప్రతిఒక్కరిలోనూ ఉన్నాడని అర్థం.

ఆత్మశోధననే భగవంతుని శోధన. సద్గురు ఆదిశంకారాచార్య, ఆత్మ కూడా పరమాత్మ లక్షణాలనే కలిగి ఉంటుందని చెప్పారు. రెండు లేవు, కేవలం ఒకటే. ఆత్మ శోధన లేకుండా దైవ శోధన ఉండదు. ఆత్మను కనుగొన్న వారు అంటే ఆయన భగవంతుని కూడా కనుగొన్నట్లేనన్నమాట.

మనం బాహ్య భూమి పరిధిల పట్ల ఎంతో జాగ్రత్త వహిస్తాము, కానీ మనలోని భూమిని సంరక్షించుటలో విఫలమవుతాము. మనం మన శత్రువులైన వ్యామోగం, అహంభావం, అసూయ లను - మన భూమి యొక్క దేవాలయాలను ఆక్రమించుటకు మరియు వెలుపల పోరాడడానికి అనుమతిస్తాము. అదే పౌరుషం మరియు ధైర్యంతో మన అంతర్గత శత్రువులను ఎదుర్కొన్నప్పుడే మనం మన భౌతికతను సంరక్షించుకున్నట్లు, మరియు అప్పుడే మనం భగవంతుడు మనలోపలే ఉన్నాడని తెలుసుకోగలం. మన అంతర్గత శత్రువులను పారద్రోలు ప్రయత్నం చేయునప్పుడు, మనం ఇతరుల పరిధులను నిర్లక్ష్యం చేయడం లేదా బాధించడం చేయకూడదు. ఆయన ప్రతి ఒక్కరి హృదయంలోనూ ఉన్నారు. బాహ్య వాతావరణం మరియు అంతర్గత వాతావరణం, రెండూ భగవంతుని ఉనికిని ప్రదర్శిస్తాయి.

స్వామి వివేకానంద, ఈ ప్రపంచం మరియు మనం వేరువేరు కాదు మరియు ఎవరైనా వీటిమధ్య కొద్దిపాటి తేడాను అనుభూతి చెందినా కూడా వారు నరకాన్ని చూస్తారు. ముందుకు

వెళ్ళండి. ఆయనను మీరు తప్పక కనుగొనగలరు. కానీ మీ మార్గంలో ఎవరినీ బాధపెట్టకండి, అని చెప్పారు. స్వామి వివేకానంద ఇలా చెప్పారు.

ఎవరినైనా బాధపెట్టడం - అంటే కేవలం భౌతికంగా లేక మానసికంగానే బాధపెట్టడం కాదు, కానీ ఆధ్యాత్మికంగా కూడా అని అర్థం. ఇతరుల ఆధ్యాత్మిక విశ్వాసాన్ని హీనంగా చూడకండి.

ఆది శంకరాచార్య గారి ప్రకారం, మూడు విషయాలను పొందడం చాలా కష్టం. 1. మానవజన్మ, 2. వాస్తవం తెలుసుకోవడమనే కోరిక మరియు 3. ఆత్మశోధనలో సహాయపడడానికి సద్గురువు (సత్యం గురించి తెలిసిన ఆధ్యాత్మిక గురువు) యొక్క మార్గదర్శనం. రెండవ అమూల్యమైన అంశం, అంటే వాస్తవాన్ని తెలుసుకోవాలనే కోరికను పొందిన మానవులు కూడా, వారి ఆధ్యాత్మిక గురువును కనుగొనడానికి ఎన్నో వ్యయప్రయాసలు పడాలి. మనకు అలాంటి గుర్తువులు కొంతమంది ఉన్నారు మరియు వారి అమూల్యమైన మార్గదర్శనం కూడా ఉంది. సద్గురువు అంటే ఎవరోకాదు భగవంతుడే అని చెప్పబడింది. కాబట్టి, ఇద్దరు సద్గురువులు ఉ ండరు. ఒకే వార్తను వివిధ రకాల భాషలలో పొందగలరు కదా. పదాలు వేరు కావచ్చు, స్వరాలు వేరుకావచ్చు, వాక్యాల నిర్మాణాలు వేరు కావచ్చు. కానీ అన్నింటి సందేశం ఒకటే. అలాగే నిజమైన గురువు అందరికీ ఒకరే మరియు ఆయన, మన నిశిత దృష్టి మరియు తార్కిక శక్తి రూపంలో మనలోనే ఉన్నారు. ఆత్మపైన ఉన్న అన్ని అవరోధాలను ఆయన తొలగించి, ప్రేమ మరియు జ్ఞాన చక్షువులను తెరిపిస్తారు. వారి వారి సామర్థ్యం మరియు ప్రమాణాలను బట్టి, ఆయన ప్రామాణిక మార్గాలలో దేనినైనా సూచిస్తారు. ఈ మార్గాలన్నీ మూడు అవరోధాలను తొలగించుటకు సహాయపడతాయి: భ్రమ ప్రభావం, గతం మరియు వర్తమాన చర్యల ప్రభావంమరియు చంచలమైన మనస్సు. అభిలాషులు చేతనత్వాన్ని పొందుట అనేది వారి వారి కోరిక తీవ్రతను బట్టి మరియు భవంతునిపై వారివారి ధ్యానాన్ని బట్టి వ్యక్తివ్యక్తికి మారుతూ ఉంటుంది. ఒకరు భగవంతుని భూమిలో నివసిస్తున్నారని భావిస్తారు (సలోకం). ఒకరు భగవంతుని భూమిలో నివస్తిస్తూ ఆయన సన్నిధానంలో ఉన్నారని భావిస్తారు (సమీపం). మరొకరు భగవంతుని భూమిలో నివసిస్తూ భగవంతుని లక్షణాలనే కలిగి ఉంటారని భావిస్తారు (సరూపం). ఇంకొకరు భగవంతుని భూమిలో ఉన్నారని భావిస్తారు మరియు వారే భగవంతుడని భావిస్తారు (సాయుజ్యం). అలా, మనమంతా భగవంతుని భూమిలోనే నివసిస్తాము. ఆయన గురించి మనకు ఎంతవరకు తెలుసనేది మన ఆసక్తి మరియు ప్రయత్నాలను బట్టి ఉంటుంది. ఎవరైతే ఎక్కువ ఆసక్తిని కలిగి ఉంటారో వారు ఆయనకు దగ్గరవుతారు మరియు జీవితం యొక్క రహస్యాన్ని గెలువగలరు. ఆసక్తి లేనివారు, వస్తారు మరియు అజ్ఞానాంధకారంలో బుడగలలాగా వెళ్ళిపోతారు. వారు కూడా ప్రకాశంలోనే ఉంటారు కానీ వారి అజ్ఞానం వలన చాలా దూరంగా ఉంటారు.

అద్వైత సిద్ధాంతము, భూమి మరియు భగవంతుడు, ప్రపంచం మరియు దాని సృష్టికర్త అనేవి రెండు వేరువేరు విషయాలు కాదని చెబుతుంది - అవి రెండుగా లేవు; కేవలం ఒక విషయమే ఉంది మరియు ఆ ఒక్కటీ భగవంతుడే. అందరూ ఒక్కటే మరియు ఒక్కొక్కరు వారి

స్వభావంగురించి ఈ మూల సత్యాన్ని కనుగొనుటకు కష్టపడుతూ ఉంటారు. మనమంతా మన మూలం నుండి ఎంతో దూరంలో చిక్కుకున్నాము మరియు ఆ ఖాళీని పూరించుటకు ప్రయత్నిస్తున్నాము.

భగవంతుడు ప్రతి ఒక్కరిలోనూ ఉన్నాడు. ఆయన ఎన్నోరూపాలలో ఉన్నప్పటికీ, ఆయన ఒక్కడే మరియు ప్రతిఒక్క చోటా ఉన్నాడు. అయినా, మనం భగవంతునినుండి 'వేరుగా' ఉన్నట్లుగా భావిస్తున్నాము. మనకు మరియు భగవంతునికి ఉన్న ఈ ఖాళీని పూరించడం ఎలాగ? అందుకే మనకు మతాలు ఉన్నాయి! మతమనేది మానవునికి మరియు మాధవునికి మధ్య గల తప్పిపోయిన అనుసంధానాన్ని ఏర్పరుస్తుంది. కొన్ని మతాలు దానిని భగవంతునికి సమర్పించుకోవడమని, కొన్ని మతాలు దానిని అనంతానంతుని ప్రేమించడం అని అంటాయి, కొన్ని మతాలు అవ్యక్త రూపంలో ఐక్యం కావడమని పిలుస్తాయి. కొన్ని మతాలు భగవంతుని గురించి మాటలాడవు - అంతిమ లక్ష్యం, కానీ ఆ మార్గంగురించి మాట్లాడతాయి. నా మతం అనేది భగవంతునిలో ఐక్యం కావడం - భగవంతుడిలా ఉండడం మరియు భగవంతుడుగా కావడం. నా మతం గురించి నేను కొద్దిగా చెప్పదలచుకున్నాను. అది నాలుగు ప్రామాణిక మార్గాలను కలిగి ఉంది: ఒకటి పనిచేయువాని కొరకు - ఎవరైతే పనిచేయాలనుకుంటారో వారికి మరియు ఫలితాలగురించి పట్టించుకోనివారికి, మరొకటి భావోద్వేగ స్వభావం కొరకు - ప్రతి ఒక్కదానిని ప్రేమించి, నిర్వచనాలు మరియు సిద్ధాంతాల గురించి పట్టించుకోనివారికి, మూడవది తత్వవేత్త కొరకు మరియు నాలుగవది నిగూడం కొరకు, ఇది జంతు మరియు మానవ అంతర్గత స్వభావాలను నియంత్రించి, దైవిక చేతనంపై కేంద్రీకరిస్తుంది. కానీ అంతిమ గమ్యం మాత్రం ఒకటే మరియు అది మనలోపల దాగుంది లేదా మనం దానినుండి దాగి ఉన్నాము! మన వాస్తవ స్వభావాన్ని మనకు ఎవరు చూపగలరు? ఇక్కడ సద్గురువు అనేవారు (ఆత్మను తెలుసుకున్నవారు) మన నిజస్వభావాన్ని తెలుసుకొనుటలో సహాయపడతారు. మతం కొరకు మూల ఆవశ్యకత ఏమిటంటే దాని ఏర్పాటుకు అదనంగా కనీసం ఒక ఆత్మను తెలుసుకోవడం లేదా భగవంతుని తెలుసుకోవడం అనేది ఉండాలి. లేదా, అది తప్పకుండా నాశనం అవుతుంది. ఉదాహరణకు, అక్బర్ గారి తీన్ ఇలాహి. రాజైన అక్బర్, ప్రజలలో సామరస్యం ఉండాలని కోరాడు; కానీ ఆయన ఆత్మను తెలుసుకున్న మనిషి కాదు, కాబట్టే ఆయన జీవితం తరువాత ఆయన సిద్ధాంతాలు నిలబడలేకపోయాయి..

ఏదైనా వాస్తవ మతం అనేది పై మార్గాలలో దేనిలోనైనా ఒకదానితో ముడిపడిఉంటుంది. మరియు సామాన్య కారకాలు ఇదివరకే చూసినవి ఇలా ఉన్నాయి, 'నేరపూరిత ఇంద్రియాలను గెలవడం' శరీర మరియు మానసిక చేతనకు ఆవల ఆలోచించడం. ఇది ఒక స్థబ్ధమైన స్థితిగా పరిగణించకూడదు. అది భౌతికంగా ఇంద్రియాలను మూసివేయడంకాదు. మానవుడు సంపూర్ణ హృదయంతో మరియు శక్తితో ఏ మంచిపనికోసమైనా పనిచేయవచ్చు - భౌతిక మరియు మానసిక చేతనంలేకుండానే. మనం ఈ శరీరం మరియు మనసు కంటే ఎక్కువని మనం తెలుసుకోవాలి. ఇది మనసు స్వచ్ఛంగా ఉన్నప్పుడు మాత్రమే సంభవిస్తుంది.

తమిళంలో “మనమధు సెమ్మయనాళ్…” అనే మాటలతో ప్రారంభమయ్యే పాట, మనసు స్వచ్ఛంగా ఉంటే ఎలాంటి మంత్రాలను పఠించనవసరంలేదని చెబుతుంది. మనసు స్వచ్ఛంగా ఉంటే, జీవన శక్తిని పైకి లేవనెత్తాల్సిన అవసరం లేదు. మనసు స్వచ్ఛమైన తరువాత ఎటువంటి చర్య అవసరంలేదు. దానికి ఒక పరావర్తన అర్థం కూడా ఉంది - ఇది వివరణం యొక్క సరియైన మార్గం కాబోలు. మనసు స్వచ్ఛమయ్యేంతవరకు మంత్రాలను పఠించండి. మీ మనస్సు స్వచ్ఛమయ్యేవరకు, మీ జీవన శక్తిని లేవనెత్తండి. మీ మనస్సు స్వచ్ఛమయ్యేవరకు, స్వార్థరహిత కార్యక్రమాలలో మునగండి. ఒకటి కాకుంటే మరొక మార్గంలో ప్రయత్నిస్తూనే ఉండండి మరియు మీ మనస్సును నిశ్చలం చేయడానికి ప్రయత్నించండి. ఈ ఆధ్యాత్మిక ఆకాంక్షే సాధన. పాత్ర అంచులవరకు నూనెను వేస్తూనే ఉండాలి. ఒకసారి పాత్ర నిండి అది పొర్లిపోతుందో, అప్పుడు ఇక నూనెను పోయనవసరంలేదు. నింపబడిన పాత్ర నిండినదా అని మనం పరీక్షించుకుంటే అది చాలు. కానీ, ఆ పాత్ర మాయలతో నింపబడదు. ప్రతిఒక్కరూ, తమ ప్రయత్నాలతో తమ పాత్రను నింపుకోవాలి. ప్రపంచంలోని తమను తాము తెలుసుకున్న మానవులంతా ఎన్నో జన్మలద్వారా దీనిని నింపగలిగారు.

సామాన్య మానవుల పాత్రలలో ఎన్నో రంధ్రాలుంటాయి - మోహము, దురాశ, అలక్ష్యం మరియు అలాంటివే. కాబట్టి, వారు నింపడానికి ఎంత కష్టపడినా కూడా వారి పాత్ర ఏదో ఒకరంధ్రం ద్వారా ఖాళీ అవుతుంది. కానీ, వారు నిజాయతీ మరియు నమ్మకంతో ప్రయత్నించడం కొనసాగిస్తే, వారి రంధ్రాలను మూయుటకు మరియు సంపూర్ణంగా ఉండుటకు భగవంతుడు సహాయపడతాడు.

ఇది మరొక పద్ధతిలో కూడా చెప్పవచ్చు. మీ ఆధ్యాత్మిక సాధన ద్వారా మీ పాత్రను ఖాళీచేసుకోండి. ఆపాత్ర అనేక వ్యర్థాలచే నింపబడి ఉంది. పాత్రలో మోహం మరియు దురాశ వంటి ధూళులను నింపడానికి గట్టిగా ప్రయత్నిస్తాడు. నిజాయతీ ప్రయత్నాలు, అన్నింటినీ మించి భగవంతుని దయ అనేది ఈ ధూళులను పూర్తిగా తొలగించుటకు అవసరమవుతుంది. మానవుడు భగవంతుని సామ్రాజ్యంలోనికి కేవలం భగవంతుని దయతోనే ప్రవేశించగలడు. ఎవరైతే వారికి వారే సహాయం చేసుకోగలుగుతారో వారికి భగవంతుడు సహాయపడతాడు. భగవంతుని వైపు చేతులను పైకి చాచిన వారిని భగవంతుడు పైకి లాగుతాడు. అలాగ, స్వచ్ఛమైన మనసును సాధించుట ద్వారా భగవంతుని దయనను పొందుటకు మానవుని యొక్క ప్రధాన లక్ష్యం సాధనను అభ్యసించడమే, దీనితో తనలోనే అంతర్గతంగ సత్యమనే కాంతిని నిలుపుకోగలడు. ఇదే జీవితం యొక్క మూల ఉద్దేశం.

మనసు స్వచ్ఛంకావడమనేది ఎన్నో పద్ధతుల ద్వారా కలుగుతుంది. ఒకరు చర్యలను చేయుటలో మునిగిపోవచ్చు; మరొకరు చర్యలు చేయకుండా నిలిపివేయవచ్చు; ఇంకొకరు భక్తితో ప్రార్థన చేయవచ్చు; మరొకరు యోగాభ్యాసాలతో మరియు ధ్యానంతో ఇంద్రియాలను నిగ్రహించవచ్చు. కానీ ఉద్దేశం మాత్రం ఒకటే. మనకు స్వచ్ఛమైన మనసు ఉంటే, మనం బాహ్యవిషయాలపై దృష్టిని ఉంచడం ఆపివేస్తే, అప్పుడు ఆత్మ దృష్టి కలుగుతుంది. మనం

ఒక స్థిరమైన మార్గాన్ని అనుసరించమని ఎవరినీ బలవంతం చేయకూడదు, ఎందుకంటే మన ఉనికే స్వేచ్ఛపై ఆధారపడి ఉంది. మనం మన మార్గాలను అవసరాలను ఎంచుకోగల స్వేచ్ఛను పొందియున్నాము. మనం చేయవలసినదంతా మనం తప్పుడు చర్యలను చేపడుతున్నామా అని పరీక్షించుకోవడమే. ఇక్కడ మార్టిన్ లూథర్ కింగ్ మాటలను ఇక్కడ చెప్పుకోవడం సమంజసమని నేననుకుంటాను. "మీరు ఎగరలేకపోతే, పరిగెత్తండి, మీరు పరిగెత్తలేకపోతే, నడవండి, మీరు నడవలేకపోతే, దోగాడండి, కానీ మీరు ఏమిచేసినా కూడా, మీరు ముందుకు వెళుతూనే ఉండాలి." ముందుకువెళ్ళడం అనేది - ఇక్కడ ఆత్మశోధనలో పురోగతిని సూచిస్తుంది.

మతాలను అనుసరించువారు ఒకరితో ఒకరు విభేదిస్తారు మరియు వారు మాత్రమే సరియైన వారని చెబుతారు. మతమనేది వ్యక్తిగత స్వభావాన్ని కలిగి ఉంటుంది. అది మానవులు తమ మనస్సులను స్వయంగా శుద్ధిచేసుకొను ఎంపికలను అందిస్తుంది. ఒకరి మతానికి మరికొన్ని జోడించడం ద్వారా అమూల్యమైన సమయాన్ని వృథాచేసుకోవడానికి బదులుగా, దానిలో లీనమవడానికి కృషిచేయాలి. అత్యంత జనసమృద్ధి కలిగిన సమావేశాలలో కేవలం పాల్గొనడం మాత్రమే సంపూర్ణత్వాన్ని ఇవ్వదు; దైవ సంబంధ వేదాలను చదవడం మాత్రాన మోక్షం లభించదు, ఆ పాఠాలను "ఆకళింపు" చేసుకుంటే తప్ప మరియు నేర్చుకున్నదానిని ఆచరణలో పెట్టుటకు "ముందుకు కొనసాగితే" తప్ప మోక్షం లభించదు.

మానవులు నిజంగా మారాలనుకుంటే, అతనికి ఇవ్వబడిన తాళం చెవిని ఉపయోగించాలి. ఆ తాళంచెవి, అంటే మతం లేదా మార్గము అనేది వారి వ్యక్తిగతం. తాళం చెవిని గ్రహించడం లేదా దాని గురించి వాదించడం వలన ఎలాంటి లాభంలేదు. తాళంచెవి యొక్క సరియైన ఉపయోగం ద్వారా, తన అంతరాత్మను శోధించుకుని నూతన చేతనాల దరికి వెళ్ళవచ్చు. ఒకవేళ అతను తాళంచెవిని ఉపయోగించకుంటే లేదా తన అజ్ఞానము మరియు నిజాయతీలేనితనంతో ఆ తాళంచెవిని నాశనం చేస్తే, అప్పుడు సమస్య తనతోనే ఉన్నట్లన్నమాట తాళంచెవితో కాదు. కాబట్టి, తనను తాను మార్చుకోవాలని సిద్ధపడకపోతే, అతను మతాలను తిడుతూ, తాళం చెవులను మారుస్తూ పోతాడు. భగవంతుడు ప్రతిఒక్కరినీ వారికి సరిపోయే సరియైన తాళం ఇచ్చి పంపుతాడు. మనం మన గమ్యంకొరకు పనిచేయాలి మరియు మన ఆత్మశోధన కొరకు మనకు ఇవ్వబడిన సరియైన తాళంచెవులను ఉపయోగించాలి. అనుభవైక్యం కావాలని ఆకాంక్ష ఉంటే తప్ప మరియు నిజాయతీగా తనను తాను సిద్ధపరచుకుంటే తప్ప, ఏ మతము సహాయపడలేదు. తాళం చెవుల (మతములు) గురించి ధ్యానం చేయడం మాత్రమే సహాయపడవు, ఆత్మ లేదా భగవంతుని అనుభవైక్యం అనే విషయంలో తమకు తాము నిజాయతీగా ఉంటే తప్ప ఇది జరుగదు. ఒకవేళ తనకుతాను నిజాయతీగా లేకపోతే - మెరుగ్గా మారడానికి సిద్ధపడకపోతే - అప్పుడు కేవలం మతాలు మారడం మాత్రం ఎలాంటి సహాయమూ చేయబోదు. ఒకవేళ, ఒకరు కలిగి ఉన్న మతాన్ని ఆమోదించడం ద్వారా ఒక వాస్తవం తెలుసుకోవడం జరుగవచ్చు, అప్పుడు ప్రతి ఒక్కరూ వాస్తవంతెలుసుకున్నవారవుతారు. కానీ అన్ని మతాలలోనూ నేరస్థులున్నారు. కాబట్టి వాస్తవ పరీక్ష మతంతో కాదు, కానీ తనను తాను వాస్తవంగా తెలుసుకోవడంలో చూపించగల శ్రద్ధ

మరియు కృషి. ఒక్కొక్క మతానికి కొన్ని ప్రత్యేక లక్షణాలుంటాయి, ఇవి కొంతమందికి బాగా సరిపోతాయి. కొంతమందికి సరిపోయేవి అందరికీ సరిపోకపోవచ్చు. అన్ని మతములు భగవంతుని/ఆత్మను తెలుసుకోవడానికే దారితీస్తాయి. ఏదైనా మతం ఈ ఉద్దేశాన్ని కలిగి ఉండకపోతే, అది మతమే కాదు. భారతదేశంలో ఎన్నోరకాల సిద్ధాంతాలు కలిగిన మతములు ఉన్నాయి మరియు వివిధ వ్యక్తులకు నిరూపించబడిన మార్గాలు ఉన్నాయి మరియు భగవంతుని/ఆత్మను తెలుసుకోవడమనే ఏకైక లక్ష్యాన్ని కలిగి ఉన్నాయి.

స్వామి వివేకానంద ఇలా చెబుతారు, “మతము అనేది అనుభవైక్యము; అది ఒక ఉపన్యాసం కాదు, బోధకాదు, సిద్ధాంతాలు కావు, అవి ఎంత అందమైనవైనా సరే. అది ఉండడం మరియు మారడమే కానీ, వినడం లేదా గుర్తించడం కాదు; అది విశ్వసించిన విధంగా సంపూర్ణ ఆత్మగా పరిణితి చెందడం. అదే మతమంటే.”

## ఆయనను ఎలా చూడగలము?

వేదాంత ప్రకారం, భగవంతుని చూడడానికి రెండు "నేత్రములు" ఉన్నాయి. ప్రేమ నేత్రము (ప్రేమ చక్షువు) మరియు జ్ఞాన నేత్రము (జ్ఞాన చక్షువు). ప్రేమనేత్రము అనేది తన విజ్ఞానాన్ని చూపుతుంది. జ్ఞాన నేత్రము సహజ సిద్ధ ప్రేమతో వెలుగుతుంది. భగవంతుని పట్ల ప్రేమ మరియు తన స్వానుభవము అనేవి భగవంతుని చూడడానికి అవసరమైనవి. కాబట్టి, బ్రహ్మానుభవ ఉపనిషత్తు ఇలా చెప్పింది, "ఆయనను చూడడానికి జ్ఞాన చక్షువు లేదా ప్రేమ చక్షువు అవసరము."

ప్రేమ కొరకు తృష్ణ మరియు సత్యం కొరకు శోధన అనేవి ఒకేరకమైన స్వీయ సాధనను అందిస్తాయి. జ్ఞానమార్గము మరియు ప్రేమ మార్గము - రెండూ అంతర్గతమైనవే. ఒకవేళ భగవంతుడు మనలోనే ఉంటే, అప్పుడు మనం దేవాలయాలు, చర్చిలు, మసీదులు, గురుద్వారాలు, ధర్మశాలలకు మరియు ఇతర మతపరమైన మరియు ఆధ్యాత్మిక కేంద్రాలకు ఎందుకు వెళ్ళాలి? మనలో అంతర్గంతంగా ఏదైనా సరిగాలేకపోయినప్పుడు, మన స్వంత తప్పుల వలన కలిగిన ఆందోళనలు మరియు భయాలచే శాంతి మరియు ఆనందం కప్పబడి పోయి ఉంటాయి. అలాంటి కాలాలలో, మనం శాంతిని మరియు స్వచ్ఛతను పొందడానికి, బాహ్య అంశాలు తప్ప వేరేవి ఉండవు, అందుకే మనం పవిత్ర స్థలాలను, వ్యక్తులను సందర్శించాలి. మనం ఈ స్థలాల జ్ఞాన, ప్రేమ తరంగాలకు ప్రతిస్పందించగలిగితే మరియు మన హృదయాన్ని తెరువగలిగితే, వాటికి, మన అంతరాళములను పరిశుద్ధం చేయు శక్తి ఉంటుంది. మనం ఆశించిన విధంగా ప్రభావాన్ని మనం పొందలేకపోవచ్చు, ఎందుకంటే ఆ ప్రభావమనేది తరచుగా తెరవెనకే జరుగుతుంది.

అంతర్గతంగా మేల్కొన్నవారికి మాత్రమే బాహ్య సహాయం దొరుకుతుంది. శ్రీ లలితా సహస్రనామం నుండి ఈ శ్లోకం చూడండి: "అంతర్ముఖ సమారాధ్య: బహిర్ముఖ సుదుర్లభభ అంటే - భగవంతుడు అంతర్గత అంశాలను కోరుకుంటాడు; బాహ్య అంశాలు అరుదుగా సహాయపడతాయి". ఇది ఒక విరుద్ధమైన వీక్షణను అందిస్తున్నట్లుగా ఉంది - "బాహ్య అంశాలు అరుదుగా సహాయపడతాయి". ఆధ్యాత్మికంగా అంధులుగా ఉన్నవారికి, బాహ్య అంశాలు ఉపయోగపడవు. వారు బాహ్యంగా ఎలాంటిదీ చూడలేరు ఎందుకంటే వారికి అంతర్గత తకాంతి ఉండదు కాబట్టి. చేతనం పొందినవానికి బాహ్య అంశాలు అవసరం లేదు. వారు అంతర్గతంగా వెలుగొంది ఉంటారు. వారు అదేరకమైన కాంతిని ప్రతిచోటా చూడగలరు; చూడలేనివారు, వారిఎదుట సాక్షాత్తూ భగవంతుడే వచ్చి నిలిచినా కూడా చూడలేరు. అందుకే, బాహ్య ఆరాధనలో మనం రకరకాల అనుభవాలను మరియు అభిప్రాయాలను చూస్తూ ఉంటాము. "అంధుడు" దేనినీ చూడలేడు; స్వల్ప కాంతి కలవారు అదేరీతిలో చూడగలరు; సూర్యునిలాంటి ప్రకాశం కలవారు, సంపూర్ణాంశాన్ని చూడగలరు. అందుకే గాంధీజీ ఇలా చెప్పారు, 'తన ప్రకాశాన్ననుసరించి భగవంతుని చూడగలరు.' కాబట్టి, మనం అన్ని రకాలుగా మన అంతర్గత దృష్టిని అభివృద్ధి పరచుకోవాలి. బాహ్య అంశాలు అంతర్గతం ఆలోచించడానికి సహకరిస్తాయి. ఆకాంక్షదారుడు, బాహ్య అంశాల ఆరాధన యొక్క

అనుభవాన్ని అంతర్గత శాఖలకు విస్తరించలేకపోతే, బాహ్య ఆరాధన వలన ఎలాంటి ఉపయోగం ఉండదు.

'దేహమే దేవాలయంగా చెప్పబడుతుంది. అంతర్గత జీవుడు (ఆత్మ) అనేది శివుడు (భగవంతుడు). నిర్మాల్యమును తొలగించండి (అనవసర అజ్ఞానము) మరియు సోహం అని ప్రార్థించండి (నేను నీవే)- మైత్రేయి ఉపనిషత్తు

భగవంతుడు మన భూమిపైనే ఉన్నాడు - ప్రతి ఒక్కరిలో దైవత్వం ఉందని ఈ సందేశం నొక్కివక్కాణిస్తోంది. ఈ దైవత్వ భూమిలోనికి రావడానికి, స్వచ్ఛమైన మనసు ఉండాలి, దానిపై జ్ఞాన మరియు ప్రేమ చక్షువులు ఉద్భవిస్తాయి.

ఇప్పుడు, నేను ఈ తప్పుగా అర్థంచేసుకోగల పదాలను ఎంతో సమీపంగా చూడగలుగుతున్నాను - ప్రేమ, జ్ఞానము, మతము మరియు భగవంతుడు - అన్నీ సామాన్యమానవుని శక్తికి మరియు ఉనికికి సంబంధించినవి.

"భగవంతుడు మన భూమిపై ఉన్నాడు" అనే వార్తను వ్యాపింపజేయుటకు వెబ్ సైట్ **(putli.org)** రూపొందించబడింది. మానవులు స్వభావరీత్యా దైవత్వాన్ని సంతరించుకుని ఉంటారనే సత్యాన్ని విస్తరించడానికి. ఈ దురభిమాన ప్రపంచంలో, వీక్షకులకు గల అపరిష్కృత అంతర్గత ఆత్మ శోధనను ఈ పేజీలు గుర్తుజేయగలవని నేను ఆశిస్తున్నాను. భగవంతుడు మన అంతరాళలో ఉన్నాడనే వార్త ఒక సువాసన లాగా వ్యాపిస్తుంది. ఈ వార్తను బాహ్యపరంగా తెలియజేయాల్సి ఉంది, ఎందుకంటే ఎవరైతే దీనిని అందుకోగలరో వారు దానిని అంతర్గతంగా వినడానికి ప్రయత్నించగలరు. ఈ రెండు మార్గాలలో విస్తరణను ముందుకు నడపాలని నేను ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను.

# మానవునిలో దైవము

“ఆత్మ అనేది కళ్ళలో జాగృత స్థితిలో ఉంటుంది (జాగ్రదవస్థ). అది గొంతులో చురుగ్గా స్వప్న స్థితిలో ఉంటుంది (స్వప్నావస్థ). అది గుండెలో లోతైన నిద్ర స్థితిలో ఉంటుంది (సుషుప్తావస్థ). అది కపాలం యొక్క పైభాగాన నిద్రాణ సమాధి స్థితిలో ఉంటుంది (తురియ).”

-బ్రహ్మోపనిషత్తు

అన్ని ద్వారాల గుండా వెళ్ళు జీవాన్ని మానవులలో ఉన్న ఆత్మ లేదా జీవుడు అని గుర్తిస్తారు. కాబట్టి, ఆత్మను తెలుసుకున్నవారు, పరమాత్మను కూడా, అంటే భగవంతుని కూడా తెలుసుకోగలరు. ఈ ముందు చెప్పబడిన ఉపనిషత్తు వాక్యము, మానవునిలో వివిధ చేతనావస్థలయందు భగవంతుడు ఎలా తన ఉనికిని చాటుతాడో వివరించబడింది.

అది ఏదైనా సరే - నడచుచున్న స్థితి, గాఢనిద్ర స్థితి లేదా నిద్రాణ సమాధి - మనస్సనే ఇంద్రియం, ఆత్మను లేదా భగవంతుని సూక్ష్మ స్థితిలో అనుభవైక్యం చేస్తుంది.

మనం నడచు స్థితిలో, వివిధరకాల ఆధ్యాత్మిక ఆచరణ ద్వారా (రాజయోగ, జ్ఞానయోగ, కర్మయోగ మరియు భక్తి యోగ) మనసును ‘సవరించవచ్చు’ లేక ‘నియంత్రించవచ్చు’. మనసును సవరించకుండా, ఏ చేతనా అవస్థలోనైనా, ఉన్నత ఆధ్యాత్మిక అనుభవాలను పొందడం చాలా కష్టం.

గుణం తగ్గిన మనసు తన స్వంత ప్రయత్నాలద్వారా శుద్ధిపరచుకుంటుంది (ముల్లును ముల్లుతోనే తీసినట్లుగా) మరియు తన ఒక సాధనంగా తన గుర్తింపును కోల్పోతుంది, అది తన మూలమయిన ఆత్మ లేక భగవంతునితో ఒకటైపోతుంది. ఈ ప్రక్రియలో ముందుకు సాగడానికి ఒక సామాన్యునికి ఎన్నో వేల జన్మలు పట్టవచ్చని ఒకే ఒక వాక్యంలో చెప్పవచ్చు.

జ్ఞాని తన మనస్సును తనదైన మార్గంలో శుద్ధిచేసుకుంటాడు, మరియు భక్తుడు తన సాధనతో తన మనస్సును శుద్ధి పరచుకుంటాడు.

ఈ భౌతిక విశ్వాన్ని కాంతి, శబ్దం, వాయువు, నీరు మరియు పదార్థాలు నింపుతాయి. అన్నిటికీ మూలమైన భగవంతుడు ఈ భౌతిక విశ్వానికి కూడా మూలమే. సృష్టిలో, కాంతి అనేది అన్నిటికీ మూలము. శబ్దం మరియు ఇతర అంశాలన్నీ కాంతినుండే ఉద్భవించాయి. భగవంతుడు కాంతిరూపంలో ఆరాధించబడతాడు. కాంత అంశము లేకుండా దేవాలయ ఆరాధన లేదు. కాంతి లేకుండా ఎలాంటి క్రతువూ ఉండదు. మానవ శరీరంలో, నేత్రమనేది మూలంగా ఉండి కాంతి సాధనంగా ఉంటుంది. నేత్రమనేది భగవంతుని యొక్క మహత్వం మరియు సర్వవ్యాప్తితనాన్ని ప్రదర్శించుటకు ప్రయత్నిస్తుంది. బిలియన్ల మైళ్ళదూరంలో ఉన్న నక్షత్రాలను అది ఒక సెకనులో చూస్తుంది. తరువాతి సెకనులో, తన భౌతిక ఉనికి ఒక అడుగు దగ్గరలో గల మరొక వస్తువును చూస్తుంది. నేత్రం లాగా వేగవంతమైన మరియు

ఖచ్చితమైన అవయవం మరేదీ శరీరంలో లేదు. (మనసు అనేది ఇంకా వేగవంతమైనది, కానీ అది వాస్తవమైన పదార్థంకాదు)

నడచు స్థితిలో, జీవుడు, తనకు ప్రాణమున్నదనే భావనను ప్రధానంగా నేత్రాల అనువర్తనం ద్వారా కలిగి ఉంటాడు. అందుకే, ఆత్మ లేక దైవత్వం అనేది నడచుస్థితిలో నేత్రాల ద్వారా వ్యక్తీకరించబడి ఉంటుందని చెప్పబడుతుంది. తిరివాడి దీక్షై అనే ఒక యోగాలో కాంతి అంశాలను (నేత్రాలు) ఆత్మశోధనకు ఉపయోగించబడుతుంది.

అంటే దైవత్వం అనేది అంధులలో వ్యక్తీకరించబడదు లేదా ఇతర అవయవాల ద్వారా వ్యక్తీకరించబడదు అని అర్థం కాదు. నిజాయతీగా ఉన్నవారు ఏదో ఒక మార్గంలో దైవత్వాన్ని అనుభూతి చెందగలరు.

యోగాలో ఇతర రకాలు కూడా ఉన్నాయి, వాటిని అనుసరించడం వలన మనం వాస్తవాన్ని తెలుసుకోగలం.

సూరత్ శబ్ద యోగా అనేది శబ్ద తరంగాల ద్వారా దైవత్వాన్ని అనుభూతి చెందడానికి ప్రయత్నింపజేస్తుంది. క్రియా యోగా అనేది, సూక్ష్మ ప్రాణిక్ (వాయువుకు సంబంధించినది) కదలికలను ఆచరించుటద్వారా, సామాన్య చేతనను దైవిక చేతనకు అనుసంధానం చేస్తుంది. కొన్ని ధ్యానానికి సంబంధించిన అభ్యాసాలలో (బిందు విసర్గ చక్ర) అమృత గ్రంథులను (నీటికి సంబంధించినది) నియంత్రించుట మరియు దిశానిర్దేశనం చేయుట ద్వారా ఉన్నత చేతనను చేరుకుంటుంది. హఠ యోగ అనేది ఈ సమగ్ర శరీరాన్ని అంటే., పదార్థాన్ని, ఉపయోగిస్తుంది, అంతరాంతరాళాలలో దైవత్వాన్ని అనుభూతి చెందగలగునట్లుగా అంతర్గత మరియు బాహ్య శరీరాలను సిద్ధంచేస్తుంది.

ఈ యోగా అభ్యాసాలు చాలా సూక్ష్మమైనవి మరియు ఒకదానితో ఒకటి సంబంధాన్ని కలిగి ఉంటాయి. సాధారణంగా, ఈ పద్ధతులు జ్ఞాన మార్గమునకు సంబంధించినవి.

భక్తి మార్గములో కూడా, కంటి అంశాలు (ఆరతి మరియు జ్యోతి దర్శనం, తిరువణ్ణామలై లో లాగా), శబ్దం (జపం), నీరు (తీర్థదానం, కుంభమేళాలో లాగా) మరియు పదార్థం (ఆర్చావతార మూర్తి - విగ్రహాలు) ఉపయోగించబడతాయి. కాబట్టి అన్ని అంతర్గత అవయవాలు మరియు ప్రకృతిలోని అతిపెద్ద అంశాలు, స్వచ్ఛమైన మనసును పొందడానికి ఆధ్యాత్మిక అభ్యాసాలలో ఉపయోగించబడతాయి. సాధకుడు పదార్థం యొక్క చేతనత్వమును దాటి వెళ్ళుటకు మరియు ఆత్మ యొక్క శాంతియుత మరియు పరమానంద స్థితిని అనుభూతి చెందడానికి అవి సహాయపడతాయి. ఆత్మ లేదా పరమాత్మ అనేవి పదార్థం నుండి వేరని చెప్పబడతాయి. అప్పుడు పదార్థమనేది ఆధ్యాత్మికతకు ఎలా సహాయపడగలదు?

ఆత్మ లేదా పరమాత్మ అనేది భౌతిక పదార్థానికి సంబంధంలేని కాదు. పదార్థమనేది ఆత్మ లేదా పరమాత్మ యొక్క వ్యక్తీకరణలలో ఒకటి (బహుశా అట్టడుగుది). పరమాత్మ లేదా ఆత్మ అనేది అన్నింటినీ కలిగి ఉంటుంది. దాని నుండి ఏదీ దూరంగా ఉండదు. జీవుల దృష్టిలోనే తేడాలున్నాయి. ప్రహ్లాదుడు విశ్వంలోని ప్రతి అణువులోనూ భగవంతుని చూడగలిగాడు, కానీ

ఆయన తండ్రి ప్రతిచోటా పదార్థాలను మాత్రమే చూడగలిగాడు. కాబట్టి, ప్రహ్లాదుని అభ్యర్థన మేరకు, భగవంతుడు ఒక స్తంభం నుండి వెలువడ్డాడు. భగవంతుడు విశ్వంలోని ప్రతి రేణువులోనూ ఉన్నాడని ఈ పురాణం వివరిస్తుంది. చరిత్రలో కూడా భగవంతుని సంపూర్ణత్వము మరియు సర్వవ్యాపి తత్వములను తెలుపు అలాంటి ఎన్నో ఘటనలు ఉన్నాయి.

ఆకాంక్ష కలిగి ఉన్నవారు అంతర్గత అంశాలను (జ్ఞాన మార్గంలో లాగ) మరియు విశ్వంలోని ఐదు అంశాలను (భక్తి మార్గంలోలాగ), సత్యాన్ని కనుగొను లక్ష్యంతో ఉపయోగించుకోగలిగితే, ఆత్మ/పరమాత్మను తెలుసుకోవడం ప్రకటితమవుతుంది. రెండు మార్గాల లక్ష్యం ఒకటే; అది సత్యాన్ని తెలుసుకోవడం. సత్యశోధన కొరకు లక్ష్యం మరియు తదుపరి చర్యలు నిర్ధారించబడితే, ఇంద్రియాలు నియంత్రణలో ఉంటాయి; ప్రకృతి స్నేహపూర్వకంగానూ మరియు మాట వినునదిగానూ మారుతుంది; ఆత్మ లేదా పరమాత్మను తెలుసుకోవడం జరుగుతుంది.

ఎవరైతే వారి మనసును శుద్ధిపరచుకోగలిగారో మరియు సవరించుకోగలిగారో, వారు తమకు మరియు విశ్వంలో వ్యాపించిన దైవత్వానికి మధ్య ఎలాంటి తేడాను చూడరు. ఒక ఖాళీపాత్రలోపల మరియు వెలుపల గల శూన్యానికి ఎలా తేడా లేదో, అవన్నీ భగవంతుని ఆవరించినవిగా అవుతాయి. అవి చేతనస్థితిలో మార్పుల వలన మారవు (చేతనాస్థితి, కలగనుస్థితి, నిద్రస్థితి మరియు సమాధి స్థితి వంటివి). పాత్రలు మాత్రమే ప్రభావితమవుతాయి, దానిలోని శూన్యం కాదు. అవి పాత్రలో ఉన్నంతవరకు (అంటే శరీరంలో), అవి జీవన్ముక్తులుగా ఉంటాయి. పాత్ర విరిగినప్పుడు అవి విదేహ ముక్తులుగా మారతాయి.

జీవన్ముక్తులు, కొన్నిసార్లు, పాత్రలను స్వచ్ఛందంగా మరియు ప్రత్యక్షంగా ప్రకృతి అంశాలలో విలీనం చేస్తాయి. ఉదాహరణకు: శ్రీ రామకృష్ణ స్వామి తన శరీరాన్ని కాంతిలో విలీనం చేసారు. ఏక నాథ మహరాజ్ తన భౌతిక శరీరాన్ని గోదావరి నదిలో విలీనం చేసారు. పట్టినథర్ గారు తన శరీరాన్ని తిరువొట్టియూర్ లో విలీనం చేసారు.

సామాన్యులు కూడా, వాస్తవాన్ని తెలియని వారు కూడా, తమ శరీరాన్ని ఈ ఐదు సహజ అంశాలలో దేనిలోనైనా కోల్పోతారు. సామాన్యుల యొక్క కోల్పోయిన శరీరాలు, దుర్గంధభరిత క్షయానికి గురవుతాయి. మరణమనేది బలవంతంగా సంభవించినట్లుంటుంది, అవి వాస్తవంగా సిద్ధంగా ఉండవు మరియు వారి చేతనా స్థాయిలలో కలుగు మార్పుల గురించి అవగాహన ఉండదు. అవి అక్కడా ఇక్కడా తిరుగుతూ మరొక శరీరంలో చిక్కుకుంటా అయి (అది మానవశరీరం కావచ్చు లేక కాకపోవచ్చు) మరియు వారి గత జ్ఞాపకాలను వారి చేతనావస్థలలోపల ముద్రించబడి, కోల్పోతారు - ఇవన్నీ కూడా వారికి అర్థంకాకుండానే, అవగాహన లేకుండానే మరియు వారి ప్రాధాన్యతలేకుండానే జరిగిపోతాయి; ఇది వారి గత కర్మానుసారం మహా మాయ ప్రణాళిక ప్రకారం సంభవిస్తుంది. వారు ఎవరు అని తెలుకునేంతవరకు మాయ సంకెళ్ళనుండి ఎక్కడికి వెళ్ళలేరు. కానీ వాస్తవంతెలుసుకున్న వారిలో ఇది ఇలా ఉండదు. వారు మాయ, అంటే ప్రకృతి యొక్క సంకెళ్ళనుండి దూరంగా

ఉంటారు; వారు మాయ పై స్నేహపూర్వక నియంత్రణ కలిగి ఉంటారు. వారికి వారు ఇదివరకు ఎక్కడ ఉన్నారో తెలిసి ఉంటుంది - వారి పాత్రలను ఈ భూమిపై పోషించినతరువాత వారు ఎక్కడ ఉంటారో తెలిసి ఉంటుంది. వాస్తవాన్ని తెలుసుకున్నవారు ప్రపంచంలో శాశ్వత నటులు కారు. వారి పాత్రల గురించి మరియు వారి వాస్తవ స్వభావంగురించి తెలియని దిగ్భ్రమ చెందిన నటులకు వీరు నిర్దేశకులు; కొన్నిసార్లు వారు (వాస్తవం తెలుసుకున్నవారు) అతిథిపాత్రలను నిర్వహించి, దు:ఖితులైన జీవులకు సహాయం చేస్తారు. వారు, పదార్థ శరీరములలో జీవించి ఉన్న కాలాలలో కూడా  అలాంటి ముకుతుల యొక్క సామాన్య ప్రాపంచిక ఉనికిలను ఎవరూ కనుగొనలేరు. వారందరూ భగవంతుని చేతనలో కాలంచే స్థిరపరచబడి ఉంటారు; వారు సాధారణంగా ఇతరులను బంధించగల ఏదైనా గుర్తింపు నుండి దూరంగా ఉంటారు - వారు ఉన్న శరీర రకము, లింగము, వయస్సు, జీవన శైలి మొదలైనవి. అలాంటి వాస్తవాన్ని తెలుసుకోవడం ఒక్క మానవులకే సాధ్యం. మానవజన్మ అనేది విలువైనది; ఇక్కడమాత్రమే భగవంతుడు లేదా ఆత్మను అనుభూతి చెందగల అవకాశం ఇవ్వబడింది.

***

ఈ అంశాన్ని నేను చదివిన తరువాత, నేను ఈ విభాగాన్ని తొలగించాలని అనుకున్నాను. నాకు అంతగా అనుభవంలేని అంశాలలో నేను ఎక్కువగా మాట్లాడుచున్నానని అనుకున్నాను. నేను దీనిని మా తల్లిగారికి చెప్పాను. ఆమె ఈ అంశాన్ని ఇలాగే ఉంచమని సూచిస్తూ ఇలా అన్నారు, "నీకు అనుభవం ఆధారంగా కలుగు జ్ఞానంలేదు; కానీ నీవు వ్రాసినదంతా సత్యం. దీనిని నీవు వ్రాస్తున్నావనుకోవద్దు. మానవ జన్మ ఇవ్వబడినందునకు వారు ఎంత పుణ్యం చేసుకున్నారో అనే విషయాన్ని, భగవంతుడు, మానవులకు నీద్వారా తెలియజేయాలనుకుంటున్నాడు. అది ఎవరి కొరకైతే వ్రాయబడిందో, వారికి సహాయపడడానికి దాన్ని అట్లే ఉంచు."

## భారతదేశము మరియు సందేశము

మనం "వార్త" ను చూసినా చూడా (భగవంతుడు మన భూమిలోనే ఉన్నాడు), మన భూమి - భారతదేశాన్ని ఉల్లేఖించకుండానే, ఈ సందేశం భారతావనికి సంబంధంలేదని అర్థంకాదు. పరమహంస యోగానందస్వామి తన నయోగి స్వీయచరిత్ర అనే పుస్తకంలో చెప్పినట్లుగా, “భారతావని, మరే ఇతర దేశం కంటే పురాతన నాగరికత కలిగి ఉన్నాకూడా, కొంతమంది చరిత్రకారులు ఆమె అవశిష్ట పాదాలు ఆకస్మికం కాదని, ప్రతి తరంలోనూ తన ఉత్తమ మానవుల ద్వారా శాశ్వత అంశాలకు భారతావని అందించిన భక్తిలోని ఒక తార్కిక సంఘటనను గమనించారు. మానవులుగా కొనసాగడంద్వారా, తరాలకు ముందు అకర్మకమై ఉండడం ద్వారా (ఎన్ని అని ధూళిచెందిన పండితులు మనకు చెప్పగలరా?), కాలంలో సవాలువిసిరిన ఎవరికైనా కూడా భారతావని ఒక విలువైన సమాధానాన్ని అందించింది.”

“భగవంతునికి అబ్రహాం అభ్యర్థన అనే బైబిల్ కథలో సోడం పట్టణంలో పదిమంది సరియైన మానవులు ఉంటే దానిని విడిచిపెట్టాలని కోరారు, మరియు దైవం ఇలా సమాధానమిచ్చారు: “ఆ పదిమంది కొరకు నేను నాశనం చేయను,” ఇది ఉపేక్ష నుండి భారతావని తప్పించుకొనుటలోఇది ఒక కొత్త అర్థాన్ని సంతరించుకుంది. అతిపెద్ద దేశాల చక్రవర్తులు, యుద్ధకళలలో ఆరితేరినవారు, ఒకప్పటి భారతావని సమకాలీనులు: పురాతన ఈజిప్టు, బాబిలోనియా, గ్రీసు, రోమ్ పోనీగాక.”

“భగవంతుని సమాధానం, ఒక భూమి అనేది పదార్థ సాధనలలో లేదు, కానీ తన మానవుల ఉత్తమ తత్వంలో ఉంది అని స్పష్టంగా చూపుతోంది ... లంచంతీసుకోని న్యాయాధికారి యొక్క దృష్టిలో గొప్పవారిగా ఉన్న వినాశనం తెలుసుకున్న పది మందిని ఏ దేశమూ తయారుచేయలేదు.”

“అలాంటి అనుసరణలు వింటూ, భారతదేశం, కాలంలోని వేల తంత్రాలకు విరుద్ధంగా తెలివిలేనిది కానిదిగా భారతదేశం నిరూపించుకుంది. ప్రతి శతాబ్దంలోనూ వాస్తవాన్ని తెలుసుకున్న గురువులు ఆమె నేలను పవిత్రంచేసారు.”

భగవంతుడు మన భూమిలోనే ఉన్నాడు అనే సందేశం, భారతావనికి ఒక ప్రత్యేక విశిష్టతను కలిగించింది, ప్రేమ మరియు జ్ఞానం యొక్క పూజనీయులు ఉన్న భూమిలో భౌతికంగా లేదా ఇతరత్రా, భగవంతుని పాదపద్మలుకు ప్రపంచంలోని అన్ని ఇతర జీవాలు అన్నివేళలా మోకరిలునట్లుగా నిర్దేశనం చేయబడింది. సామాన్య మానవులు కూడా వారి ప్రేమ మరియు జ్ఞాన కిరణాల ద్వారా మార్గనిర్దేశనం చేయబడ్డారు. పైన తెలిపిన సత్యం కొరకు ఇది సామాన్యుని పనికి ఒక గుర్తింపు. భగవంతుని కనుగొన్నవాడు భగవంతుడే అవుతాడు. దీవెనల బీజాలు నాటుట మరియు భగవంతుని తెలుసుకున్న ఆత్మలు, కాలసముద్రం మరియు అపరిమిత ఆకాశంలో సంపూర్ణ మానవ జాతికి మరియు ఇతరప్రాణులకు మధ్య సమతుల్యం

కలిగించుటకు మరియు నిర్దేశించుటకు తన ఉనికిని కలిగి ఉన్న భారతావనిని, "భగవంతుడు మన భూమిలోనే ఉన్నాడు" అని చెప్పుట సమంజసమే.

ప్రపంచంలోని ప్రఖ్యాత వ్యక్తుల యొక్క కొన్ని వాక్యాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి:

"తన ఉత్కృష్టమైన బహుమతులలో కొన్ని సంపూర్ణంగా అభివృద్ధి చెందిన, జీవితంలోని అతిపెద్ద సమస్యలపై లోతుగా విచారించబడిన మరియు పరిష్కారాలు కనుగొనబడినది ఏది అని నన్నడిగితే, నేను భారతదేశాన్ని చూపిస్తాను."

- మ్యాక్స్ ముల్లర్

(జర్మన్ పండితుడు, 1823-1900)

"మతపరంగా, భారతదేశం ఒక మిలియనేర్ గాఉంది......అందరూ చూడాలని కోరిక కలిగే భూమి, మరియు ఒకసారి చూసినంతనే, రెప్పపాటులో చూసినా కూడా, మిగిలిన ప్రపంచమంతా కలిసినా కూడా దాని యొక్క అన్ని ప్రదర్శనల దృష్టి కంటే ఎక్కువగా ఇస్తుంది.."

- మార్క్ ట్వైన్

(అమెరికన్ రచయిత, 1835-1910)

"ఏదైనా పాశ్చాత్య ఆరంభం ఉన్న అంశానికి భారతీయ ముగింపు ఉండాలని లేకపోతే అది మానవజాతి స్వీయ వినాశనానికి దారితీస్తుందని ఇదివరకే స్పష్టపరచబడింది. చరిత్రలోని ఉత్కృష్ట ప్రమాదకర క్షణంలో, మానవజాతికి మోక్షసాధనం, కేవలం భారతీయ పద్ధతే."

- డా ఆర్నాల్డ్ టాయన్బీ

(బ్రిటిష్ చరిత్రకారుడు, 1889-1975)

"మానవుడు తన ఉనికి స్వప్నాలను ఆరంభించిన చాలా పురాతన రోజు నుండి జీవుల కలలన్నీ సాకారమైనట్లుగా తెలుపబడిన ఈ భూమిపై ఏదైనా ప్రాంతముందీ అని అంటే, అది భారతదేశమే."

- రోమైన్ రోలాండ్

(ఫ్రెంచ్ తత్వవేత్త, 1886-1994)

"భారతదేశంలో, ప్రజలు భూమిపై నివసిస్తూ కూడా, దానికే అంటుకోకుండా, నగరలలో నివస్తిస్తూ కూడా, వాటికే పరిమితం కాకుండా, ప్రతి ఒక్కదానిని కలిగి ఉండి, ఏమీలేకుండా ఉన్న జాతిని నేను కనుగొన్నాను."

- అపోల్లోనియస్ టయ్నేయస్

(గ్రీకు యాత్రికుడు, 1వ శతాబ్దం సిఇ)

"ప్రారంభవిషయాలలో భారతదేశం, ఈ ప్రపంచాన్నే ఆరంభించింది. ఆమెలో మొట్టమొదటి నాగరికత వెలిసింది; ఆమెకు పదార్థ సంపద మొట్టమొదటిగా కలిగింది; నిశిత ఆలోచనాపరులతో మరియు సూక్ష్మదృష్టి గల మేధావులతో నిండి ఉంది; ఆమెకు గనులు, అడవులు ఉన్నాయి మరియు ఒక సఫలీకృత ఆత్మ ఉంది... నాకు సాధ్యమైన తీర్పుమేరకు, ఇక్కడ, మానవులద్వారా లేదా ప్రకృతిద్వారా, సూర్యుడు సందర్శించు భారతావనిని ఒక అసాధారణ దేశంగా తీర్చిదిద్దుటకు, కావలసినవేవీ చేయకుండా విడచిపెట్టబడలేదు. ఏదీ మరచిపోయినట్లుగా కానీ, అలక్ష్యం చేయుబడినట్లుగాకానీ లేదు."

- మార్క్ ట్వైన్

"ఈ శతాబ్దపు చివరలో, ప్రపంచం అంతా పాశ్చాత్యదేశాలతో పాలించబడి ఉంది కానీ 21వ శతాబ్దంలో ోభారతదేశం, తనను పాలించినవారినే పాలిస్తుంది."

- డా. ఆర్నాల్డ్ జె. టోయాన్బీ

-బ్రిటిష్ చరిత్రకారుడు

భారతదేశం ప్రపంచాన్నే పాలిస్తుంది - ఆయుధాలతో కాదు, కానీ ప్రేమ మరియు సోదరభావంతో. భారతదేశం ఈ భౌతిక ప్రపంచాన్ని పాలించుటకు కాదు, తమను తాము ఎలా నియంత్రించుకోవాలో ప్రతి ఒక్కరికి భోధించుటకే భారతదేశపు ఉనికి ఉంది.

ఈ కార్యం యొక్క ఉద్దేశం స్పష్టంగా ఇలా ఉంది - అన్ని ఆత్మల యొక్క దైవత్వాన్ని గుర్తుచేయడం మరియు ప్రాణులందరి మెరుగుదల కొరకు దేశపు సార్వత్రిక సంస్కృతిని మరియు వాస్తవ మతపర ఆదర్శాలను గుర్తించు మరియు పెంపొందించు వారి భాధ్యత మరియు అవకాశాన్ని గుర్తుచేయడం. అంటే భగవంతుని కనుగొనగల ఏకైక భూమి భారతావని మాత్రం దీని భావంకాదు. గొప్ప ఆత్మలు ప్రపంచంలో ప్రతిచోటా ఉన్నాయి. కానీ, ఇక్కడ, భారతదేశంలో, మానవజీవితం యొక్క పరమావధి అనేది, దేశమంతటా ఉన్న దైవిక ప్రకంపనల యొక్క బలమైన ప్రభావంద్వారా చాలా బాగా కనబడుతుంది. ప్రతి ఒక్కరూ ఏదోఒక విధంగా దానిని అనుభూతి చెందుతారు. ఈ దైవిక ప్రకంపనలు ఎలాంటి తేడాలు లేకుండా, ప్రపంచవ్యాప్తంగా, ప్రతి ఒక్కరికీ ప్రసరిస్తాయి. ఇవ్వబడిన అవకాశాన్ని మనం గుర్తించగలిగామా? మనం ఈ అవకాశాన్ని ఉపయోగించుకో గలుగుతున్నామా? ఏ మార్గంలోనైనా సరే, విషయాలను మెరుగుపరచడానికి ఈ కార్యం శక్తిని కలిగి ఉంది.

'బాన్ వాయేజ్', 'దస్ స్పేక్ ఇండియా' మరియు 'గ్లింప్సెస్ ఆఫ్ లైట్' అనే వేరువేరు శీర్షికల క్రింద నా సలహాలు, స్పష్టీకరణలు, వాదనలు మరియు వ్యాఖ్యలు ప్రత్యేకంగా ప్రచురించబడ్డాయి.

అవన్నీ సామాన్యరీతిలో ఆధ్యాత్మికతకు, ప్రత్యేకంగా భారతదేశపు ప్రాధాన్యతకు సహకారాన్నిస్తాయి - ఈ రెండింటికీ పెద్ద తేడా లేదు. ఆధ్యాత్మికత అనేది భారతదేశపు ప్రాధాన్యత.

వారు వ్యక్తుల పాత్రలు, సమాజం మరియు రాజకీయ పార్టీల గురించి మాట్లాడతారు. పాలకులు, దేశాన్ని పాలించుటకు అదనంగా, వినోద మాధ్యమాన్ని గమనించుట ద్వారా, నాణ్యతా విద్య మరియు వాస్తవ లౌకికవాదాన్ని నిర్ధారించుకోవడం ద్వారా మన సంస్కృతిని కూడా పరిరక్షించాలి. సామాజిక - విద్యా సంస్థలు మరియు వినోద మాధ్యమం ప్రత్యేకంగా - మన ప్రాచీన సంస్కృతిని చైతన్యపరచడంలో ముఖ్య భూమిక పాటించాల్సిన అవసరం ఎంతో ఉంది. పారిశ్రామిక కర్మాగారాలు ప్రకృతిలో పర్యావరణ కాలుష్యము మరియు అసమతుల్యాలు లేకుండా, తమ వ్యాపారాలు కొనసాగించాలి. ప్రజలు వారి వ్యక్తిగత జీవితాలలో ఉత్తమ ప్రమాణాలను ఆచరించుటకు సిద్ధం కావాలి. పైవన్నీ అనుకూల (అర్హతగలిగినవారికి గౌరవాలు మరియు అవార్డులను అందించుట, అంటే ధన) మరియు ప్రతికూల (చట్టం ఉల్లంఘించిన వారిని శిక్షిస్తూ, అంటే దండ) పద్ధతులలో పర్యవేక్షించుట అనేది పాలకుల విధి.

దేశ భక్తి అనేది భద్రతా వ్యవహారం మాత్రమే కాదు లేదా సంక్షోభాల విషయం మాత్రమే కాదు. దేశపు అభిమానం యొక్క అన్ని విషయాలను - అంటే దాని సంస్కృతి, మతము మరియు పవిత్రతలను  పరిరక్షించుటలో ఉండాలి. దేశభక్తి అనేది ఎంచుకోబడిన రోజులలో పేలవమైన అహంకారపూరిత వేడుకలలో వ్యక్తీకరించబడదు. అది, దైనందన జీవితంలో కీలకమైన నియమాల యొక్క ప్రణామములలో బాగుగా వ్యక్తీకరించబడుతుంది.

నిజమైన దేశభక్తుడు ఆత్మ యొక్క స్వేచ్ఛకొరకు పనిచేస్తాడు. అతను సత్యం లేదా స్వయం వైపున నిలబడతారు. అతను సత్యం లేదా స్వయం కు సంకెళ్ళు వేయువాటిని ఎదుర్కొంటాడు.

*తిరుచిత్రంబలమ్*

(అంతర్యామియైన పరమాత్మ పాదపద్మములకు నమస్సుమాంజలులు)

భాగము 2

# భారతదేశం గురించిన సత్యాలు

నేడు భారతదేశం ద్వారా సాధించబడిన సాధనలు చాలామటుకు క్రమరహితంగా ఉన్నాయి; అవి విశ్వశాంతి మరియు సంపదను తీసుకురావడంలో భారతదేశం యొక్క గుణము మరియు పాత్రను బలహీనపరచాయి. భారతీయులు తమ చేతనత్వానికి తగిన స్థానం ఇచ్చుకోవడంలో విఫలమైనాను. నేటి భారత తరానికి తన స్వంత భూమి గురి ంచి తప్ప ప్రపంచంలోని మిగతా విషయాలన్నీ బోధించబడ్డాయి. ఇక్కడ వివిధ మూలాలనుండి భారతదేశం గురించి నేను పొందిన అంశాల సేకరణను (దాదాపు అన్నీ విదేశీ అస్తిత్వాలనుండే) పొందుపరుస్తున్నాను. అందరికీ ధన్యవాదములు.

ఎవరైతే ఆత్మ గురించి తెలుసుకోవాలనుకుంటారో వారు భౌతిక మరియు సాంకేతిక అభివృద్ధులలో వెనుకబడి ఉంటారని విశ్వసించువారి కొరకు ఈ క్రింది వాస్తవాలు పొందుపరచబడినవి. వాస్తవమేమిటంటే, ఆత్మను ఎంత బాగా తెలుసుకుంటే, సృజనాత్మకతలు మరియు నూతన కల్పనలు ఇదివరకటి కంటే ఎంతో ఎక్కువగా చేయవచ్చు.

**భారత దేశం గురించిన ప్రపంచ చరిత్ర వాస్తవాలు:**

భారతదేశం గురించిన ఈ సత్యాలు ఇటీవలే (2006 సంవత్సరం) ప్రపంచ చరిత్రను పొందుపరచు జర్మనీదేశపు పుస్తకాలలో ఒకదానిలో ప్రచురించబడింది.

- భారతదేశం తన గత 1000 సంవత్సరాల చరిత్రలో ఎప్పుడూ ఏ దేశాన్ని కూడా ఆక్రమించలేదు.
- భారతదేశం సంఖ్యాపద్ధతిని కనుగొనింది.
    - సున్న అనేది ఆర్యభట్టగారి ద్వారా కనుగొనబడింది. (ఆర్యభట్ట(క్రీ.పూ. 476) గారు, గోళ ఖగోళశాస్త్రాన్ని చర్చించిన మరియు గ్రహాల స్థితిని, కక్ష్య స్థానాలను మరియు భూమి చుట్టుకొలతను లెక్కించిన మొట్టమొదటి వ్యక్తి. ఆయన కోపర్నికస్ కంటే 1000 సంవత్సరాలకు ముందే హీలియోసెంట్రిక్ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.)
- స్థాన విలువ పద్ధతి, దంశాశ పద్ధతి, భారతదేశంలో క్రీ.పూ. 100 లోనే అభివృద్ధి పరచబడ్డాయి.
- ప్రపంచంలోని మొట్టమొదటి విశ్వవిద్యాలయం, తక్షశిలలో క్రీ.పూ.700 లో ఏర్పరచబడింది.

- ప్రపంచం నలుమూలల నుండి 10,500 విద్యార్థులకు పైగా, 60 కి పైగా విభాగాలను అధ్యయనం చేసారు.

- 4 వ శతాబ్దం సిఇ లో నిర్మించబడిన నలందా విశ్వవిద్యాలయం అనేది విద్యా విభాగంలో పురాతన భారతదేశం యొక్క అతి గొప్ప సాధనలలో ఒకటిగా ఖ్యాతిగాంచింది.

- సంస్కృత భాష అనేది ఐరోపా భాషలన్నింటికీ మాతృక..
  - సంస్కృత భాష అనేది కంప్యూటర్ సాఫ్ట్ వేర్ కు అత్యంత అనుకూలమైనది - జూలై 1987 లో ఫోర్బ్స్ మేగజైన్ లోని ఒక నివేదిక.

- ఆయుర్వేద అనేది మానవులకు తెలిసిన అత్యంత ప్రాచీన వైద్య పాఠశాల.
  - చరకుడు, వైద్యపిత, ఆయుర్వేదాన్ని 2500 సంవత్సరాల క్రితమే క్రోడీకరించారు.
  - నేడు, ఆయుర్వేద అనేది మన నాగరికతలో సరియైన స్థానాన్ని తిరిగి పొందుతోంది.

- భారతదేశం యొక్క ఆధునిక చిత్రాలు పేదరికం మరియు అభివృద్ధిలేమిని తరచుగా చూపిస్తున్నప్పటికినీ.
  - బ్రిటిష్ వారు 17వ శతాబ్దం మొదట్లో భారతదేశానికి వచ్చేంతవరకు, భారతదేశం అత్యంత సంపన్నమైన దేశం.
  - క్రిస్టఫర్ కొలంబస్, భారతదేశపు సంపద పట్ల ఆకర్షితుడైనాడు.

- మాలిమి శాస్త్రమనేది సింధూనదిలో 6000 సంవత్సరాల క్రితం పుట్టింది. నేవిగేషన్ అనే పదం, నావ్ గతిత్ అనే సంస్కృత పదంనుండి గ్రహించబదింది. నేవీ అనే పదం 'నౌ' అనే సంస్కృతపదం నుండి గ్రహించబడింది. (కానీ, అవి ఎప్పుడూ కూడా పొరుగుదేశాలను ఆక్రమించలేదు, ఇతర సంస్కృతులను అణచివేయలేదు.)

- సూర్యుని చుట్టూ భూమి తిరుగుటకు పట్టు సమయాన్ని భాస్కరాచార్య గారు, స్మార్ట్ అనే ఖగోళ శాస్త్రవేత్తకంటే వందల సంవత్సరాల పూర్వమే లెక్కించారు.
  - సూర్యుని చుట్టూ తిరుగుటకు భూమికి పట్టు సమయం: (5వ శతాబ్దం) 365.258756484 రోజులు.

- "పై" యొక్క విలువను మొట్టమొదటగా బుద్ధాయణ ద్వారా లెక్కించబడింది.
  - ఆయన పైథాగరస్ సిద్ధాంతము అని తెలియబడే అంశాన్ని వివరించాడు.

- ఆయన దీనిని 6వ శతాబ్దంలోనే ఐరోపా గణితశాస్త్రవేత్తలకంటే ముందుగానే కనుగొన్నాడు.
- బీజగణితము, త్రికోణమితి మరియు కలనగణితాలు భారతదేశంనుండే వచ్చాయి. (జియామెట్రీ మరియు ట్రిగనామెట్రీ అనే పదాలు జియోమితి మరియు త్రికోణమితి అనే సంస్కృత పదాలనుండి తీసుకోబడ్డాయి.)
- గ్రీకులు మరియు రోమన్లు ఉపయోగించిన అతిపెద్ద సంఖ్యలు 106, మరియు హిందువులు 10**53 (10 కి 53 ఘాతము) పెద్ద సంఖ్యలను నిర్దిష్ట పేర్లతో వేద కాలం నుండే 5000 బిసిఇ పూర్వకాలంలోనే ఉపయోగించబడ్డాయి.
- ఈరోజుకూ కూడా, ఉపయోగించబడు అతిపెద్ద సంఖ్య టెరా: 10**12(10 కి 12 ఘాతము).
- వర్గ సమీకరణాలు శ్రీధరాచార్య గారి ద్వారా 11వ శతాబ్దంలోనే ప్రతిపాదించబడ్డాయి.

- జామెట్రికల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అమెరికా ప్రకారం, 1896 వరకు, భారతదేశం అనేది ప్రపంచంలో వజ్రాల కొరకు వనరులు కలిగిన ఏకైక దేశము.
- అతి పురాతనమైన రిజర్వాయరు మరియు ఆనకట్టను వ్యవసాయం కొరకు సౌరాష్ట్రలో నిర్మించారు.
- చదరంగం (శతరంజ లేదా అష్టపాద) అనేది భారతదేశంలోనే కనుగొనబడింది.
- శుశ్రుతుడు శస్త్రచికిత్స పితామహుడు.
  - 2600 సంవత్సరాల క్రితం ఆయన మరియు ఆకాలంలోని ఆరోగ్య శాస్త్రవేత్తలు, సిజేరియన్, కాటరాక్ట్, కృత్రిమ అవయవాలు, ఫ్రాక్చర్లు, మూత్రంలో రాళ్ళు మరియు ప్లాస్టిక్ సర్జరీతో సహా సంక్లిష్ట శస్త్రచికిత్సలను నిర్వహించారు.
  - ప్రాచీన భారతదేశంలో అనస్థీషియా ఉపయోగిచబడినదని తెలియవచ్చింది.
  - 125 కంటే ఎక్కువ శస్త్రచికిత్సా సాధనాలు ఉపయోగించబడినవి.
  - శరీరనిర్మాణ శాస్త్రం, శరీర ధర్మ శాస్త్రం, రోగోత్పత్తిశాస్త్రం, పిండపరిణామ శాస్త్రము, జీర్ణక్రియ, జీవక్రియ, జన్యుశాస్త్రము మరియు వ్యాధినిరోధకశాస్త్రాలలో లోతైన పరిజ్ఞానము చాలా పాఠ్యాలలో కనిపిస్తుంది.
- చాలా వరకు సంస్కృతులు సంచార అటవీ వలసదారుల వలన 5000 సంవత్సరాల ముందు ఉన్నప్పుడు, భారతీయులు మాత్రం సింధూలోయలో హరప్పన్ సంస్కృతిని

ఏర్పరచారు (సింధూ నాగరికత)

**తెలుసుకోవాల్సిన ఇతర వాస్తవాలు:**

- యోగా తన మూలాలను భారతదేశంలో కలిగి ఉంది మరియు 5,000 సంవత్సరాలకు పైగా తన ఉనికిని కలిగి ఉంది.
- యుద్ధకళలు మొట్టమొదట భారతదేశంలో సృష్టించబడ్డాయి మరియు తరువాత బౌద్ధమత ప్రచార సంస్థలు వాటిని ఆసియా ఖండంలో వ్యాపింపజేసాయి.
- వారణాశి, బెనారస్ గా పిలువబడేది, "పురాతన నగరం" గా పిలువబడుతుంది, అది భగవాన్ బుద్దుడు క్రీ.పూ. 500 లో సందర్శించారు మరియు నేడు, అది ప్రపంచంలోనే అతిపురాతనమైన, నివాసయోగ్యమైన నగరం.
- 'భరతనాట్యం' అనే నృత్యకళ భారతదేశంలోని తమిళనాడునుండి ఉద్భవించింది, ఇది అతి పురాతన నృత్యకళగా చెప్పబడుతోంది. ఇది క్రీ.పూ దాదాపు 1500 ప్రాంతాలలో ఉండినది.
- 2500 సంవత్సరాల క్రితం, భారతీయ రైతులు, చాలారకాల మసాలాదినుసులు మరియు చెఱకును పండిచేవారు. భారతదేశంలోని ప్రజలు, చక్కెర ను తయారుచేయు ప్రక్రియన్ను క్రీ.పూ. సుమారు 500 లోనే కనుగొన్నారు. స్థానికభాషలో దీనిని ఖండ అని పిలుస్తారు, ఇది క్యాండీకి మూలము.
- పురాతన భారతీయులకు రసాయనశాస్త్రం పట్ల మంచి పరిజ్ఞానముండెడిది. రంగులు, సువాసనలు మరియు భ్జస్మాలు (ఔషధ ఉపయోగం కొరకు) కూడా తయారుచేయబడినవి. రాజ చంద్ర వర్మ, ఢిల్లీలో స్థాపించిన ఇనుప స్తంభము 1500 సంవత్సరాలకు పైగా త్రుప్పుపట్టకుండా ఉంది. అలాంటి లోహపు తయారీ అనేది స్టెయిన్ లెస్ స్టీల్ కనుగొనబడేంతవరకు, పాశ్చాత్యదేశాలకు కూడా తెలియదు.
- కానడ (క్రీ.పూ. 6వ శతాబ్దం) పరమాణువు (ఆటం) అనేది ద్వీణుక (మాలిక్యూల్) ను ఏర్పరస్తుందని ప్రతిపాదించాడు. ఆయన ప్రతి ఒక్క పదార్థానికి అణువు యొక్క సాంద్రత ప్రత్యేకంగా ఉంటుందని కనుగొన్నాడు మరియు ఆర్కిమెడిస్ కంటే ఎంతో ముందు కాలంలోనే వస్తువులు గాలిలో కంటే నీటిలో తక్కువ భారాన్ని కలిగి ఉంటాయని కనుగొన్నాడు.
- బ్రహ్మ గుప్తుడు (628 ఎడి), ఏదైనా సంఖ్య సున్నాతో విభజించబడితే అది అనంతానికి దారితీస్తుందని ప్రతిపాదించాడు.
- పాణిని (క్రీ.పూ. 6వ శతాబ్దం) మొట్టమొదటి వ్యాకరణ శాస్త్రాన్ని క్రోడీకరించాడు.

**భారతదేశ తోడ్పాటుపై ప్రముఖుల మాటలు:**

“మేము భారతీయులకు ఎంతో ఋణపడి ఉన్నాము, వారు మాకు ఎలా లెక్కించాలి అని నేర్పించారు, ఇది లేకపోతే మేమెలాంటి శాస్త్రీయ కనుగొనడాలను చేయలేకపోయేవారము.”

- ఆల్బర్ట్ ఎయిన్‌స్టైయిన్

“భారతదేశం, మానవ జాతికే మూలం, ఇది మానవ భాషకు పుట్టినిల్లు, చరిత్రకు తల్లివంటిది, ఇతిహాసాలకు అవ్వ వంటిది మరియు సాంప్రదాయానికి ముత్తవ్వ వంటిది. మానవుల చరిత్రలో మనకు అత్యంత విలువైనవి మరియు అత్యంత సూచనల పదార్థాలు భారతదేశంలోనే భద్రపరచి ఉన్నాయి.”

- మార్క్ ట్వైన్

“భారతదేశం చైనాపై 20 శతాబ్దాలుగా తన సేనలను పంపకుండా సాంస్కృతికంగా చైనాపై చేయిని సాధించింది.”

- హ్యు షియూ, యు.ఎస్.ఎ. కు చైనా యొక్క రాయబారి

“భారతదేశం - వేదాలకు నిలయం, ఒక సంపూర్ణ జీవితం కొరకు మతపర ఆలోచనల తిరుగులేని సంకలనాలు కలిగి ఉండడమే కాకుండా, శాస్త్రీయంగా సత్యాలని నిరూపించబడిన వాస్తవాలను కూడా కలిగి ఉన్నాయి. విద్యుచ్ఛక్తి, రేడియం, ఎలెక్ట్రానిక్స్, ఎయిర్‌షిప్, అనేవి వేదాలను ఏర్పాటుచేసిన యోగులకు బాగా తెలుసు.”

-వీలర్ విల్కాక్స్ (అమెరికన్ కవి)

“సంస్కృత భాష, తన ప్రాచీనత ఏదైనా సరే, తన అద్భుతమైన నిర్మాణంతో, గ్రీకు భాష కంటే ఖచ్చితంగా, ల్యాటిన్ భాషకంటే విస్తారంగా మరియు రెండింటి కంటే అత్యద్భుతంగా పరిశుద్ధంగా ఉంది.”

- సర్ విలియం జోన్స్ (ప్రాచ్య భాషలు చదివిన బ్రిటిష్, 1746-1794)

“ప్రాచీన భారతీయ వైద్యుల శస్త్ర చికిత్స అనేది సాహసోపేతమైనది మరియు నైపుణ్యవంతమైనది. ఒక ప్రత్యేకమైన శస్త్రచికిత్స విభాగము, చెవులు, నాసికల వైకల్యాలను మెరుగుపరచడానికి శస్త్రచికిత్సలను, అంటే రినోప్లాస్టీని చేయుటకు అంకితమివ్వబడింది, వీటిని ఐరోపాదేశాల శస్త్రచికిత్సా నిపుణులు ఇప్పుడు అరువు తెచ్చుకున్నారు. ”

- సర్ డబ్ల్యు. హంటర్ (బ్రిటిష్ శస్త్రచికిత్స నిపుణుడు, 1718-1783)

“మనం నేడు యూరోప్ లో తయారుచేయబడ్డాయని పరిగణించే శాస్త్రాలలోని అనేక పురోగతులు, శతాబ్దాల క్రితమే భారతదేశంలో చేయబడ్డాయి.” - గ్రాంట్ డఫ్, బ్రిటిష్ చరిత్రకారుడు

“భారతదేశపు నగరాలు సంపదలతో అలరారినవి మరియు విశాలంగా ఉండినవి. యాత్రీకులకు అనేక అతిథి గృహాలుండేవి. పేదలకు ఉచితంగా వైద్యమందించే ఆసుపత్రులు ఉండేవి. విహారాలు మరియు దేవాలయాలు అద్భుతంగా ఉండేవి. ప్రజలు వారి వృత్తులను ఎంచుకోవడంలో స్వేచ్ఛను కలిగి ఉండేవారు. ప్రజల కదలికలపై ఎలాంటి నియంత్రణలు లేవు. ప్రభుత్వ అధికారులు, సేనలకు వారి వేతనాలు క్రమంతప్పకుండా చెల్లించబడేవి. ప్రజలు మద్యపానానికి దాసోహం కాలేదు. వారు హింసను విసర్జించారు. గుప్తుల పాలకులందించిన కార్యనిర్వహణ అద్భుతంగా ఉండినది.”

- చంద్రగుప్త - కాలంలో చైనా యాత్రికుడు ఫా-హీన్. ఆయన భారతదేశంలో 399 AD నుండి 414 AD మధ్యకాలంలో ఉండినాడు.

“భారతీయులకు చదవడంలో, వ్రాయడంలో మరియు అంకగణితంలో సాధారణంగా యూరోప్ లోని ఏదేశంలో ఉన్న ప్రజలకంటే ఉన్నత మాన్యాలున్నాయి.”

- వారన్ హేస్టింగ్స్

“భారతదేశంలోని గొప్ప పుస్తకాలలోని, ఒక చక్రవర్తి మాతో మాట్లాడారు, అది స్వల్పమైనది లేదా విలువలేనిది కాదు, కానీ అతిపెద్ద, శ్రేష్ఠ, స్థిరమైన, పురాతన తెలివియొక్క స్వరంగా, మరొక తరంలో వెతికినవి, మా ప్రశ్నలన్నింటికీ సమాధానాలను ఇచ్చాయి.”

- ఆర్.డబ్ల్యు. ఎమర్సన్ (అమెరికన్ వ్యాసరచయిత, 1803-1882)

***

భారతదేశం, తన మతపర తత్వలలో చాలా శక్తివంతమైనదని మరియు పురాతనమైనదని మనకందరికీ తెలుసు. భారతదేశం తన మతపర విలువలలో శక్తివంతంగా ఉన్న కాలాలలో, జీవితం యొక్క మిగిలిన అంశాలయిన ఇంజినీరింగ్, గణితము, ఖగోళశాస్త్రము, వైద్య శాస్త్రాలు, రసాయన శాస్త్రము, కవిత్వము, కార్యనిర్వహణ మరియు మరెన్నింటిలో కూడా అంతే శక్తివంతంగా ఉంది. మనం మన విశిష్టత్వానికి తగిన గౌరవం మరియు ప్రాధాన్యత ఇవ్వగలిగితే, మిగిలిన ఇతర నాణ్యతా సాధనలు నీడలాగా వెంటాడతాయి.

ఆంగ్ల చరిత్రకారుడు మరియు ప్రసారకర్త, మైఖేల్ వుడ్ (1948 లో జన్మించారు), ప్రపంచంలోని అనేక ప్రదేశాలను సందర్శించిన తరువాత, తన ‘ద స్టోరీ ఆఫ్ ఇండియా’ అనే

పుస్తకంలో, ఇప్పటికీ శ్రేష్ఠమైన నాగరికతత అనేది తమిళనాడులోనే ఉంది అని చెప్పాడు. దీనికి కారణమేమిటంటే, తమిళ ప్రజలు వారి గత నమ్మకాన్ని, సంస్కృతిని, సంగీతాన్ని , సాహిత్యాన్ని మరియు ఇతర కళలను, ఆధునిక ప్రపంచం ప్రభావాలకతీతంగా తట్టుకొని నిలబడగలిగారు. కానీ, ఇక్కడ మనం గమనించాల్సిన వాస్తవమేమిటంటే, ఆయన తట్టుకొనగలిగారనే పదాన్ని వాడారు, ఆయన వెలుగుతోందని గానీ, జీవించి ఉందని కానీ వాడలేదు.

ఈ దేశపు పురాతన మరియు గొప్పదైన నాగరికత ఎక్కడో ఎలాగో తన భూభాగంలో తట్టుకొని మిగిలి ఉంటే అదేమీ ఈ దేశానికి గర్వకారణం కాదు. మానవత్వం, ఆత్మశోధనం మరియు మేధోసంపత్తిని నొక్కివక్కాణించే భారతీయ నాగరికత, ఈ దేశపు అన్ని భాగాలలో తన వాస్తవ రూపాలలో మరియు సిద్ధాంతాలతో వెల్లివిరియాలి. మనం మన నాగరికతను పరిరక్షించాలి. మనం కొత్తవాటిని అంగీకరించకూడదనేది దీని భావంకాదు. ఉదాహరణకు, మనం దుస్తులు ధరించడంలో కొత్త ఆకృతులను అంగీకరించవచ్చు. కానీ, సగటు ఆలోచనలు మరియు భయంకరమైన ఆలోచనలను బలవంతంగా రుద్దకూడదు. దీనినే నేను 'మన నాగరికతత అంటాను.'

పర్యావరణానికి మరియు మానసిక ఆరోగ్యానికి హాని కలిగించనంతవరకు వాటిని మనం అంగీకరించవచ్చు. ఈ నియమం, పురాతన సాంప్రదాయాలకు కూడా వర్తిస్తుంది. ఇది భారతదేశానికే కాదు, మొత్తం ప్రంపంచానికే మంచిది.

## భారతదేశం పాత్ర: కోలుకోవడం

*"కోలుకోవడమనేది ఆచరణలో ఉండాలి - సిద్ధాంతాలలో కాదు."*

ప్రతి ఒక్కరికి తమదంటూ ఆలోచనలుంటాయి. ప్రతి ఒక్కరు విభిన్న దృక్కోణాలు మరియు అభిప్రాయాలు ఉంటాయి. కానీ ప్రతి ఒక్కరి యొక్క చర్య, మానవ జాతి యొక్క అత్యంత సాధారణ నియమాలతో ఇలా ఉన్నాయి...

భగవంతునిలో విశ్వాసము

అన్ని జీవరాశులపట్ల భూతదయ

ప్రకృతితో అనురూప్యం

పైన తెలుపబడిన నియమాల ప్రకారం అతను/ఆమె తమ జీవితాలను జీవిస్తే, ఆమె/అతడు విశ్వశాంతి కొరకు తమ వంతు తోడ్పాటును అందిస్తున్నట్లే. ఇది చేయడానికి చాలా సరళంగా అనిపిస్తుంది కదా. కానీ, అది జరుగుతోందా? లేదే. చాలా మటుకు మానవజాతి, పై నియమాలకు విరుద్ధంగా నడచుకుంటోంది. ఈ మానవ విలువలకు ఎక్కువమంది తోడ్పాటును అందిస్తే, మనం సమాజంలో సుఖశాంతులను చూడగలము. భారతదేశం యొక్క సువర్ణకాలంలో చాలామంది ఇదే విభాగంలో ఉండినారు. ఎందుకంటే, ఆ కాలంలోని పాలకులు ఈ అంశాల గురించి ఆందోళన చెందేవారు: 1. నాణ్యమైన విద్య (ఐహిక పరిజ్ఞానస్థాయిలకు ఆవల గల విద్య మరియు ఆత్మ చేతనం, మూల సంస్కృతి మరియు క్రమశిక్షణ కలిగినవి), 2. సరియైన న్యాయము (ఒకేరకమైన మరియు సరియైన న్యాయము) మరియు 3. సమతుల్య అభివృద్ధి (ప్రకృతి సమతుల్యాన్ని మరియు ఇతర జీవాల స్వేచ్ఛను దెబ్బతీయని సమతుల్యం). దేశాన్ని మరియు ప్రపంచాన్ని కోలుకోవునట్లు చేయడానికి పాలకులు అటువంటి శ్రద్ధనే వహించాలి.

**రాజకీయనాయకులద్వారా పరిగణించబడాల్సిన మూడు ముఖ్యమైన అంశాలు:**

నేను విశ్వమానవ సౌభ్రాతృత్వంపై కొన్ని వాక్యాలను వ్రాసి మరియు ఒక ప్రముఖ వ్యక్తికి చూపించడం జరిగింది. అది భారతదేశం ఒక మరీచెడ్డ భూకంపంతో బాధపడుతున్న సమయమది. అది ప్రపంచంనుండి సానుభూతిని మరియు సహాయాన్ని కోరుకుంటున్న సమయం. దీనిని చూపుతూ, ఆయన ప్రపంచంలో విశ్వమానవ సౌభ్రాతృత్వం బాగానే ఉంది మరియు ఇదివరకే ఉన్నదానిపై మరొకసారి చెప్పడం అవసరంలేదు అన్నాడు. కొన్నినెలలలోనే, యునైటెడ్ స్టేట్స్ లో అమానుష దాడి జరిగింది. చాలా దేశాలు, యునైటెడ్ స్టేట్స్ కు అండగా నిలిచాయి మరియు విశ్వ తీవ్రవాదానికి ఎదురునిలుచు యజ్ఞంలో తమ మద్దతును పలికాయి. ఈ సంఘటనకంటే ముందు, తీవ్రవాదాన్ని అణచివేయుటకు సహకార అంశాల అవసరాన్ని నేను చెప్పాను.

కానీ, ఇది మాత్రమే ఒక పరిష్కారం కానేరదు. మరొక విపత్తు రాదని హామీలేదు. మనం దెబ్బతిన్న ఓడతో ఈ పరిస్థితిని పోల్చవచ్చు. నీరు లోపలికి వచ్చేస్తోంది. మనం వెంటనే చేయవలసిన, ఒకదాని తరువాత ఒకటి చేయాల్సిన పనులు రెండున్నాయి. 1. రంధ్రాన్ని పూడ్చడం. 2. ఇదివరకే ఓడలో వచ్చి చేరిన నీటిని వెలుపల పారవేయడం. రంధ్రాన్ని పూడ్చడం అనేది పరిష్కారం. నీటిని బయటకు పారవేయడమనేది పరిష్కారానికి అనుషంగికం కానీ ముఖ్యమైనది కూడా. అలాగే, విశ్వాన్ని కాపాడడానికి ఏకైక పరిష్కారం, మానవులను, సరియైన విద్యతో, సరియైన ఆలోచనతో మరియు నైతిక ప్రమాణాల జీవితంతో మరింత మానవతావాదులుగా తయారుచేయడం. తప్పుచేయువారిని శిక్షించడం అనుషంగికం కానీ ముఖ్యమైనది కూడా.

అలా, పాలకులద్వారా తక్షణమే శ్రద్ధవహించాల్సిన రెండు అంశాలను మనం చూద్దాం. 1. నాణ్యమైన విద్య ద్వారా నాణ్యమైన జీవనాన్ని తీసుకురావడం మరియు 2. సాధారణ చట్టాలను ఉల్లంఘించువారికి వ్యతిరేకంగా కఠినమైన చర్యలను తీసుకోవడం.

పాలకులు సాధించాల్సిన మూడవది, సమతుల్యమైన అభివృద్ధి - అది నిలిచి ఉన్న ఓడను, కోరుకున్న గమ్యానికి చేర్చడం వంటిది. గమ్యం అనేది ఒక్కొక్క దేశానికి మారుతూ ఉంటుంది. ఒకరికి ఆర్థికంగా ఉన్నతమైనది గమ్యం కావచ్చు, మరొకరికి సైనిక శక్తి, ఇంకొకరికి శక్తివంతమైన శాస్త్రీయ అభివృద్ధి కావచ్చు. భారతదేశానికి, స్వామి వివేకానంద కనుగొన్నట్లుగా, అది ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక చింతనే. ఇది భారతదేశాభివృద్ధిలో జరుగు ఇతర అభివృద్ధులలోనే కేంద్రబిందువుగా ఉండాలి. సమతుల్య అభివృద్ధి కారకాలు నిరంతరంగా అమలుపరచబడి, ఓడ, అనిశ్చితి మరియు సంకటము సముద్రంలో తిరిగి పడిపోకుండా చూసుకోవాలి. సమతుల్య అభివృద్ధి అనేది పైన తెలుపబడిన మూడు అంశాలకు - భగవంతుని యందు విశ్వాసము, ప్రాణులపట్ల దయ మరియు ప్రకృతితో మమేకం - కట్టుబడిన సంపూర్ణ అభివృద్ధిని సూచిస్తుంది. ఇది కడదాగా కొనసాగించవలసిన ప్రక్రియ, కొంతమంది పాలకులు ప్రపంచం యొక్క అంతిమ రోజువరకు దీనికి కట్టుబడాల్సి ఉంటుంది.

ఈ అంశాలు దేశం మరియు ప్రపంచంలో ఆసక్తి కరమైన మార్పులను తీసుకువస్తాయి. ఇది కేవలం ప్రభుత్వంయొక్క ఆందోళన మాత్రమే కాదు. ప్రతి ఒక్కరికీ ఇందులో పాత్ర ఉంది. మనమందరం కలిసి పనిచేయాలి.

సామాన్యులుగా, మనమందరం చేయగలిగినది ఏమిటంటే ప్రపంచం బాగోగులకోసం నిజమైన ఆసక్తిని కలిగి ఉన్నవారిని గుర్తించి వారికి సంపూర్ణ హృదయంతో సహకారాన్నందించడమే. ఇది మనం చేయాల్సిఉంది.

### కోలుకోవుట యొక్క మార్గము:

ఇక్కడ రాజకీయ దృష్టిలో కోలుకోవుటకు మార్గాన్ని కలిగి ఉన్నాము.

**సరియైన విద్య:**

- పాఠశాలలో, నీతివిద్యను అర్హత గల పాఠాలలో ఒకటిగా బోధించాలి.
- మన సంస్కృతి మరియు సాంప్రదాయల గురించిన మూల పరిజ్ఞానాన్ని పాఠశాలలో బోధించాలి.
- జీవన లక్ష్యం మరియు దేశం యొక్క విశిష్టతను పిల్లలకు బోధించాలి.

**సరియైన న్యాయము:**

*సాధారణ చట్టాలు...*

- నిజమైన లౌకిక వాదం అమలుపరచుట.
- పర్యావరణ భద్రత కొరకు కఠినమైన చట్టాలు.
- న్యాయాలయాలకు సులభమైన ప్రాప్యత.
- త్వరిత న్యాయము.
- కోర్టు ఉత్తర్వులకు కఠినమైన నిబద్ధత.

‘ *సరియైన శిక్ష...*

- తగిన భద్రతా ప్రమాణాలు.
- తీవ్రవాదానికి వ్యతిరేకంగా కఠినమైన చర్యలు.
- ప్రపంచ తీవ్రవాదాన్ని అణచివేయుటకు సహకార చర్యలు.
- మతము మరియు సంస్కృతి అంశాలతో చెలగాటమాడువారికి వ్యతిరేకంగా కఠినమైన చర్యలు..
- మన సాంప్రదాయాలు మరియు సంస్కృతిని రక్షించుటకు వినోద మాధ్యమంలో కఠినమైన నియమాలు.
- జంతు రక్షణ - జంతువులను మరియు పక్షులను రవాణా చేయడం మరియు చంపడం సంబంధించి నియంత్రణలు.
- పర్యావరణం యొక్క పరిరక్షణ - ప్రకృతి సమతుల్యానికి అసమతుల్యాన్ని కలిగించు పరిశ్రమలు మరియు వ్యక్తులను పట్టుకోవడం మరియు శిక్షించడం.

**అభివృద్ధి కారకాలు:**

*పురాతన అంశాలు...*

- సాంస్కృతిక కార్యాచరణలు వాస్తవంగా దేశంలోని అన్ని భాగాలలో వెల్లివిరియాలి.
- గ్రామాలు శుభ్రంగానూ, సాంస్కృతికంగానూ ఉంచబడాలి.

- అన్ని దేవాలయాలు శుభ్రంగా ఉంచాలి మరియు ప్రతిదినం పూజల కొరకు సౌకర్యాలను కలిగించాలి.
- వేద క్రతువులను దేవాలయాలలో విశ్వశాంతి కొరకు నడపాలి.
- దేశంలోని దేవాలయాలలో ఆత్మ జ్ఞానంపై పుస్తకాలను ఉంచాలి.
- సహజ వ్యవసాయ పద్ధతులు మరియు మనుషులతో పనిచేయించుటకు ప్రాధాన్యత.
- వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రాధాన్యత.
- అటవీ సంపద మరియు జంతు సంపదను నిజాయతీగా మరియు గంభీరంగా భద్రపరచుట.

*ఆధునిక అంశాలు...*

- సమాచార సాంకేతికతను మెరుగుపరచుట
- రవాణాలో అభివృద్ధి
- ఆధునిక భద్రతా ప్రమాణాలను మెరుగుపరచుట
- సృజనాత్మక, అతిపెద్ద శక్తి/ఇంధనం ఉత్పత్తి పరిశ్రమలను పర్యావరణ సమతుల్యం దెబ్బతినకుండా ఉంచడం
- సహజ వనరులు భద్రపరచడం మరియు పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్ధారించుకోవడం

(ఆధునిక సాంకేతికత అభివృద్ధి యొక్క ప్రాధాన్యతను మనం ఇదివరకే గుర్తించాము మరియు వాటితో బాగానే వ్యవహరిస్తున్నాము. కానీ విద్య, న్యాయం యొక్క నాణ్యత మరియు పురాతన అభివృద్ధి అనేవి మానవుల ప్రవర్తనను మలచగలవాటిపట్ల ఇంకా శ్రద్ధవహించాలి.)

నియమం గురించి తెలిసిన వారే దేశాన్ని పాలించాలి. పాలకుడు, నైతికంగా ఒక శక్తివంతమైన మనిషిగా - లోపల మరియు బయటా కూడా ఉండాలి. అలాంటి మానవులు పార్లమెంటులో, రాష్ట్ర అసెంబ్లీలలో మరియు ప్రజా రక్షణ కార్యాలయాలలో ఉంటే, అప్పుడు మనకు ఒక శక్తివంతమైన భారతదేశం, విశ్వంలోనే తన విలువలను చాటుకొనునట్లుగా ఉద్భవించగలదు. ఇది దేశం కోలుకోవడమే కాకుండా, ప్రపంచంకూడా కోలుకోవడమే.

మనం ప్రజాస్వామ్య వాదులము కావున, ప్రైవేట్ విభాగము మరియు ఇతరవ్యక్తులు కూడా దేశం కోలుకోవడంలో వారి పాత్రలను స్వచ్ఛందంగా నిర్వహించాలి. ఈ పాత్రల గురించిన సమాచారం ఇక్కడ ఇవ్వబడింది.

## ప్రైవేట్ విభాగం యొక్క పాత్ర:

- విద్యా పరిశ్రమలో ఉన్నవారు, ఆధ్యాత్మికత అవగాహన మరియు సాధారణ క్రమశిక్షణ కొరకు ఒక క్రమాన్ని అమలుపరచాలి.

- వినోద మాధ్యమంలో ఉన్నవారు, అసహ్యాకరమైన మరియు సమాజ వ్యతిరేక విషయాలను నివారించాలి.
- ప్రక్రియ పరిశ్రమలలో ఉన్నవారు, అతి కాలుష్యాన్ని నివారించి పర్యావరణ బాగుకొరకు పాటుపడాలి..

### వ్యక్తుల పాత్రలు:

భారతదేశంలో ఉన్నవారు - వారు ఏ మతం వారైనా కానివ్వండి - ప్రధాన భారతీయ సంస్కృతికి క్రిందివిధంగా కట్టుబడి ఉండాలి.

- మీలో దైవత్వాని వృద్ధిపరచుకోండి
- ప్రాణులకు హాని తలపెట్టకండి
- ప్రకృతితో మమేకం కండి
- మీ తల్లిదండ్రులను గౌరవించండి
- 'ఒక పురుషునికి ఒక స్త్రీ' అనే నియమం కలిగి ఉండండి

పైన నియమాలు మానవజాతికంతా వర్తించినా కూడా, చివరి రెండు కుటుంబ నీతులు భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన ప్రాధాన్యతను సంతరించుకుంటాయి ఎందుకంటే భారతీయ సంస్కృతిలో ఎల్లప్పుడు కుటుంబవిలువలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. చివరి రెండూ భారతదేశంలో అత్యంత సాధారణంగా అనుసరించబడు కుటుంబ విలువలు.

తల్లిదండ్రులను గౌరవించడం అనేది మనం రామాయణ కాలం నుండి చూస్తున్నాము (అంతకంటే ముందునుండి). ఒకరి జీవనకాలమంతా ఒకరితో సహజీవనం చేయడం - ఇది కూడా భారతీయ సంస్కృతి యొక్క ప్రత్యేక గుర్తింపు, భారతీయ సంస్కృతి యొక్క మకుటం అని మనం చెప్పవచ్చు. స్వామి వివేకానందగారు అమెరికా లో ఉన్నప్పుడు కొంతమంది ఇలా అడిగారు, "మీరు భారతీయ సంస్కృతి గురించి చాలా చెబుతారు; అది మా పాశ్చాత్య సంస్కృతి కంటే ఏవిధంగా గొప్పది?" స్వామీజీ ఇలా సమాధానం ఇచ్చారు: "మీ తల్లి కాకుండా మిగిలిన స్త్రీలందరినీ మీరు భార్యలుగా చూస్తారు. ఒక భారతీయుడు, తన భార్యను తప్ప మిగిలిన స్త్రీలందరినీ తన తల్లులుగా చూస్తాడు." గత రాష్ట్రపతి డ. రాధాకృష్ణన్ గారు ఇలా అన్నారు, 'భారతీయ స్త్రీ తత్వానికి ఒక ప్రతిరూపము'. అందుచేత, భారతీయ సంస్కృతిలో ఒక పురుషునికి ఒక స్త్రీ అనేది చెప్పుకోదగ్గది. ఇది లైంగిక కోరిక నియంత్రణకు మాత్రమే కాక అన్ని కామములను - కోరికలను నియంత్రించుటకు అని గుర్తుచేస్తుంది.

దురదృష్టవశాత్తూ, భారతీయ సంస్కృతి యొక్క ఈ రెండు విభిన్న అంశాలు ప్రస్తుతం కష్టాలలో ఉన్నాయి. ప్రైవేటు మరియు పబ్లిక్ సెక్టార్ సంస్థలలో నియమించబడు వారు మానవ విలువలను పరిరక్షించువారైతే, దేశము మరియు ప్రపంచము అతితక్కువ సమస్యలను ఎదుర్కొంటాయి.

## సంస్థాగత పాత్ర: నీతి విద్యను తీసుకురావడం మరియు సహజవనరులను సంరక్షించడం

**పాఠశాలలలో నీతివిద్యను తీసుకురావడం:**

“ఎవరైతే ఒక పాఠశాలను తెరుస్తారో వారు చాలా జైళ్ళను మూసివేస్తారు” అనే నానుడి, అతను తన పాఠశాలలో నీతివిద్యను అందించినప్పుడే సత్యమవుతుంది. ఈరోజుల్లో, మనం అలాంటి పాఠశాలను చూడనేలేము లేదా అతి కొద్ది పాఠశాలను చూడగలము. నేటి పాఠశాల, సాధారణ మాటలలో, నీతిపాఠం తప్ప ప్రతి ఒక్కటీ బోధిస్తాయి, దీనితో ప్రపంచంలో మరెన్నో జైళ్ళు తెరువబడుతున్నాయి. జైలు, అంటే ఇటుకలు, ఇనుము లతో నిర్మించిన జైళ్ళే కాదు, “స్వీయ-జైళ్ళు” కూడా ఈ కోవకే వస్తాయి, ఇవి పేలవమైన భావోద్వేగాలు మరియు స్వార్థపూరిత మనస్సుతో నిర్మించబడతాయి..

నాణ్యమైన నీతి విద్యను ఇవ్వడం, ఆదర్శవంతమైన పాఠశాలను ఏర్పాటు చేయడం - “పాఠశాలలను ఎలా జీవింపజేయాలి” అని శ్రీ పరమహంస యోగానందజీ చెప్పినట్లుగా, ఇది ప్రస్తుత ఆవశ్యకత మనం ఈ పాఠశాలల కొరకు సరియైన వాతావరణాన్ని కూడా ఇవ్వాల్సిన అవసరం ఉంది.

పాఠశాలలలో, నీతి విద్య - అంటే నిజమైన విద్య కొరకు తగిన ప్రయత్నాలను చేయాలి.

ఒక ప్రత్యేక పాఠము, ‘నీతి విద్య’ లేదా ‘నిజమైన విద్య’ అనేది ఒకటవ తరగతి నుండి పదవతరగతి వరకు అన్ని పాఠశాలలలోనూ ప్రవేశ పెట్టాలి. ఈ పాఠాలలో సిద్ధాంత పరంగానూ, ఆచరణాత్మకంగానూ రెండు అంశాలు ఉండాలి. నీతివిద్య పరీక్షలను ప్రత్యేకంగా మరియు క్రమవారీగా విభిన్న సరళిలో నిర్వహి ంచాలి. ఇందులో విద్యార్థి యొక్క గుణాన్ని పరీక్షించాలి - తెలివిని కాదు లేదా పరిజ్ఞానాన్ని కాదు. నీతివిద్యలో బలహీనంగా ఉన్నవారికి ప్రత్యేక శిక్షణ మరియు శ్రద్ధ ఇవ్వాలి. ఇలాంటి చదువు పిల్లలలో అంత ప్రభావాన్ని చూపబోదని కొంతమంది వాదించవచ్చు. కానీ కొంతమందికొరకు మనం అందరినీ అలక్ష్యం చేయకూడదు. అందరికీ సరియైన విద్యను అందించు బాధ్యత సమాజానికి ఉంది; పిల్లలు వారి పూర్వీకులనుండి, ఉత్తమమైన వాటిని నేర్చుకునేందుకు హక్కును కలిగి ఉన్నారు. ఈ అంశాలను అమలుపరచడం అంత సులభం కాదు; కానీ - అసాధ్యమూ కాదు. ఇది మన నిజాయతీతో కూడిన ప్రయత్నాలను కోరుతుంది.

భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే ప్రామాణికాలను విద్యార్థులకు బోధించేలా పాఠాలు రూపొందించబడి ఉండాలి (‘మతపరమైన సంస్కృతి’ భాగం 3 లో ఈ క్రింద ఇవ్వబడిన విధంగా), ఇది జ్ఞాన మరియు ప్రేమ చక్షువులను పెంపొందించు ఉద్దేశంతో ఉండాలి..

పిల్లల నీతిసంబంధ, మానసిక మరియు భౌతిక ఎదుగుదలను ప్రభావితం చేయగల అన్ని అంశాలలో - తల్లిదండ్రులు సింహభాగన్ని పొంది ఉంటారు. కానీ 90% మంది తల్లిదండ్రులు (ఇంకా ఎక్కువ) మధురమైన జీవనాన్ని గడపకపోవడమే సమస్య. వారికి నీతిసంబంధ, మానసిక, మరియు భౌతిక బాగోగులపై పరిజ్ఞానము అవసరం. కాబట్టి, వారు వారి పిల్లలకు తగిన వాతావరణాన్ని కల్పించలేరు. సమాజానికి ఈ లోపం తెలుసు. అందుకే ఈ బాధ్యతలు పాఠశాలకు ఆపాదించబడతాయి - మన పూర్వీకులు గురుకులానికి ఆపాదించినట్లుగా. గురుకులములలోని గురువులు నీతిశాస్త్రంపై పునాదులతో అన్ని శక్తులతో బహుముఖ ప్రజ్ఞులుగ మరియు క్రియాశీలకంగా ఉంటారు. కానీ నేటి ఉపాధ్యాయులు, నీతిశాస్త్రంలో తప్ప, మిగిలిన అన్ని పాఠాలలో మంచి పరిజ్ఞానాన్ని కలిగి ఉంటారు. పదార్థరీత్యా ఉన్నతంగా ఉండడం తప్పుకాదు - కానీ మన పిల్లలకు నీతిని ఆపాదించడానికి మనం కూడా నైతికంగా ఉండాల్సిన అవసరం ఉంది.

నేటి విద్యకు ఒక సంపూర్ణ విప్లవం అవసరం - నీతి శాస్త్ర శక్తివంతమైన పునాదిపై గల ఒక నిర్మాణాత్మక మార్పు అవసరం. భౌతిక, మేధోసంపత్తి మరియు కళాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే మాత్రమే ఆనందం మరియు శాంతి మనకు దక్కవు. నీతిగా ఉండడం అనేది ఆత్మవిశ్వాసం మరియు ఇతర బలాలకంటే ముఖ్యమైనది. నీతిగా బాగుండడమనేది మరే ఇతర బాగుండడాల కంటే ఎంతో ముఖ్యమైనది.

దీనిని సాధించడానికి పాఠశాలలు మరియు పాలకులు మరీ ఎక్కువగా ఆలోచించాల్సిన పని లేదు. వారు అలా భావిస్తే, వారు నీతి విద్య కొరకు ఒక నూతన పాఠాన్ని సృష్టించలేరు, అప్పుడు వారు ఈ ఉద్దేశం కొరకు భాషా పాఠాన్ని ఉపయోగించవచ్చు. నేడు అన్ని పాఠశాలలు - అవి ఏ పాఠ్యప్రణాళికలు స్వీకరించినా - సిబిఎస్‌సి, మెట్రిక్యులేషన్, ప్రభుత్వ పాఠ ప్రణాళికలు లేదా ఏదైనా ఇతర పాఠ్య ప్రణాళికలు - తప్పనిసరిగా ఒకటి లేక అంతకంటే ఎక్కువ భాష(ల) లో బోధించాలి. భాషా పాఠ్యాంశంలో నీతి మరియు ఆధ్యాత్మిక అంశాలను జోడించాలి. ప్రాణాయామ మరియు ఆరంభ యోగ వంటి కొన్ని మూల సాధారణ ఆచరణాత్మక పాఠాలు భాషా పాఠ్యాంశంలో జోడించడం వలన చాలా ఎక్కువ ఉపయోగకారి. భాషా పాఠ్యాంశాన్ని నీతిశాస్త్ర పాఠ్యాంశంగా చేసుకోవచ్చు. దేశంలోని అన్ని రాష్ట్రాలు మరియు ప్రపంచంలోని అన్ని దేశాలు అన్ని ఇతర పాఠ్యాంశాలు బోధించుటకు ఏదో ఒక భాషను బోధిస్తారు. ఆ భాష బోధించడం దాని నీతి మరియు ఆధ్యాత్మిక అంశాలతో ఉన్నతంగా ఉండనివ్వండి. భాషా పాఠ్యాంశాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు పై తరగతికి పంపబడతారు. ఈ పద్ధతిలో విద్యార్థులందరికీ నీతివిద్యను అందించవచ్చు - సుస్పష్టంగా.

నేటి విద్యలో నీతికి మరియు ఆధ్యాత్మికతకు సంబంధించిన అంశాలు లేవని మనం చెప్పలేము. ఉన్నాయి. కానీ చాలా స్వల్పంగా ఉన్నాయి, ఎంత స్వల్పంగా అంటే, విద్యార్థులపై ఎలాంటి ప్రభావమూ చూపనంత. నీతి మరియు ఆధ్యాత్మిక అంశాలు కొంత గొప్పగా ఉండాలి - పరిమాణంలోనూ మరియూ నాణ్యతలోనూ. ఒకవేళ ఇది చేయబడితే, అప్పుడు మనం మరింత శాంతియుత మరియు ఆనందమయ ప్రపంచంకొరకు చూడవచ్చు.

## నీతి విద్య యొక్క ప్రభావం:

ఇక్కడ ఆలోచన ఏమిటంటే ప్రతి ఒక్కరికీ తమ నిజమైన గుర్తింపు/ఆత్మ గుర్తింపును కనుగొనుటకు అవకాశం ఇవ్వాలి. అతను/ఆమె దానిని ఉపయోగించుకోగలదాఅనేది ఆ వ్యక్తికి మరియు భగవంతునికి సంబంధించినది. ఇలాంటి విద్యను అందిస్తే, తల్లిదండ్రులు, వారి పిల్లలు యోగులవుతారని భయపడాల్సిన పని లేదు. ఇది ప్రతి ఒక్కరి వ్యక్తిగత జీవితం శక్తివంతం కావడానికి, అంతిమంగా అతని/ఆమె కుటుంబ జీవితం మరియు సామాజిక జీవితం కూడా శక్తివంతం అవుతుంది. భవిష్యత్తులో వారి స్థితి ఏదైనా కూడా, అది శాంతి, సంతృప్తి మరియు అంతర్గత ఆనందంగా ఉంటుంది. ఇదే మీ పిల్లలకు కావలసిందని మీరనుకుంటున్నారు, అంతే కదూ?

## మాధ్యమం వారికి ఒక మాట:

మేము ఒక ఉత్తమమైన విద్యను తేవడానికి ప్రయత్నిస్తూ ఉంటే, తప్పుడు విద్యను నియంత్రించుటకు కూడా శ్రద్ధ వహించాలి. ఇక్కడే, మల్టీమీడియా యొక్క వివిధ రకాలు తమ పాత్రను పోషించుటకు సహకరించాలి. మల్టీమీడియా అనేది యువతీయువకులకు అతి దగ్గరగా సంబంధించినది. యువత దృశ్యాలను అమితంగా ఇష్టపడతారు మరియు వాటిని అనుకరించుటను కోరుకుంటారు. 'మోహన్ దాస్ కరంచంద్ గాంధీ' అనే ఒక యువ కుర్రవాడు, రాజా హరిశ్చంద్ర (సత్యం యొక్క ప్రతిరూపం) కథను చూసాడు మరియు తన జీవితకాలంలో మరో హరిశ్చంద్రగా మారాడు. 20వ శతాబ్దం చివర, మరొక వ్యక్తి, ఒక భయానక మూవీని చూసి, తన స్వంత కుటుంబ సభ్యులను చంపాడు. చూడండి, మూవీలు మరియు ఇతర వినోద మాధ్యమం యువత జీవితాలపై ఎంత ప్రభావాన్ని కలిగి ఉంటుందో.

మీరు ఈ క్రింది లక్షణాలతో ఒక ఆదర్శ నాయకుడుగా అనుకోండి. అతను కామపూరితుడు; అతనికి ఒక ప్రేమిక ఉంటుంది (కొన్నిసార్లు ఒకరి కంటే ఎక్కువ!); అతను తన శత్రువులను తన పిడికిలి లేదా పిస్టల్ తో ఎదుర్కొంటాడు. పాపం చిన్నపిల్లలు భవిష్యత్తులో కూడా అలా అనుసరించాలనుకుంటారు. కుక్కలకు కూడా గర్ల్ ఫ్రెండ్స్ ఉంటాయి; అవి కూడా ఒకదానితో ఒకటి పోట్లాడుతుంటాయి (కానీ అవి వాటి యజమాని పట్ల విశ్వసనీయంగా ఉంటాయి!).

నిజమైన నాయకుడెవరంటే, అన్ని భావోద్వేగాల పట్ల తక్కువ శ్రద్ధను కలిగి ఉండి, తనకు అవరోధంగా ఉన్న అంతర్గత మరియు బాహ్య శక్తులను నియంత్రించుటలో తన సంపూర్ణ ప్రయత్నాలు చేయువాడు. అతని ఆయుధాలు, స్వీయ-క్రమశిక్షణ, విశ్వాసము మరియు ధైర్యము. ఎవరైనా సరే మరొకరి తలను ఆయుధాల సహాయంతో మరియు కండల సహాయంతో ముక్కలు ముక్కలు చేసేయగలరు. కానీ పుట్టుకతో వచ్చిన ధైర్యం మరియు సహనంతో చెడును ఎంతమంది పారద్రోలగలరు? ఇది పొందడానికి అద్భుతంగా లేదూ?

మీరు మానవజాతి యొక్క ఉద్ధరణ కొరకు శ్రమపడనవసరం లేదు. మీరు చేయవలసినదంతా రోత మరియు చౌకబారు శృంగారాన్ని వ్యాపింపజేయకపోవడమే. ఒకవేళ వీలయితే, జీవితమనేది, కేవలం మాంసం (లైంగిక ప్రక్రియ) మరియు కాగితం (డబ్బు) మాత్రమే కాదని

అంతకంటే ఎక్కువని, యువతకు చెప్పండి. మీరు జీవితం యొక్క ఉద్దేశాన్ని, విశ్వంలో మంచికొరకు ఆవశ్యకత, ప్రకృతి పరిరక్షణ మరియు ఉత్తమ కుటుంబ విలువల గురించి చెప్పుకుంటూ పోతే మీరు కాలాలనే మారుస్తున్నారన్నమాట. మీరు దీనిని ప్రతి ఒక్కరికోసం చేసినప్పుడు, మీకు ఎంతో ఇవ్వబడుతుంది - మాంసం మరియు కాగితం రూపంలో కాదు, కానీ వాటికంటే ఎంతో విలువైన అంశాలు.

అలాగ, విద్యా సంస్థలు మరియు మాధ్యమమనేవి సమాజానికి ఉత్తమ నైతిక విలువలను బోధించుటలో రెండు ప్రధాన కీలక పాత్రలు పోషిస్తాయి.

**సహజ వనరులను సంరక్షించడం:**

మనమెక్కడ చూసినా కూడా.... కాలుష్యం, కాలుష్యం. మన స్వంత్ర మెరుగుదల కొరకు, మనం మన తల్లి మరియు ఆమె పిల్లలను వేధిస్తున్నాము. శాస్త్రీయ పరిశోధన, రక్షణ ప్రమాణాలు, ఆర్థిక అభివృద్ధి, మరియు ఆధునిక సామీప్యము అనే పేర్లతో మనం మన తల్లిని మన చేతులతోనే నిశ్శబ్దంగా చంపబోతున్నాము.

భూమి ఉపరితలం నుండి ఆకాశం వరకు, ప్రతి ఒక్కటీ కాలుష్యం చేయబడింది మరియు దోపిడీ చేయబడింది. మనం గాలిని అనేకరకాలుగా కలుషితం చేస్తున్నాము. దానిని కొలవడానికి ఎలాంటి కొలమానం ఉండదు. కర్బన కాలుష్య నియంత్రణను నొక్కివక్కాణించిన ఒక ఒప్పందంలో సంతకం చేయడానికి అమెరికా నిరాకరించింది. నీరు కూడా కలుషితమయిపోయింది. ఈరోజుల్లో నీరు తన వాస్తవ రంగు మరియు రుచిలో ఉండడమనేది చాలా అరుదు. ఎరువుల వాడకం... ప్రత్యేకంగా ఫాస్ఫేట్లు... భూగర్భ జలాన్ని విషపూరిత చేస్తుంది. నేల కూడ కలుషితమవుతుంది. ఇది కొనసాగితే, భవిష్య తరం నీటి వాడకంలో మరియు ఇతర సహజ వనరులలో, ఒక అతిపెద్ద నష్టాన్ని చవిచూడబోతోంది.

**పారిశ్రామికవేత్తలకు ఒక మాట:**

శాస్త్రీయ మరియు ఆర్థిక అభివృద్ధి ఉండకూడదని నేను చెప్పడంలేదు. నేను చెప్పడమేమిటంటే, అవి కూడా ప్రకృతితో కలిసి పయనించాలి. ఏదైనా విభేదం ఉంటే - మన తల్లికే లాభం దక్కాలే కాని మరెవరికీకాదు - వాటి వల్ల ప్రయోజనాలు ఏవైనా సరే.

విపరీతమైన కాలుష్యాన్ని కలిగించు పరిశ్రమలు ఈ అంశాలను గంభీరంగా పరిగణించాలి. 1) ప్రకృతిపై ప్రతికూల ప్రభావాలను కలిగి ఉన్న కాలుష్య పరిమాణాన్ని కనిష్ట స్థాయికి మనం ఎలా తీసుకురావాలి? 2) ప్రస్తుతం కాలుష్యాన్ని కలిగిస్తున్న పద్ధతులకు మనం ఏవైనా ప్రత్యామ్నాయ పద్ధతులను కనుగొన గలమా? పై ప్రశ్నలకు ఎలాంటి సానుకూల సమాధానాలను మనం కనుగొనలేకపోతే, వారు వారి వ్యాపారాన్ని మార్చడం మంచిది. మానవులకు, ప్రకృతిలో గణనీయమైన రుగ్మతలను కలిగించగల పద్ధతులైన కుతర్కము, ఆధునీకరణ లేదా ఏదైనా కూడా అవసరంలేదు. ఒక సరళమైన ఇంటిలో దీర్ఘకాలం జీవించుట అనేది అన్ని సదుపాయాలతో మరియు శూన్యంలో ఏసి గదిలో త్వరగా చనిపోవుట కంటే ఎంతో మెరుగైనది.

మీరు ప్రకృతిని కలుషితం చేస్తే లేదా కలుషితంచేయుటకు కారణమైతే, దయచేసి మీరు మీ తల్లి ఉనికినే దెబ్బతీస్తున్నట్లుగా గుర్తుంచుకోండి. మన మాతృభూమిని మరియు ఆమె పిల్లలను ప్రేమిద్దాం, మరియు మన ఆలోచనలు మరియు చర్యల ద్వారా మన ప్రేమను ప్రదర్శిద్దాం.

పర్యావరణాన్ని సురక్షితంగా ఉంచడంలో నిర్వాహకులు కూడా తమవంతు పాత్రను పోషించాలి. వారు సహజ వనరులను సంరక్షించాలి మరియు ప్రకృతి సమతుల్యాన్ని దెబ్బతీసే వారికి వ్యతిరేకంగా కఠినమైన చర్యలు తీసుకోవాలి.

## వ్యక్తిగత పాత్ర: "మీ మతం మరియు సంస్కృతికి కట్టుబడి ఉండండి - భగవంతుణ్ణి మీలో మరియు ప్రతిఒక్కచోట చూడండి"

భారతీయ సంస్కృతి మానవజాతికి, అత్యంత సాధారణమైన నియమాలను విధించింది. భారతీయ సంస్కృతి ప్రాముఖ్యం వహించిన కాలాలలో, ఈ క్రింది నియమాలు, సమాజంలోని సామాన్యుల ద్వారా కూడా పాటించబడినవి. ఈ నియమాలు భారతదేశంలోని అన్ని మతాలకు వర్తిస్తాయి. వాస్తవంగా అవి ప్రపంచంలోని అనేక మతముల తోడ్పాటును కలిగి ఉన్నాయి. ఈ నీతులకు కట్టుబడి ఉండడం వలన దీనిని అనుసరించువారి ఆధ్యాత్మిక దృష్టిని ఇవి పెంపొందిస్తాయి. అవి వారు భగవంతుని తమలోపలే అనుభూతి చెందుటకు నిర్దేశిస్తాయి మరియు వారు భగవంతుని, శాశ్వత చేతనా ఆనందమయ రూపముగా ప్రతి ఒక్కచోటా చూడగలుగుతారు.

వాటి నిలిపివేయలేని సహేతుకతతో మరియు అన్ని కాలాల యొక్క మానవ నాగరికతతో, మనం వాటిని ఇపుడు చూద్దాం.

1. మీ దైవత్వాన్ని పెంపొందించుకోండి:

మానవ ఉనికి యొక్క ఏకైక ఉద్దేశం ఏమిటంటే భగవంతునితో తన ఉనికిని చాటుకోవడమే. అతను ఆధ్యాత్మికుడైనా లేదా లేకపోయినా కూడా మానవులందరి లక్ష్యం ఇదే. ఒకవేళ భగవంతుడు తన పిల్లలను తన స్వర్గానికి పిలిపించాలని నిర్ణయిస్తే, ఆయన ఇలా చెబుతారు, "మీ దైవత్వాన్ని తెలుసుకోండి". కానీ వారి అనేక జన్మలలో కర్మలను మోస్తూ ఉన్న సామాన్యుల కొరకు, దానిని అర్థం చేసుకోవడం కూడా సాధ్యం కాదు. అందుచేత ఆధ్యాత్మికులు విశ్వాసం మరియు ఇతర దైవిక గుణాలను మానవ మనస్సులో మేల్కొలపడానికి కొన్ని క్రతువులు చేస్తారు. భగవంతుని పట్ల విశ్వాసం ఉన్న వారికి ఎలాంటి క్రతువులు అవసరం లేదు. విశ్వాసమున్న వారు మరియు విశ్వాసం లేని వారు కూడా ఆత్మను తెలుసుకోవడం ద్వారా భగవంతుని తెలుసుకోవడమనే లక్ష్యాన్ని కలిగి ఉంటారు. కానీ ప్రజలు, ఈ క్రతువుల అంతిమ లక్ష్యాన్ని కోల్పోయి, వారి బహుళ అహంభావం యొక్క మోహంలో విశ్వాసాన్ని కోల్పోతారు. అది వారిని తమ అంతిమ లక్ష్యం నుండి దూరంగా ఉంచడమే కాకుండా, వారిలో సామరస్యాన్ని కలిగించలేదు. కాబట్టి, మొదటి నీతి అనేది నేరుగా ఇలా చెప్పబడింది: మార్గంలో పురోగమించిన వారికి, మార్గమధ్యంలో ఉన్నవారికి, ఇంకా ఆరంభించని వారికి. "మీ దైవత్వాన్ని పెంపొందించుకోండి"

దైవత్వాన్ని పెంపొందించుకోవడం అంటే మెరుగైన జీవితం కొరకు ప్రార్థనలు చేయడం కాదు. అది, మనం కేవలం ఎలా అనుభూతిని చెందుతున్నామో మన స్వభావాన్ని కోరుకోవడం. విశ్వాసం మరియు భక్తిని చాలా కారణాల కొరకు ప్రదర్శిస్తారు: సంపద పొందడానికి, మంచి ఆరోగ్యాన్నిపొందడానికి, సమస్యలను పరిష్కరించుకోవడానికి, మంచి స్థానాన్ని ఆనందించడానికి మొదలైనవాటికి. ఇవన్నీ దైవత్వాన్ని పెంపొందించుట కొరకు ప్రయత్నాలు

కావు. ఏదో ఒకరోజు ఎలాగోలా మాయమయ్యే అదనపు స్థితిని పెంపొందించుకొనుటకు ఇవన్నీ చేయబడతాయి. కోరుకున్న ఐహిక వస్తువులు పొందిన తరువాత కూడా, జనులు మరిన్ని ఐహిక వస్తువులను కోరుకుంటూ ఉంటారు. బదులుగా, భగవంతుని కొరకు మరియు భగవంతుని కొరకు మాత్రమే వారి దైనందిత జీవితంలో ఒక భాగం అంకితం చేయాలి. ఇది మాత్రమే 'దైవత్వాన్ని పెంపొందించుకోవడం' గా తీసుకోబడుతుంది. ఇది వారి దైవత్వాని కొద్ది కొద్దిగా పెంపొందించి, అంతర్గత శక్తిని మరియు పరిపక్వాని అందించి, ప్రపంచాన్నంతటినీ ఆత్మలో భాగంగా అనుభూతి చెందునట్లుగా చేస్తుంది. ఇక్కడ, దైవత్వాన్ని పెంపొందించుకోవడనికి నేను ఎలాంటి పద్ధతిని సూచించలేదు. అది వారి వారి స్వంత స్వీకరింపుకే వదలివేయబడింది.

సరళమైన మాటలలో చెప్పాలంటే, "దైవత్వాన్ని పెంపొందించు కోవడం" అంటే భగవంతుని కొరకు అంతర్గతంగా ప్రేమ మరియు తీవ్రమైన కోరికను పెంపొందించుకోవడం అని అర్థం. భగవంతుడు అన్ని ప్రాణులలో ఉన్నాడు అని అంటే 'ప్రాణులన్నింటి కొరకు ప్రేమను పెంపొందించుకోవడం' అతని/ఆమె స్వంతమైనవాటితో సహా - అని అర్థం.

2. ప్రాణులకు హాని కలిగించకండి:

రెండవ నియమం 'ప్రాణులకు హాని తలపెట్టకండి'. భౌతికంగ హాని కలిగించడం మాత్రమే హాని కాదు - లంచగొండి తనం, మోసం చేయడం, అహంభావం, అవమాన పరచడం వంటి సరికాని చర్యల ద్వారా కలిగించు మానసిక హానులు కూడా హానులే. తప్పుడు సిద్ధాంతాలు, బలవంతపు అనుబంధాలు, మతాలలో రాజకీయాలు మరియు వ్యాపారాలు కూడా ఆత్మకు హాని కలిగిస్తాయి. నమ్రతగా ఉండకపోతే, క్రమశిక్షణతో ఉండకపోతే, సరిగా ఉండకపోతే, అప్పుడు మరొకరిని బాధపెడతారు; ఒకరకంగా తనను తానే బాధపెట్టినట్లే. "ప్రాణులు" అంటే మీరు కూడా అని అర్థం. అంటే అజ్ఞానంతో మిమ్మల్ని మీరే బాధపెట్టుకోకండి!

3. ప్రకృతితో మమేకమై జీవించండి:

మనల్ని మనం తెలుసుకోవడమనే ప్రక్రియలో భగవంతుడు మనకు పాఠాలను బోధించుటకు ప్రకృతిని సృష్టించాడు. కానీ మన పరిమిత మరియు కలుషిత పరిజ్ఞానముచే మనం ప్రకృతికే బోధించబోతాము, 'ఈ పాఠాలు' మనందరినీ బాధపెడతాయి. ప్రకృతి ధర్మాలను గౌరవించకుండానే మనం జీవించగలమని ప్రకృతికి మనం తెలపాలనుకుంటాము. భగవంతుడు పరమాణువు యొక్క శక్తిని మనకు తెలియజెబుతాడు. మనం దానిని నగరాలను నాశనం చేయడానికి ఉపయోగిస్తాము మరియు ఇంకా ఎన్నో సముద్ర ప్రాణులను బల్లులను 'పరీక్షించడం' అనే రూపంలో నాశనం చేస్తున్నాము. ప్రాణులు మాత్రమే కాదు, కానీ భౌగోళిక సమతుల్యం కూడా మన పరిజ్ఞానంవలన నాశనమవుతూంది. ఓజోన్ పొరకు రంధ్రం పడింది; భూమి యొక్క ఉష్ణోగ్రత పెరిగింది; ధృవాల వద్ద గల హిమము అసాధారణంగా కరుగుతోంది. మనం ప్రకృతితో యుద్ధం చేయకూడదు. ఆమె రహస్యాలన్నీ మనం వెల్లడించలేము. కానీ, మనం ఆశోధనను అంతర్ముఖం చేయగలిగితే, వీటివెనకాల ఉన్న గొప్ప శక్తిని

తెలుసుకోగలుగుతాము. ప్రకృతితో మమేకం చెందువారికి భగవంతుడు సహాయపడతాడు. కాబట్టి, పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచండి, తోటిప్రాణులతో స్నేహంగా ఉండండి మరియు భౌగోళిక బాగోగుల విషయంలో మీ స్వేచ్ఛా మనసు తన ఇష్టం వచ్చినట్లు నడచుకోవడానికి వీలుకల్పించకండి.

సామాన్యులకు ఇక్కడ ఒక కీలకమైన పాత్ర ఉంది. పర్యావరణంతో స్నేహంగా ఉండాలని తీర్మానం చేస్తుకోవాలి. అది కష్టమైనదేమీ కాదు. ఈ క్రిందివాటిని తన వ్యక్తిగత జీవితంలో ఒకసారి పరీక్షించుకోవాలి. వారు ధూమపానంతో, అధిక వాహన పొగలతో, ఉమ్మడంతో మరియు శరీరంనుండి ధూళులను తొలగించుటలో బహిరంగ ప్రదేశాలను కలుషితం చేయకుండా తమను తాము నియంత్రించుకోవాలి. తన ఇంటిని తన అపరిశుభ్ర ప్రవర్తనతో కలుషితం చేయరాదు. తన ఇంటిలోని ధూళులన్నీ సరియైన చోటికే చేరుకునేటట్లుగా చూసుకోవాలి - వీధులలో మరియు బహిరంగ ప్రదేశాలలో కాదు. అతను నీటి వనరులను కలుషితం చేయరాదు. తన ప్రాంతంలో ఉన్న వెట్లను సంరక్షించాలి. వినోదంకొరకు లేదా డబ్బు కొరకు ఏ ప్రాణినీ వేటాడరాదు.

4. మీ తల్లిదండ్రులను గౌరవించండి:

తమ శక్తితో ప్రపంచంలో దేనినైనా పొందవచ్చు - పిడికిలి తో లేదా పిస్టల్ తో. కానీ దైవిక జ్ఞానాన్ని పొందడంలో ఇవేవీ సహాయపడవు. వినయవంతులైన భక్తులను మాత్రమే భగవంతుడు దీవిస్తాడు. నమ్రత మరియు అణకువ అంటే ఏమిటి అని తెలుసుకోవడానికి భగవంతుడు, ప్రతి ఒక్కరికీ తల్లిదండ్రులను ఇచ్చాడు. (కొంతమందికి తల్లిదండ్రులు జీవించి ఉండరు లేదా తెలిసి ఉండరు, కానీ తల్లిదండ్రులు లేని మానవులు ఈ భూప్రపంచంలో ఉండరు, అయినా అలాంటి వారు భగవంతుని ఇతర మార్గాలద్వారా లేదా భగవంతుని ద్వారానే నమ్రతను నేర్చుకోవాలి). పిల్లలు వారి తల్లిదండ్రుల పట్ల వినయంగానూ నమ్రతతోనూ వ్యవహరించాలి. మరియు తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆదర్శప్రాయమై ఉండాలి. మనం ప్రేమను సహజంగ ఉండడానికి వీలుకల్పిస్తే, బేషరతు ప్రేమ ఉంటే ఎవరిపట్లైనా నమ్రత కలిగి ఉండవచ్చు. ఒకవేళ నమ్రత అనేది బలవంతంగా లేదా ఏదైనా ఆశించి జరిగితే, అప్పుడు అది నిజమైన నమ్రత కాదు. తల్లిదండ్రులు మరియు పిల్లలు సహజంగానే అనుబంధాలను కలిగి ఉంటారు. అందుకే పిల్లలు తమ జీవితమంతా తల్లిదండ్రులను గౌరవించాలి. తల్లిదండ్రులు మరియు పిల్లల మధ్య అభిప్రాయ బేధలుండవచ్చు కానీ వినయం మరియు దాని మూలం మారకూడదు. సన్యాసులైన ఆది శంకరాచార్య మరియు రమణ మహర్షి వంటివారు కూడా, తమజీవితాలలో అభిప్రాయ బేధాలున్నప్పటికినీ, తమ తల్లిదండ్రులకు (ప్రత్యేకంగా తల్లికి) వీడ్కోలు పలికారు. పరిస్థితి అలా ఉంటే, ఐహిక జనుల గురించి ఆలోచించండి. మన తల్లిదండ్రులను గౌరవించడానికి మనకు కారణాలు అఖ్ఖరలేదు. మనం దానిని చేయాలంతే.

5. 'ఒక పురుషునికి ఒకే స్త్రీ' అనే నియమాన్ని పాటించండి:

ఇది కేవలం లైంగిక కోరికను నియంత్రించడానికే కాకుండా అన్ని కామములను - కోరికలను నియంత్రించుటను మనకు గుర్తుచేస్తుంది.

ఇంద్రియ ఉద్రేకాలు మనలను నిజమైన గుర్తింపునుండి దూరంగా తీసుకెళతాయి. అందుకే, సన్యాసులు అన్ని ఉద్రేకాల నుండి, ప్రత్యేకంగా లైంగిక ఉద్రేకం నుండి, దూరంగా ఉంటారు. కానీ ఐహిక జనులు ఇంద్రియ సుఖాలను త్యజించుటకు ధైర్యాన్ని కలిగి ఉండరు. వారు వారి లైంగిక దాహం తీర్చుకోవడంలో అంత కఠినంగా ఉందలేరు. వారు వారి వ్యవహారాలలో ఎలాంటి జోక్యం లేదా చొరబాటు ఉండకూడదని కూడా అనుకుంటారు. అందుకే ఒకరితో ఒకరికి బంధాన్ని వివాహ బంధం ద్వారా నీతి మరియు చట్టపరమైన పునాదులపై సూచించబడింది. సన్యాసులు కామాన్ని త్యజించగలరు, ఎందుకంటే వారికి అత్యుత్తమ ఆనందం తెలుసుగనుక. అలాగే, ఇంద్రియ ఉద్రేకాలపై నియంత్రణ ఉండడం కొరకు, తన ఏకాగ్రతలను - ఉద్రేకాలల లేక భావోద్వేగాలల పై స్థాయిలకు మళ్ళించాలి.

సాధారంగా, ఇస్లాంలో తప్ప, మిగిలిన వాటిలో జనులు కేవలం ఒక జీవిత భాగస్వామితో జీవించడానికే ఇష్టపడతారు. ఇస్లాంలో కూడా, ఈ కాలంలో ఒక జీవితభాగస్వామితోనే జీవించాలని అనుకుంటున్నారు. ఇస్లాం లో బహుభార్యత్వం అనేది తప్పని సరికాదు. అది కేవలంఒక అభిప్రాయం మాత్రమే. ఖురాన్-4:3 లో అల్లా ఇలా చెబుతారు: "మీరు అనాథలతో సరిగా వ్యవహరించలేకపోతారని భావిస్తే, మీకిష్టమైన స్త్రీలను, ఇద్దరిని లేక ముగ్గురిని వివాహం చేసుకోండి, కానీ వారందరితోనూ మీరు సరిగా వ్యవహరించలేకపోతారని భావిస్తే అప్పుడు ఒకరినే వివాహం చేసుకోండి" . మొదటి అంశం ఏమిటంటే ఇస్లాంలో బహుభార్యత్వం అనేది కీలకమైన పరిస్థితులలో - అంటే యుద్ధ కాలంలో అనుమతించబడింది. రెండవ అంశం ఏమిటంటే సరిగా వ్యవహరించువారి కొరకు చెప్పబడింది. మరియు ఖురాన్ (4:129) కేవలం ఒకరికంటే ఎక్కువ భాగస్వామ్యం కలిగి ఉండు సాధారణ మానవ సంభావ్యతను అధిగమిస్తుంది. అందుకే ఇస్లాంలో బహుభార్యత్వము అనుమతించబడింది, కానీ తప్పనిసరికాదు. ఇస్లాం కూడా ఒకరికి ఒకరు అనే నియమాన్ని చెబుతుంది.

మరింత ముఖ్యమైనదేమిటంటే అంతర్గత క్రమశిక్షణ - అంతర్గత జీవనం యొక్క స్వచ్ఛమైన మార్గము. అన్ని మతాల చరిత్రలలోనూ బహుభార్యత్వం కలిగిన ఆధ్యాత్మిక సన్యాసులు ఉన్నారు, అయినా వారు భగవంతునిచే ప్రేమించబడ్డారు. కానీ, అవి కొన్ని ప్రత్యేక పరిస్థితులలో సంభవించినవి. అవి అందరికీ వర్తించవు.

"ఒకరికి ఒకరితోనే సంబంధం ం అనేది సామాజిక మరియు ఆధ్యాత్మిక జీవనానికి ఎల్లప్పుడూ మంచిది. ఇది ప్రకృతి ధర్మం కూడా. పురుషునికి స్త్రీ నిష్పత్తి అనేది దీనికి ఋజువు. ఇది ప్రపంచం అంతటా బాగా సమతుల్యం చేయబడి ఉంది. పురుషులు మరియు స్త్రీల సంఖ్యలో ఎలాంటి అమితత్వము లేదు. అది ఎల్లప్పుడూ సమానంగానే ఉంటుంది.

అల్పమైన కారణాలకు కూడా, కొంతమంది సంబంధాలను తెంచుకుంటరు లేదా అనవసర సంబంధాలను జోడించుకుంటారు. ఇది సరియైనది కాదు. సామాన్యుని అంతర్గత జీవితంలో పర్యావరణ శక్తి, నిశ్శబ్ద తీవ్రమైన వణుకులను పుట్టిస్తుందనేది సత్యమే. మనం బాహ్యా వాతావరణానికి బలిపశువులు కాకూడదు. ఎలాగోలా మనమంతా భవిష్య తరం కొరకు మరియు మన కొరకు కూడా, కుటుంబంతో కలిసి జీవించాలి. మనం మన మాటలద్వారా, చేతల ద్వారా యువతరానికి మంచి ఉదాహరణలుగా ఉండాలి. హృదయంలో సద్భక్తి ఉంటే అది సహజంగా మరియు సులభంగా జరుగుతుంది.

విశ్వాసంగా ఉండడానికి, ఆ జంట ఒకరినొకరు ప్రేమించుకోవాలి, స్థూలంగా - కేవలం భౌతిక దృష్టితోనే కాదు. వారు ఒకరినొకరు హృదయం మరియు ఆత్మద్వారా తెలుసుకోవాలి. వారు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కలిసి కట్టుగానే ఉండాలి. వారు తమ పిల్లలను ప్రేమతో మరియు క్రమశిక్షణతో పెంచడంలో తమ పరస్పర పాత్రలను జాగ్రత్తగా నిర్వహించాలి. వారు ఒకేరకమైన ఆధ్యాత్మిక ఆదర్శాలను కలిగి ఉండాలి. అప్పుడు, వారు ఈ నియమానికి సహజంగానే కట్టుబడి ఉండగలరు. ఈరోజుల్లో అలాంటి జంటను చూడడం చాలా అరుదు. అందుకే "ఒకరితో ఒకరే జీవించడం" అనేది జంటల మధ్య విస్తృత అవగాహన మరియు పరస్పర గౌరవాలను కలిగి ఉంటుంది.

చాలా మటుకు మతాలు, భగవంతుని, సామాన్యునికి అందకుండా ఎంతో దూరంలోని స్థానాన్ని కేటాయించినా కూడా, భారతదేశ పురాతన మరియు ఇప్పటికీ జీవించియున్న సంస్కృతి ఇలా చెబుతోంది, "భగవంతుడు మీలోనే ఉన్నాడు". మొట్టమొదటి నీతి - దైవత్వాన్ని పెంపొందించుకోవడం - అనేది నొక్కివక్కాణించబడింది మరియు భారతదేశంలో ఎంతో మంది ద్వారా చేసి చూపబడింది. ఆ సంఖ్య అనంతం. భారతదేశంలో, తరాల నుండీ ప్రకృతి గౌరవించబడింది మరియు ఆరాధించబడింది. కానీ ప్రస్తుత తరం ఈ అంశాన్ని గంభీరంగా గమనించాలి మరియు ప్రకృతితో మమేకం అగుటకు ప్రయత్నించాలి. ఒక పురుషునికి ఒకే స్త్రీ అనే నీతి, భారతదేశంలో విస్తృతంగా అంగీకరించబడిన ఒక నియమము. ఈ నీతి, పురాతన వేదాలలో నొక్కి చెప్పబడింది (సత్యవంతుడు - సావిత్రి, అత్రి మహర్షి - అనసూయాదేవి, రాముడు - సీత కథలు) మరియు దీనిని అనుసరించువారు ఇప్పటికీ ఉన్నారు. ఇక్కడ తల్లిదండ్రులు గౌరవించబడతారు. దీనికి చరిత్ర మరియు దేశం యొక్క ఇతిహాసాలు తార్కాణంగా నిలిచాయి. రాముని కథ, శ్రవణ కుమారుని కథ, పరశురాముని కథ, మరెన్నో. ఇక్కడ గత తరాల నుండి ఇప్పటి వరకు అహింస అనేది బలంగా చెప్పబడింది - ఉదాహరణకు భగవాన్ బుద్ధుడు, భగవాన్ మాహావీరుడు, ఆది శంకరాచార్య, శ్రీ రామలింగ అడిగాళ్ మరియు మహాత్మా గాంధి.

గతంలో భారతీయులందరూ నీతులను ఖచ్చితంగా పాటించారని కాదు. కానీ చాలా మంది వీటిని పాటించడానికి శాయశక్తులా ప్రయత్నించారు. ఈ నీతులను చాలా మంది అనుసరించినప్పుడు, ప్రపంచంలో బాధలు, భయాందోళనలు కేవలం కొద్దిపాటిగా మాత్రమే ఉంటాయి. ప్రస్తుతం మనలో చాలామంది ఈ నియమాలను ఆచరించుటకు కొద్దిపాటి

ప్రయత్నంకూడా చేయడం లేదు. అందుకే ఇక్కడ, ఈ నీతులు నిందాస్తుతిగా నొక్కి చెప్పబడ్డాయి.

ప్రతి ఒక్కరికీ ఈ నియమాలు గుర్తు చేయడానికి, నేను మరియు నా తల్లిగారు ఇద్దరూ కలిసి ఐదు నియమాలతో మూడు దేవాలయాలలో ఒక రాతిశాసనాన్ని తమిళం, ఆంగ్లము మరియు తెలుగులో స్థాపించాము. ఆ రాతి పైభాగంలో మధ్యలో *లింగమును* కూడా చెక్కాము. ఇరువైపులా నంది మరియు ఒక దీపాన్ని ఉంచాము. ఈ నీతులు చెక్కబడిన శిల్పాలను ఉంచిన దేవాలయాలు: 1. శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం, మా గ్రామములో, 2. శ్రీ అరుణాచలేశ్వర దేవాలయం, ప్రక్క గ్రామంలో , 3. శ్రీ వలీశ్వర దేవాలయం, రామగిరి, ఆంధ్రప్రదేశ్ లో. ఇక్కడ సంక్షిప్త వివరణ ఇస్తున్నాను.

*లింగము* అనేది *ఈశ్వరునికి* (తండ్రి) మరియు *శక్తి* (తల్లి) కి సంకేతం.

*ఈశ్వరుడు* సత్యాన్ని సూచిస్తాడు (సర్వవ్యాపి లేక ఉనికి లేక సత్యం). *శక్తి* చిత్ (శక్తి లేక తెలివి) ని సూచిస్తుంది. ఇవి రెండూ వేరు కాదు - కనబడకుండా ఉన్న ఒకే అంశము. ఎద్దు అనేది ఆత్మ (కుమారుడు)కు సంకేతం. అది సత్ మరియు చిత్ లను తన ఆత్మలో భాగంగా తెలుసుకుంటే, అపుడు అది పరమానందంలో మునిగి తేలుతుంది; అది మోక్షాన్ని పొందుతుంది. *ధర్మమనేది* తండ్రి, తల్లి మరియు కుమారునికి మధ్య అనుసంధాన కర్త. *ధర్మము* అనేది సత్యానికి (ఆత్మ లేదా జీవుడు అనేది ప్రతి ఒక్కరిలోనూ ఉన్న సత్యం) తోడ్పడుతుంది. సత్యమనేది స్థిరమైనది. *ధర్మమనేది* పరిస్థితిని బట్టి మారుతూ ఉంటుంది. ఉదాహరణకు, 'ఇతర ప్రాణులకు హానికలిగించకండి' అనేది సత్యంయొక్క నియమం. అది ప్రతి ఒక్కరికీ ప్రతి చోటా వర్తిస్తుంది. ఈ నియమాన్ని, నేరస్థులను శిక్షించు సమయంలో, *ధర్మము* అధిగమిస్తుంది. అది సత్యానికి తోడ్పడుతుంది అందుకే అది ధర్మము. అమాయక ప్రజలకు హాని కలిగించినపుడు అది అధర్మము. ధర్మము మరియు అధర్మము రెండూ జీవుల చేతుల్లో ఉంటాయి (శరీరంతో ఆత్మలు). జీవుడు తన చర్యలను ఎంపికచేసుకొను స్వేచ్ఛను కలిగి ఉంటాడు. అది *ధర్మాన్ని* అనుసరిస్తుంది. అది అధర్మాన్ని స్వీకరిస్తే, అది బాధపడుతుంది. మొదటి ఐదు నియమాలు ప్రతి ఒక్కరు అనుసరించవలసి న ప్రధాన *ధర్మాలు*. ఈ నియమాలకు విశ్వసనీయమైన అనుసరణతో స్వర్గం వైపుకు దారి తెలుస్తుంది. లింగంకు ఇరువైపుల ఉన్న దీపాలు జ్ఞాన మరియు ప్రేమ చక్షువులను సూచిస్తాయి. ఈ కళ్ళతో మాత్రమే మనం సత్యాన్ని లేదా ఆత్మను లేదా పరమాత్మను తెలుసుకోగలము.

ఈ నియమాలు భారతదేశానికి మాత్రమే కాదు; ఇవి అందరికీ వర్తిస్తాయి. సనాతన *ధర్మమును* విశ్వసించువారు - సరియైన జీవనం కలిగిన వారు - ఈ నీతులను యథాతథంగా అంగీకరిస్తారు. అది మాత్రమే చాలదు. వారు తమ జీవితాలలో వాటిని పాటించడానికి ప్రయత్నించాలి. దేశం, మానవులందరూ, ప్రపంచమంతా, బాగుండాలంటే అందరూ అందించగలడానికి ఇది నిజమైన తోడ్పాటు మరియు తన స్వంత ఆత్మకు ఇది చాలా ముఖ్యం.

# నా పాత్ర : సందేశాన్ని వ్యాపింపజేయడం

**భారతదేశపు ఆదర్శాలు:**

భారతదేశపు మతములు మరియు సంస్కృతి అనేవి ఒకే మూలాన్ని కలిగి ఉంటాయి - భగవంతుని అన్వేషించడం. భగవంతుని రెండు కళ్ళతో చూడవచ్చు - జ్ఞాన చక్షువు మరియు ప్రేమ చక్షువు. ఈ నేత్రాలను పెంపొందించుకొనుటకు భారత మాత తన శ్రేష్ఠమైన పురుషుల ద్వారా ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తుంది.

జ్ఞాన చక్షువు (జ్ఞానము) భగవంతుని లేక ఆత్మను అన్వేషించుట:

ఇది వాస్తవాన్ని తెలుసుకోవాలనే కోరికతో ఆరంభమవుతుంది. ఇలాంటి కోరిక కలగడమే ఒక గొప్ప విషయం. సత్యాన్ని తెలుసుకోవాలనే తీవ్రమైన కోరిక గలవారు, ఏదో ఒక మార్గంలో పొందుతారు. వారు నిరీక్షణలను అందుకోలేకపోయినా కూడా, వారి కోరిక వారిని ప్రయత్నించుటలో ముందుకు నడిపిస్తుంది. భారతదేశంలో దీనికి ఎలాంటి ప్రత్యేక పద్ధతి లేదు, అది ప్రతి ఒక్కరి విషయంలో వారి మనస్తత్వం, పరిపక్వత మరియు కారణం, గతజన్మల ప్రభావం బట్టి ఉంటుంది.  వాస్తవాన్ని తెలుసుకోవడమనే తీవ్రమైన కోరిక ఉంటే మాత్రమే సరిపోదు. ఈ కోరికకు జీవితాన్నే సమర్పించడానికి, తన వాస్తవం తెలుసుకోవడంలో నిజాయతీతో మరియు క్రమశిక్షణతో మెలగాలి. ఒకవేళ కుటుంబంలో ఉంటే, అతను కుటుంబ జీవితానికి సంబంధించిన ధార్మిక మార్గాలకు కట్టుబడి ఉండాలి. ఒకవేళ సన్యాసాన్ని స్వీకరిస్తే, అతను సన్యాసత్వం కొరకు సూచించబడిన ధర్మాలను పాటించాలి. మీరు ఏమార్గాన్ననుసరించినా కూడా మీపట్ల నిజాయతీగా ఉండండి మరియు ప్రయత్నిస్తూనే ఉండండి. ఇది భగవంతుని కోరుకోవడానికి మూలమైనది.

సనాతన ధర్మము (మతపరమైన నియమాలు) సత్యానికి దారితీస్తాయి. మతపర సంస్కృతి అనేది వాస్తవాన్ని తెలుసుకోవడానికి ఒక మంచి ఆరంభాన్నిస్తాయి. ఈ క్షణంలో ప్రపంచానికి దీని అవసరం ఎంతో ఉంది. అందుకే నేను ఈ సాంస్కృతిక అంశాలకు అదనపు ప్రాధాన్యతను ఇవ్వాల్సి వస్తోంది. అందుకే అంతిమ సందేశమనేది సత్యం (భగవంతుడు మన భూమిలోనే ఉన్నాడు) లోనే ఉందనే విషయాన్ని, నేను ధర్మంపై ఆధారపడిన సాంస్కృతిక విలువలను కలిపి చెప్పాల్సి వస్తోంది.  ఈ సంపూర్ణ అంశం యొక్క ఉద్దేశం భగవంతుడు మన భూమిలోనే ఉన్నాడనే సమాచారాన్ని వ్యాపింపజేయడమే అయినా కూడా, ఇక్కడ ఈ విభాగంలో నేను సాంస్కృతిక విలువల గురించి ఎక్కువగా మాట్లాడాను.

భారతీయ సంస్కృతి అనేది వ్యక్తి యొక్క దైవత్వానికి బలం చేకూరుస్తుంది మరియు కుటుంబం మరియు ఇతరులలో సరియైన ధర్మాన్ని సూచిస్తుంది. అంతర్గత వాతావరణం మరియు బాహ్యావాతావరణం, రెండూ, అంతర్గత దైవత్వం మేలుకొల్పడం ద్వారా బలోపేతం చేయబడతాయి.

భారతీయ సంస్కృతి మరియు మతాలు, వాస్తవాన్ని తెలుసుకోవడంలో కేంద్రీకృతమై ఉన్నాయి. విశ్వశాంతి  అనేది దానిని అణువణువునా అనుసరిస్తుంది. భారతదేశం తన ఉత్తమ

కాలాలలో ఉన్నట్లుగా మనం భారతదేశ మతపర సంస్కృతులకు మరింత కట్టుబడి కలిగిన అంకిత భావం కలిగిన మానవులుగా ఉండగలిగితే, అప్పుడు మనం మరింత శాంతియుత దేశాన్ని, తద్వారా మెరుగైన ప్రపంచాన్ని చూడగలము.

**ప్రేమ చక్షు (ప్రేమ) ద్వారా ఇతరులను సేవించడం:**

ఫలితాలను ఆశించకుండా సేవలను చేయడం కూడా ఒక సాధనే. భగవంతుడు ఫలితాల విషయాన్ని చూసుకుంటాడు. మీ చుట్టూ ఉన్న వారికి సేవలను అందించండి - అవి ప్రాణులైనా సరే లేదా వాతావరణమైనా సరే. మీరు సంపూర్ణ హృదయంతో సేవచేయలేకపోతే, అప్పుడు కనీసం మీరు ప్రాణులకు లేదా వాతావరణానికి, మీ ఆలోచనలు, మాటలు మరియు చేతల ద్వారా, దేనికీ హాని తలపెట్టకండి. ఇదే ఒక గొప్ప సేవ.

భారతీయ సంస్కృతి అనేది, ఆత్మ విచారణ మరియు సేవ అనే ఈ ఆలోచనలను ప్రతి ఒక్కరిలోనూ చొప్పిస్తుంది. జ్ఞాన నేత్రం, అంతర్గతంగా ఉన్న భగవంతుని చూపుతుంది. ప్రేమ నేత్రం మన చుట్టూ ప్రతి ఒక్క చోటా భగవంతుని చూపుతుంది. అతను సన్యాసి గానీ, లేదా గృహస్థుడు గానీ - అతను ఈ రెండు నేత్రాలను వికసింపజేయాలి - యోగా, భక్తి, ఆధ్యాత్మిక గ్రంధాల విశ్లేషణ మొదలైన వాటి ద్వారా. సామాన్యులందరికీ ఇతరులకు సేవలనందించడం కూడా సూచించబడింది.

ఆత్మ మరియు ఇతర ప్రాణుల మధ్య ప్రకృతి నిలిచి ఉంది. వాస్తవం తెలుసుకున్నవారు ప్రకృతిని వారిలో భాగంగ చూస్తారు; మిగిలినవారు దానిని వేరుగా చూస్తారు. ఎవరైనా సరే, ప్రకృతిని గౌరవించాలి. ప్రకృతికి సేవలను అందించాలి. ఇది సామాన్య నియమం.

**కుటుంబ విలువలు:**

భగవంతుని తెలుసుకోవడానికి మరియు ఇతరులకు సేవ చేయడానికి, కొన్ని ఇతర సామాజిక ఆదర్శాలను కూడా నేను గుర్తుచేయదలచుకున్నాను. అవి జనుల యొక్క తక్షణ మరియు సమీప సామాజిక అవగాహనలో - కుటుంబాలు చేర్చబడ్డాయి. ఇక్కడ చాలామంది కుటుంబాలుగా ఉన్నారు. అన్నిదేశాల విషయంలో కూడా ఇలాగే ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను. ఏ దృక్కోణం చూసినా కూడా; దాదాపు అందరూ కుటుంబంలో మునిగితేలేవారే. వాస్తవాన్ని తెలుసుకున్న గురువులు కూడా కుటుంబ సభ్యులలాగే ప్రవర్తిస్తారు, అంటే వారు మరింత శ్రద్ధతోమరి పేమతో ప్రపంచాన్నంతా తన కుటుంబంగా భావిస్తారు. భగవంతుడు కూడా తన భాగస్వామి మరియు పిల్లల రూపంలో, కుటుంబ నిర్మాణంలో భాగంగా చేయబడ్డాడు. వాటికి ఆధ్యాత్మిక అంతరార్థం ఉంటుంది, అయినా కుటుంబం యొక్క ప్రభావం మరియు ప్రాధాన్యత ఇక్కడ అంగీకరించబడింది. నేను కుటుంబ జీవిత సరళిని ఇక్కడ చెప్పడం లేదు. చాలా మంది కుటుంబాలలోనే నివసిస్తున్నారని మాత్రమే చెబుతున్నాను. కాబట్టి, ఆనందకరమైన కుటుంబాల కొరకు కొన్ని మూల నియమాలు సూచించబడ్డాయి. అవి జ్ఞాన మరియు ప్రేమ నేత్రాలను కూడా వెలిగించగలుగుతాయి. తల్లిదండ్రుల పట్ల గౌరవం మరియు ఒకరికి ఒకరే జీవితభాగస్వామి

సంబంధం కలిగి ఉండుట అనేవి కుటుంబంలో నివసించువారికి సూచించబడిన ముఖ్యమైన నియమాలు. ఇవి రెండూ ప్రేమపూర్వక మనస్థత్వానికి మరియు స్వీయ క్రమశిక్షణకు ఒక ఆచరణాత్మక రూపాన్నిస్తాయి. మొదటి నీతి మనకు సేవా మనస్తత్వానికి ఒక ఆచరణాత్మక రూపాన్నిస్తుంది. వాస్తవంగా మొదటిది ఇక్కడ ఒక విధిగా చూడబడుతుంది - సేవగా కాదు. రెండవనీతి భగవంతుని లేదా ఆత్మను దగ్గరగా కోరుకొనుటకు చెప్పబడింది, ఎందుకంటే అది ఇంద్రియాలు మరియు మనస్సుపై నియంత్రణతో ముడిపడి ఉంది కాబట్టి. ప్రస్తుతం దేశంలో, ఈ కుటుంబ నియమాలు ఎన్నో కుటుంబాలలో చెప్పబడి పాటించబడుతున్నాయి. వివిధ మతపర నేపథ్యాలలోని ప్రజలు ఈ కుటుంబవిలువలలో కలిసి బ్రతుకుతున్నారు. ఈ నీతులను ఆచరించడం, ఆధ్యాత్మిక ఉద్భవానికి తోడ్పడుతుంది, ఎందుకంటే ఈ నీతులు, ఇంద్రియ నియంత్రణ మరియు మనకు అందివ్వబడిన దానికి కృతజ్ఞత మరియు సంతృప్తిని సూచిస్తాయి. కానీ, ఇప్పుడు, ఈ కుటుంబ నియమాలు తమ ఆచరణాత్మక ప్రాధాన్యతను అనేక కారణాలవలన కొద్ది కొద్దిగా కోల్పోతున్నాయి. మనం స్వీయ క్రమ శిక్షణ మరియు నిస్వార్థపూరిత ప్రేమ ద్వారా మన కుటుంబాలను పునరుద్ధరించుకోవాలి.

అందుకే మనం, శతాబ్దాలుగ ఉన్న ఈక్రింది  మతపరమైన సాంస్కృతిక విలువలను పాటిస్తున్నాము, వీటికి భవిష్యత్తులో నిజాయతీతో కూడిన ఆచరణ అనేది అవసరం - "భగవంతుడు మన భూమిలోనే ఉన్నాడు" అని భావించడానికి.

1. మీలోని దైవత్వాన్ని పెంపొందించుకోండి
2. ప్రాణులకు హాని తలపెట్టకండి
3. ప్రకృతితో మమైకం కండి
4. మీ తల్లిదండ్రులను గౌరవించండి
5. ఒక పురుషునికి ఒకే స్త్రీ అనే నియమాన్ని ఆచరించండి

భారతదేశంలో మూలాలు కలిగియున్న అన్ని మతాలు, అంటే బౌద్ధమతం, జైన మతం మరియు సిక్కు మతం, అన్నీ కూడా ఈ నీతులకు మద్దతునిస్తున్నాయి. తరువాత, నేను క్రైస్తవమతంలో సూచించబడిన నియమాలు కూడా ఈ నీతులకే మద్దతు ఇస్తున్నట్లుగా కూడా తెలుసుకోగలిగాను. భగవంతుని కోరుకోవడం, అహింసను అభ్యసించడం, ఇంద్రియ నిగ్రహం, తల్లిదండ్రులకు ఋణపడి ఉండడం - ఈ విలువలన్నీ అన్ని వాస్తవ మతాలలో కూడా సర్వ సాధారణం.  అవి కుంటుంబాలు కలిగిన, పేదవారి నుండి ధనవంతుల వరకు, సామాన్యుని నుండి జ్ఞాని వరకు, సేవకుడి నుండి రాజువరకు, అందరికీ ఒకేరకంగా ఉంటాయి.  సర్వసంగ పరిత్యాగులు కూడా మొదటి మూడు నీతులకు కట్టుబడి ఉండాలి మరియు కుటుంబ ధర్మాల స్థానంలో వారికి మరింత కఠిన నియమాలుండాలి.  ఇది మొత్తం ప్రపంచానికంతా వర్తిస్తుంది. కానీ, నీతులను ఆచరించడమనే విషయానికొస్తే, భారతదేశం మొదటిస్థానాన్ని ఆక్రమిస్తుంది. ఈ విధమైన మొదటి స్థానాన్ని స్వేచ్ఛ మల్టీమీడియా మరియు అసమగ్ర విద్య ద్వారా

లాగేసుకోబడుతున్నాయి. అయినా, మనం మెరుగ్గా చేయగలమని నేను చెప్పగలను. అందరి మేలు కొరకు, ప్రపంచానికి భగవంతుని తెలుసుకున్న ప్రాణులను భారతదేశం సృష్టించగలదు.

మరిన్నినీతులయిన 'మీ పిల్లల పట్ల మంచి శ్రద్ధ వహించండి' మరియు 'నిజాయతీగా సంపాదించండి' అనేవి ఈ పట్టికలో ఎందుకు చేర్చబడలేదని అడగవచ్చు. అలాంటి నీతులను పాటించడం అనేది చాలా అవసరమే. అలాంటి నీతులేవైనా సరే, 'మీ దైవత్వాన్ని పెంపొందిచుకోండి' మరియు 'ప్రాణులకు హాని తలపెట్టకండి' అనే మొదటి రెండు నీతుల కోవలోకే వస్తాయి. కుటుంబానికి బద్ధుడుగా ఉండి ఇతరులను బాధపెట్టుటకు భయపడితే, అతను తన పిల్లలకు అన్యాయం చేయడని అర్థం; అలాంటివారు తమ పిల్లలను బాగా చూసుకోగలడు. అలాగే ఎలాపడితే అలాగ సంపాదించడం అనేది తప్పకుండా ఎవరికోఒకరికి బాధను కలిగిస్తుంది - అందుకే 'ప్రాణులకు హాని తలపెట్టకండి' అనే నీతికి కట్టుబడితే - వారు అక్రమంగా సంపాదించరు. ఎవరైనా తాము ఎవరినీ బాధపెట్టడంలేదని అనుకున్నాకూడా, తమ చేతనత్వాన్ని బాధపెడతారు, అతను తన దైవత్వాన్ని అవరోధించడం ద్వారా తనను తాను బాధపెట్టుకుంటున్నాడు. కాబట్టి, మొదటి రెండు నీతులకు కట్టుబడి ఉంటే ఇతరులను లేదా తమను బాధపెట్టుకోరు. ఖచ్చితంగా చెప్పాలంటే కేవలం రెండు నీతులే ఉన్నాయి: 1. మిమ్మల్ని మీరు బాధపెట్టుకోకండి మరియు మీ ఆత్మ ఉద్భవాన్ని నిరోధించకండి. 2. మీ ఆత్మ ఉద్భవ ప్రక్రియలో ఇతరులను బాధపెట్టకండి. ఉద్భవించిన ప్రాణులు 'బాధపెట్టకుండా ఉండడం' అనే నీతిని పాటించడంతోనే ఆగరు; వారు ఇతరుల బాధలను తమ బాధలుగా పరిగణిస్తారు. ముఖ్యమైన విషయమేమిటంటే అది సహజంగానే జరుగుతుంది. అది మానవులైనా లేదా ఇతరములైనా, ఎవరైనా సరే; ఇతరుల గాయాలను మీవిగా భావించండి. ఈ భావనలున్న వారందరూ 'హిందువులు' గా పిలవబడతారు. ఈ భావన అనేది హిందూ కుటుంబం అని చెప్పబడే కుటుంబంలో జన్మించిన క్షణం నుండే రాదు. అది తన ఆత్మను మరియు ప్రతి ఒక్కరిలోనూ ఏకత్వాన్ని అర్థంచేసుకుంటేనే, దానిలోనుండి వస్తుంది.

భారతదేశం యొక్క సంస్కృతి మరియు మతాలు దీనిని మానవ నాగరికత మొదలైనప్పటి నుండి బోధిస్తూనే ఉన్నాయి. వ్యక్తిగత విలువలలు బలంగా ఉన్నవారికి - భగవంతుడు/ ఆత్మను తెలుసుకోవడం కొరకు కోరిక అనేది అత్యంత ముఖ్యమైనదిగా ఉంది. వారు ప్రపంచ మేలును కూడా కోరుతారు. వారు ప్రకృతిని లేదా ప్రాణులను బాధించరు. అలాగే, ప్రపంచ నీతులను ఇష్టపూర్వకంగా పాటించేవారు - అహింస/ ఆత్మ సంవేదన అనే ముఖ్యమైనవి - వారి ఆత్మను తెలుసుకోవడంలో కూడ పురోగమిస్తారు. ఈ రెండు అంశాలు పరస్పర సంబంధం కలిగి ఉన్నాయి. ఒకరు ఒకదానిని తీవ్రంగా తీసుకుంటే, ఇతరులు కూడా అనుసరిస్తారు. ఇవి భగవంతుని అంతర్గతంగా మరియు బహిర్గతంగా చూడగల నేత్రాలు. ఒక కంటితో కూడా, మనం ప్రపంచాన్ని చూడగలం. ప్రపంచాన్ని చూడడానికి రెండు కళ్ళు ఉండాలనేది తప్పనిసరికాదు. వేరువేరుగా కానీ, ఒకటిగా కానీ మన కళ్ళు ఒకే విషయాన్ని - అదే ప్రపంచాన్ని చూస్తాయి. రెండు కళ్ళూ ఉండడం మంచిదే లేదా కనీసం ఒక కన్ను ఉంటే కూడా మంచిదే. అంధులుగా వచ్చి వెళ్ళకండి. జ్ఞాన మరియు ప్రేమ నేత్రాలను తెరవండి. ఈ

కళ్ళను తెరవగలిగితే, భగవంతుని మీ భూమిలోనే కాకుండా అన్ని చోట్లా చూడగలరు. భౌతిక శరీరం లేకున్నా కూడా భగవంతుని చూడగలరు. స్వీయ విచారణ మరియు నిస్వార్థ సేవ - ఈ రెండూ భారతదేశ సందేశాలు. ఇవి ప్రతి ఒక్కరికీ అవసరమైన మరియు పెంపొందించుకోవాల్సిన రెండు నేత్రాలు. సేవాభావం లేని స్వీయ విచారణ జీవితాన్ని నిరంకుశంగా చేస్తుంది. స్వీయ విచారణ లేని సేవాభావం జీవితాన్ని యాంత్రికంగా చేస్తుంది. ఇది తమను తాము ఇంకా తెలుసుకోని సాధారణ ప్రాణుల కొరకు వర్తిస్తుంది. తమను తాము తెలుసుకున్నవారు ప్రత్యేకంగా ఏ సేవా చేయనవసరం లేదు. వారి ఉనికే మానవ జాతి పట్ల మరియు మిగిలిన ప్రాణుల పట్ల పోల్చలేని సేవను అందిస్తుంది. అయినా, ప్రపంచ శాంతి కొరకు తమను తాము తెలుసుకున్న గురువులంతా ఎంతో మేలు చేస్తున్నారు; వారు తమను తాము తెలుసుకోవడంతో ఆపేయలేదు. జ్ఞాన నేత్రం మరియు సంవేదనా నేత్రం - ఈ రెండూ కూడా వారికి ఎలాంటి తేడాను కలిగించలేవు. ఈ సామాన్యుడు ఈ వాస్తవాలను తెలుసుకున్న గురువుల గురించి ఏదైనా చెప్పడానికి తగినంత పరిపక్వాన్ని కలిగి ఉండకపోయినా కూడా, ఈ సామాన్య అంశాలు, అంటే, ప్రాణులకు స్వీయ-అవగాహన మరియు సేవ అనేవి ఈ ప్రపంచానికి తమ ముఖాలను చూపడానికి ఇష్టపడిన గురువులందరిలోనూ సర్వసాధారణంగా ఉంటాయి. వేదాంత సిద్ధాంతం ప్రకారం, భగవంతుని తెలుసుకున్నవాడు భగవంతుడే. ప్రతి శతాబ్దంలోనూ, భారతదేశంలో అలాంటి వ్యక్తి కనీసం ఒకరైనా ఉన్నారు. ఈ విషయంలో, భగవంతుడు మన భూమిలోనే ఉన్నాడని చెప్పడం సరియైనదే.

ఈ మూల నీతులన్నీ కూడా - స్వీయ విచారణ, స్వచ్ఛత, సంవేదన, క్రమశిక్షణ, నమ్రత - అన్నీ కలిసి దైవత్వాన్ని నింపుతాయి. అవి జ్ఞాన మరియు ప్రేమ చక్షువులను తెరుస్తాయి.

కేవలం నీతులను చూడడం ద్వారా నీతివంతుడు కాలేరని కొంతమంది చెబుతారు. అది నిజమే. ఒక సందేశాన్ని చూసినంతనే అది నన్ను ఇన్ని విషయాల గురించి వ్రాయునట్లుగా ప్రేరేపించింది. అదేవిధంగా, కొంతమంది సాంస్కృతిక విలువలను తీవ్రంగా చూసి, వారి జీవన శైలిని తదనుగుణంగా మార్చుకోవడానికి సిద్ధపడతారు.

కొంతమంది సాధారణ జీవన ప్రమాణాల పైన ఆధ్యాత్మికతలో ఎన్నో విషయాలు ఉంటాయని భావించవచ్చు. ఇది నిజమే, కానీ ధార్మికత మరియు స్వచ్ఛత ఆధారాలుగా లేకుండా పైస్థాయిలను చేరుకోలేరు.

ఈ నీతులను పాటించని కొంతమంది గురువులు మరియు భక్తులు, కూడా భగవంతుని సామ్రాజ్యాన్ని చేరుకున్నారని కొంతమంది వాదించవచ్చు. అవును, భగవంతుడు, దైవత్వం అనే పదాలను పాటించకుండా కూడా చేతనత్వం పొందిన వారు కొందరున్నారు. (ఉదా: భగవాన్ బుద్ధుడు). ప్రాణులపట్ల వివక్షతను చూపించిన తరువాత కూడా భగవంతుని దయకు ప్రాప్తులైన భక్తులు కొంతమంది ఉన్నారు. (ఉదా: యోగి కన్నప్ప). సహజ సమతుల్యాన్ని పట్టించుకోని మహాత్ములు కూడా ఉన్నారు (ఉదా: ఒక ఔషధ మొక్క కొరకు పూర్తి పర్వతాన్నే పెకిలించిన ఆంజనేయస్వామి). కొంతమంది తమ తల్లిగారితో కఠినంగా వ్యవహరించిన

తరువాత కూడా ముక్తిని పొందినవారున్నారు (ఉదా: సన్యాసి పరశురాముడు). కొంతమందికి ఒకరికంటే ఎక్కువ జీవిత భాగస్వాములున్నా కూడా భగవంతునికి ప్రీతిపాత్రులైన వారున్నారు (ఉదా: సుందర మూర్తి నయనార్, యోగి అన్నమయ్య).

వారంతా సాధారణ మానవులు కారు. వారు భగవంతుని పట్ల తమ అవ్యాజమైన మరియు స్థిరమైన ప్రేమ ఉంచినందుకు ఈరోజు పూజనీయులైనారు. సాధారణ ప్రజలు కూడా ఇలా కావచ్చు - కానీ వారు ఇలా కాలేరు. అందుకే వారిని మనం సామాన్యులు అని పిలుస్తాము.

ఈ ఐదు నీతులలో మొదటి మూడు 'సత్యం' యొక్క నీతులు. అవి ఎక్కడైనా ఏ సమయంలోనైనా మారవు. భగవంతుని కోరడం - ప్రకృతి తో మమేకం కాగల జీవితాన్ని జీవించడం - ప్రాణులన్నింటినీ ప్రేమించడం - ఇవన్నీ ప్రతి ఒక్కరికీ ప్రతి ఒక్కచోటా సాధరణమైనవి. సామాన్య మానవులకు ఈ సత్యం యొక్క నియమాలకు ఎలాంటి మినహాయింపులు లేవు. మిగిలిన రెండు నీతులు, 'ధర్మం' యొక్క నీతులు - ప్రత్యేకంగా కుటుంబం యొక్క ధర్మం. ఇవి దేశానికి దేశానికి మరియు సమాజానికి సమాజానికి మారవచ్చు. ఇక్కడ సామాన్యులు కూడా తమ వ్యక్తిగత నేపథ్యాన్ననుసరించి మినహాయింపులను పొందవచ్చు.

ఇక్కడ ఇవ్వబడిన కుటుంబ విలువలు విభిన్నమైనవేమీ కావు. ఇవి చాలామంది విషయంలో సరిగానే ఉంటాయి.

ఈ నీతులన్నీ సహజంగానే అభ్యసించబడతాయి. ఆధ్యాత్మిక సామ్రాజ్యంలో, ఒక నిర్ధిష్టమైన పనిని చేయమని చేయరాదని ఎవరూ బలవంత పెట్టరు. భగవంతుడు కూడా అలా చేయడు. సామాజిక మరియు చట్టాలు కూడా వాటికి వ్యతిరేకంగా పోవాలనుకున్నవారిని ఆపవు. గరిష్టంగా వారికి శిక్షను వేస్తాయంతే. కొంతమంది చట్టాలను అనుసరించుటకంటే శిక్షలే మేలని తలచవచ్చు. కాబట్టి, మనంచేయవలసినదేమిటంటే, ఎవరైతే తమకు సహాయం చేయాలనుకుంటారో, వారికి మనం సహాయం చేయడమే మనం చేయవలసినది. కొన్నిసార్లు, అలాంటి భక్తుల స్వేచ్ఛలో భగవంతుడు జోక్యం చేసుకొని వారికి మరికొంత సహాయం చేస్తాడు మరియు వారి ముందస్తు ప్రార్థనలమేరకే సుమా. ఒక వ్యక్తి యొక్క అంతర్గత మరియు బాహ్య వాతావరణాలను బట్టి వారు ఈ సందేశాన్ని తీసుకునే తీవ్రత ఉంటుంది. జీవితంలో ఈ నీతులను ఆచరణలో ఉంచుట ద్వారా, తమ జీవన ప్రవాహంపై వారికి పట్టు చిక్కుతుంది మరియు సరియైన ముగింపుల వైపు పయనిస్తుంది.

కొంతమందికి ఈ ఆధ్యాత్మిక పరిజ్ఞానము మరియు మతపరమైన విలువలు శాస్త్రీయంగా ఉపయోగపడవని అనిపించవచ్చు. ఆత్మ యొక్క శాస్త్రము అనేది అన్ని శాస్త్రాలకే శాస్త్రము. అది భారతదేశంనుండి ఉద్భవించిన, మతం, గొప్ప గణితశాస్త్రవేత్తలు, వైద్యులు, నిర్మాణ ఇంజినీర్లు మరియు మేధావుల యొక్క శక్తి వలననే సంభవిస్తుంది మరియు వారు వారి

సంపూర్ణ తోడ్పాటును మొత్తం మానవజాతికే అంకితం చేసారు. మనం మతం యొక్క సారాన్ని అలక్ష్యం చేయకూడదు మరియు దానిని లౌకికవాదం మరియు సామాన్య శాస్త్రముల ముసుగులో అణచివేయకూడదు. అవి ప్రజల కొరకు అన్ని ఋతువులలోనూ వర్తిస్తాయి. ఇక్కడ స్వామి వివేకానంద గారి ఈ సూక్తి సమంజసం అని చెప్పవచ్చు:

"... భారతదేశంలోని ప్రతి ఒక్క మెరుగుదల అనేది మతంలో ఒక విప్లవం తేవాలి. భారతదేశంలో సామాజిక లేదా రాజకీయ ఆలోచనలు జొప్పించడానికి ముందుగా, ఈ భూమిని ఆధ్యాత్మిక ఆలోచనలతో ముంచెత్తండి."

కొంతమందికి ప్రధాన సదుపాయాలు లేనప్పటికీ, ముందుగ ఆ సదుపాయాలను కల్పించడం మంచిది. ఎవరూకూడా అలాంటి మానవ సేవల అవసరాన్ని కాదనరు. కానీ, అవి మాత్రమే సరిపోవు. అలాంటి సేవలు మన భూమిపై తాత్కాలికంగా మాత్రమే శాంతిని తేగలవు. అహంభావం (తప్పుడు గుర్తింపు) అనేది మూలంలో ఇంకా రగులుతూనే ఉంటుంది మరియు వివిధ రంగులలో మరియు పరిమాణాలలో సమస్యలను పైకి విసిరివేస్తుంది. ఈ మూల సమస్య కూడా సరిగా నిర్వహించబడాలి. నిజమైన గుర్తింపు యొక్క చేతనత్వం మాత్రమే తప్పుడు గుర్తింపును పారద్రోలగలదు. కాబట్టి, మనకు అంతర్గతంగా మరియు బాహ్యాపరంగా శాంతిని మరియు ఆనందాన్ని సమతుల్యం చేయడానికి, సామాజిక మరియు ఆధ్యాత్మిక సేవలు అవసరం. మనకు ఈ నేలలో ఎంతోమంది సమస్యలతో బాధపడడం కనిపిస్తూనే ఉంటుంది. ఈ అంశాన్ని నా రచనలలో ఎన్నో వ్యాసాలలో మరియు ఉదాహరణలలో చర్చించడం జరిగింది. ప్రముఖ్ స్వామి మహరాజ్ గారి సరియైన సూక్తి ఇక్కడ చెప్పబడింది. "పరమాన ందానికి మూలం భగవంతుడు. మరియు భగవంతుని మరచిపోవడం అనేది సమస్యలకన్నింటికీ మూలం". మన పూర్వీకులు అంతర్గతంగా భగవంతుని తెలుసుకున్నారు. మనం కూడా విజయవంతంగా పురోగమించిన మన పూర్వీకుల అడుగుజాడలలో నడుద్దాం.

ఉన్నతమైన నీతులను ఆచరించువారు తమ పరిసరాలను ప్రభావితం చేస్తారు - సానుకూలంగా. వారు శక్తివంతంగా ఉంటే, అప్పుడు వారు వారి ఆచరణతో అనేక మంది ప్రజలను ప్రభావితం చేయగలరు. ఉదాహరణ: మహాత్మా గాంధి. అలాంటి వ్యక్తులు మాధ్యమాలలో మరియు విద్యా సంస్థలలో తమ పాత్రను పోషిస్తే, వారి బోధనలతో సమాజాన్ని మలచగలరు. ఉదాహరణ: స్వామి వివేకానంద. అలాంటి వ్యక్తులు పాలకులైతే, అప్పుడు వారు దేశాన్నే పునర్నిర్మించగలరు. ఉదాహరణ: శ్రీరాముడు. ఉన్నతమైన దేశం ప్రపంచాన్నంతా ఆకర్షించి సరియైన జీవన సరళి గురించి బోధిస్తుంది.

కాబట్టి, నేను జీవించి యున్నంతవరకు మరియు ఆ తరువాత కూడా ఈ సందేశాన్ని వ్యాపింపజేయడాన్ని నేను ఆపను. భవిష్యత్తులో ఎప్పుడో ఒకప్పుడు అవసరమైన మార్పులు కలుగగలవు. ప్రతి ఒక్కరు ఏదో ఒక మార్గంలో విశిష్టమైనవారే. కానీ ప్రతి ఒక్కరి యొక్క అంతర్గత అంశము కేవలం ఒకటే మరియు అది ఒకేరకంగా ఉంటుంది. మనం ఇక ఇంటిని చేరుకుందాం; మనం చాలా దూరం అలాగే ఉండిపోలేము. అక్కడికి చేరుకోవాలంటే, మనం స్వచ్ఛంగానూ సరియైనదిగానూ ఉన్న మార్గంపై నడవాల్సి ఉంటుంది. ఈ మార్గంలో

నడుచువారు వేరొకరి పద్ధతికి విభిన్నంగా నడవవచ్చు. ఎందుకంటే ప్రతి ఒక్కరికీ, స్వచ్ఛత మరియు సరియైనది అనే పదాలకు తమదంటూ ఒక నిర్వచనం ఉంటుంది. రోజుకు లేక వారానికి మూడు సార్లు మాంసం భుజించువారు దానిని వదులుకోవడానికి అప్పుడప్పుడు రావచ్చు. అప్పుడప్పుడు మాంసం భుజించు వారు దాని వదులుకోవడానికి చాలా సార్లు రావచ్చు - అది అతనికి 'న్యాయం'. శాకాహారులకు, చంపాలనే ఆలోచన చేయకుండా ఉండడం కూడా 'న్యాయమే'. ప్రతి ఒక్కరూ కూడా 'న్యాయం' తోనే ఉండాలనుకుంటారు. నిజాయతీ ప్రయత్నాలు చేయడం తో, ఒక నిజమైన నిర్ణయాధికారిగా మారడానికి కొంత సమయం పట్టవచ్చు. ఈ వ్యాసాలపై పొడిపొడి సంభాషణల వలన ఎలాంటి ఉపయోగం లేదు ఎందుకంటే అది ఏదో ఒక ఆధ్యాత్మికతకు కూడా ప్రయోజనం చేకూర్చలేదు, ఈ నీతులకు అంగీకారము తెలిపి కట్టుబడి ఉంటే అది ఆధ్యాత్మికంగానూ మరియు ఇతరత్రా గానూ ప్రయోజనం చేకూరుస్తుంది.

*అశ్రద్ధ* (సత్యం తెలుసుకోవడంలో ఆసక్తి లేకపోవుట), విస్తార *కర్మ* (చర్యలు మరియు ప్రతి చర్యలు) మరియు అపరిమిత కామము (కోరికలు) అనేవి సత్యంనుండి ఎందరినో దూరంగా ఉంచుతాయి. కొంతమంది మంచి చర్యల వలన మరియు భగవంతుని దయ ఫలితంగా ఆసక్తిని కలిగి ఉంటారు. అప్పుడు వారు వారి కర్మ ప్రభావాలను మరియు కామమును గెలవడానికి ప్రయత్నం చేస్తారు. అంతిమంగా వారు సత్యాన్ని కనుగొనగలరు. ఎవరైతే వారికే సహాయపడదలచుకున్నారో వారికి భగవంతుడు సహాయపడతాడు. ఈ సందేశం కూడా ఒక రకంగా సహాయపడుతుంది. దానిని ఎంతవరకు ఉపయోగించుకోగలరో అది వారి ఆసక్తి మరియు భగవంతునిపై ఆధారపడి ఉంటుంది.

"భగవంతుడు ఈ అశాశ్వత విశ్వానికి సృష్టికర్త, స్థితి కర్త మరియు లయకర్త. ఆయన దయవలనే మనం మన ఉనికి యొక్క రహస్యాన్ని ఛేదించి అత్యుత్తమ దైవిక స్థితిని చేరుకోగలము, దీనిని మన వాస్తవ స్వభావము అంటారు. భక్తితో కూడిన ఆత్మ విచారణ మాత్రమే మనలను భగవంతుని యొక్క అపారసృష్టినుండి దూరంగా తీసుకెళ్ళగలదు. వారు ఇష్టపడు ఎలాంటి పద్ధతులలోనైనా వారు భగవంతుని దయను పొందవచ్చు; సాకారంగానూ ( భగవాన్ శివుడు, విష్ణువు, గణేశుడు, మురుగ(సుబ్రమణ్యుడు), సూర్యుడు మొదలైనవారు) లేక నిరాకారంగానూ (నిశ్చల), పొందవచ్చు, కానీ నిజాయతీగల భక్తుల కొరకు ఆయన, శివుడు, విష్ణువు, వాసుదేవుడు మొదలగు వివిధ రూపాలలో (సకల) దర్శనం ఇస్తాడు. ఆరంభకులు వారి భక్తిని ఒక సాకార రూపంలో ప్రదర్శిస్తారు మరియు అది జ్ఞానం యొక్క ఉన్నత స్థాయిలకు దారితీస్తుంది. ఈ జ్ఞానము ప్రజలందరికీ; రాజులకు, వారి సహచరులకు, యతులకు, వ్యాపారస్థులకు, సేవకులకు, గృహస్థులకు, స్త్రీలకు మరియు పెద్దవారికి, ప్రతి ఒక్కరికీ, ఒకే లాగ ఉంటుంది, ఎందుకంటే అది *విద్యానగరం* అనే నగరంలో కొలువై ఉంటుంది. దీనికి ఉల్లేఖనాన్ని మనం *శ్రీ తిరిపుర రహస్యం* అనే పురాతన గ్రంథంలో చూడవచ్చు. మనకు ఈ *విద్యా నగరం* ఇక ఎన్నటికీ లేదు.

మన ప్రకాశవంతమైన గతం యొక్క ఆదర్శాలతో మన దేశాన్ని పునర్నిర్మిద్దాం. మనల్ని మనం పునర్నిర్మించుకుందాం.

*తిరుచిత్రంబలమ్*

(అంతర్యామియైన పరమాత్మ పాదపద్మములకు నమస్సుమాంజలులు)